


ESTD: 1999
www.voodayam.com

# వుదయం




ఆదిలాబాద్ | 15-05-2026 శుక్రవారం | సంపుటి : 13 | సంచిక : 359 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar, Guntur & Warangal | Follow us on

# మరో 16 రాష్ట్రాల్లో ఎస్ ఐ ఆర్

**SIR తెలంగాణ, ఏపీ సహా 14 రాష్ట్రాల్లో అమలు**

- భారత ఎన్నికల సంఘం ఆదేశాలు ● అధికారులకు కీలక ఆదేశాలు
- ఈ భారీ కసరత్తు ద్వారా సుమారు 36.73 కోట్ల మంది
- ఓటర్లను కవర్ చేయాలనే లక్ష్యంగా ఎన్నికల సంఘం




2

అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడం, జాబితాలో ఉన్న తప్పులను తొలగించడం, డూప్లికేట్ ఓట్లను ఏరివేయడమే ఈ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నది. మరోవైపు...సంబంధిత రాష్ట్రాల ఎన్నికల అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యటించి, ప్రతి ఇంటిని సర్వే చేయాలని ఈసీ సూచించింది. ముఖ్యంగా కొత్తగా ఓటు హక్కు పొందే యువత (18 ఏళ్లు నిండిన వారు) నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశాల్లో పేర్కొంది. రాబోయే ఎన్నికల దృష్ట్యా ఓటర్ల జాబితాలో ఎటువంటి అవకతవకలు లేకుండా, అత్యంత ఖచ్చితత్వంతో కూడిన డేటాను సిద్ధం చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం భావిస్తోంది. గతంలో జరిగిన రెండు దశల విజయవంతమైన అమలు తర్వాత, ఇప్పుడు మూడో దశను భారీ ఎత్తున నిర్వహిస్తున్నారు.

## పీఎంజే జ్యువెలరీ దోపిడీ సుబోద్ సింగ్ పనే

- దోపిడీదారుల్లో ముగ్గురు అరెస్ట్
- నిందితుల నుంచి పిస్టల్స్, వెహికల్స్, భారీగా ఆభరణాలు, నగదును స్వాధీనం
- బిహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అదుపులోకి నిందితులు




**కరీంనగర్, మే 14 (వుదయం ప్రతినిధి) :** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కరీంనగర్ పీఎంజే జ్యువెలరీ షాప్ కేసును పోలీసులు ఎట్టకేలకు ఛేధించారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను కరీంనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులను గురువారం మీడియా ముందు ప్రవేశపెట్టారు. కేసుకు సంబంధించిన వివరాలను కరీంనగర్ సీపీ గౌష్ ఆలం వెల్లడించారు. ఆ నిందితుల నుంచి పిస్టల్స్, వెహికల్స్, భారీగా ఆభరణాలు, నగదును స్వాధీనం చేసుకున్నారు. కరీంనగర్‌లో చోరీ చేసిన తర్వాత ఆ నగలు తీసుకుని పశ్చిమ బెంగాల్‌కు దొంగలు పరారయ్యారని పేర్కొన్నారు. నిందితులను బిహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో బిహార్‌కు చెందిన 'ది గోల్డెన్ తీఫ్' సుబోద్ సింగ్ మాస్టర్ మైండ్‌గా గుర్తించిన పోలీసులు.. అతడు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ బంగారం చోరీలో ప్రత్యక్షంగా, పరోక్షంగా మొత్తం 13 మంది నిందితులు పాల్గొన్నట్లు కరీంనగర్ సీపీ గౌష్ ఆలం వెల్లడించారు.

మిగతా 2లో

## మోడీ హయంలోనే 93 పేపర్లు లీక్

**ఆందోళనలో రెండు కోట్ల మంది విద్యార్థులు**

- దేశవ్యాప్తంగా 22.79 లక్షల మంది విద్యార్థులు షాక్‌కు గురయ్యారు
- పరీక్షల విశ్వసనీయతను కేంద్రం కాపాడాలి
- పేపర్ లీక్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలి
- నీట్ అక్రమాలపై పారదర్శకంగా దర్యాప్తు జరపాలి
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, మే 14 (వుదయం ప్రతినిధి) :** నీట్–యూజీ 2026 రద్దు... మోడీ ప్రభుత్వ నియంతృత్వ... నిరంకుశ నిర్ణయమని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ ఏకపక్ష రద్దుతో యువత భవితవ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. గత పదేండ్లుగా ప్రధాని మోడీ హయాంలో 93 పేపర్లు లీక్ అయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో రెండు కోట్ల మంది విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. పేపర్ లీక్ జరిగితే కనీసం సంబంధిత మంత్రిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని సీఎం విమర్శించారు. నీట్ రద్దు నేపథ్యం లో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి విద్యార్థికి, వారి కుటుంబానికి అండగా నిలుస్తుందని హామీనిచ్చారు. నీట్ రద్దు దేశ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిన పెద్ద నోట్ల రద్దు వంటిదేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అనాలోచిత, నిర్లక్ష్యపూరితమైన ఈ నిర్ణయం దేశ యువత భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసిందన్నారు.

మిగతా 2లో

> పేపర్ లీక్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలి. విద్యార్థులు మళ్లీ ఇబ్బందులు పడకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. నీట్ అక్రమాలపై పారదర్శకంగా దర్యాప్తు జరపాలి. పోటీ పరీక్షలు అవకాశాల వేదికగా ఉండాలే తప్ప, విద్యార్థుల జీవితాలను నాశనం చేసేలా మారకూడదు.
>
> – సిఎం రేవంత్ రెడ్డి

## చివరి గింజ వరకు మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తాం

- చెట్ల చెన్నారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన
- మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- కొనుగోళ్లలో జాప్యం లేకుండా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు
- కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేలా లారీల సంఖ్య పెంచాలి
- రైతులు ఆందోళన చెందొద్దు.. చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది
- వరి ధాన్యం ఉత్పత్తి పెరగడానికి కాంగ్రెస్ ప్రభుత్వాల సాగునీటి ప్రాజెక్టులే కారణం

**రూ. 22 వేల కోట్లతో ధాన్యం కొనుగోళ్లు**

- శ్రీశైలం ప్రాజెక్టు వంటి ప్రాజెక్టులతో సాగు విస్తీర్ణం పెరిగింది
- రైతు శ్రేయస్సే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోంది

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**నల్గొండ, మే 14 (వుదయం ప్రతినిధి) :** నల్లగొండ జిల్లా చెట్ల చెన్నారంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రానికి వచ్చిన రైతులతో మంత్రులు నేరుగా మాట్లాడి వారి సమస్యలు, సూచనలు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఇప్పటివరకు ఎంత ధాన్యం వచ్చిందీ, ఎంత ధాన్యం కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించారో, ఇంకా ఎంత ధాన్యం నిల్వలో ఉందో అధికారులను మంత్రులు ఆరా తీశారు. మిగిలిన ధాన్యాన్ని ఎన్ని రోజుల్లో పూర్తిగా కొనుగోలు చేస్తారన్న విషయంపై కూడా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో ఎలాంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేసిన మంత్రులు, యుద్ధ ప్రాతిపదికన కొనుగోళ్లు పూర్తి



చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని, అందుకు అనుగుణంగా లారీల సంఖ్యను పెంచాలని సూచించారు.

మిగతా 2లో

## చదువుతోనే సమాజంలో మార్పు

- విద్య ప్రతి మనిషికి అవసరమే
- ప్రతి ఇల్లు ఓ గ్రంథాలయం కావాలి
- మంత్రి జూపల్లి కృష్ణారావు



**వనపర్తి, మే 14 (వుదయం ప్రతినిధి) :** విద్య ప్రతి మనిషికి అవసరమేనని, చదువుతోనే సమాజంలో మార్పు వస్తుందని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. ప్రతి ఇల్లు ఓ గ్రంథాలయం తయారు కావాలన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంపై నూతనంగా నిర్మించిన మొదటి అంతస్తు భవనాన్ని ఎమ్మెల్యే మేఘారెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మన్ రియాజ్, కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి మంత్రి ప్రారంభించారు. సాంస్కృతిక శాఖ ద్వారా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో పుస్తక కేంద్రం ఏర్పాటు చేసి రూ.10 లక్షల విలువైన పుస్తకాలు కొనుగోలు చేస్తానని మంత్రి జూపల్లి తెలిపారు. నాయకులకు, అధికారులకు శాలువాలు, బొకేలకు బదులుగా పుస్తకాలను బహుమతిగా ఇస్తామన్నారు. వనపర్తి గ్రంథాలయ అభివృద్ధికి రూ.కోటి మంజూరు చేస్తానన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ ఛైర్మన్ గోవర్ధన్ సాగర్, పుర ఛైర్‌పర్సన్ మాధవి, మార్కెట్ ఛైర్మన్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చేప ప్రసాదం పంపిణీకి పకడ్బందీ ఏర్పాట్లు 2

## ఇంధన పొదుపు మంత్రం



ముంబాయిలోని ఓ ప్రాంతంలో కాన్వాయ్ లేకుండానే ద్విచక్ర వాహనంపై వెలుతున్న మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, భద్రతా సిబ్బంది

## పాటిద్దాం



- 'నా దేశం- నా బాధ్యత' పేరుతో పొదుపుపై ప్రచారం చేయాలి
- మంత్రులు, ప్రజాప్రతినిధులు కాన్వాయ్‌లు తగ్గించుకుంటే సరిపోదు
- ఇతర మార్గాలు వెతుక్కోవాలి : ఎపి సిఎం చంద్రబాబు
- వర్క్‌ఫ్రమ్ హోంపై స్టడీ చేసి కార్యాచరణ రూపొందించాలి
- కాన్వాయ్ లో సగం తగ్గించున్న పవన్ కల్యాన్ వాహనాలు

> మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు కాన్వాయ్‌లు తగ్గించుకుంటే సరిపోదని.. ఇతర మార్గాలూ వెతుక్కొని చూడాలి. జిల్లా పర్యటనల్లో ఖర్చులతో పాటు విదేశ పర్యటనలూ తగ్గించుకోవాలి. వర్చువల్ విధానానికి ప్రాధాన్యం ఇవ్వాలి.
>
> – ఎపి సిఎం చంద్రబాబు

**అమరావతి, మే 14 (వుదయం ప్రతినిధి) :** ప్రజా ప్రతినిధులు కచ్చితంగా ఇంధన పొదుపు మంత్రం పాటిద్దామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి 2లో

## తనకు తానే వాహనాలు తగ్గించుకున్న గవర్నర్ ప్రతాప్ శుక్లా

- సీఎం, మంత్రులూ ఆచరించాలని సూచన
- ప్రధాని మోడీ పిలుపు మేరకు నిర్ణయం



**హైదరాబాద్, మే 14 (ఎఎంఎస్) :** పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో ఇంధన పొదుపు చర్యలు పాటించాలన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపును తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ఆచరిస్తున్నారు. ఈ మేరకు ఆయన తన కాన్వాయ్‌ను తగ్గించుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. దేశ ప్రధాని సందేశానికి మద్దతు ఇస్తున్నట్లు గవర్నర్ వెల్లడించారు. వాహనాలను తగ్గించే ప్రధాని కార్యక్రమాన్ని తాము అమలు చేస్తున్నట్లు చెప్పారు.

మిగతా 2లో

## పంట కొనుగోళ్లలో సర్కార్ విఫలం

బీజేపీ శాసనసభపక్ష నేత ఏలేటి



**నిర్మల్, మే 14 (వుదయం ప్రతినిధి) :** వరి, మొక్కజొన్న, జొన్న కొనుగోళ్లలో రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని బీజేపీ శాసనసభపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. పంటల కొనుగోళ్లు చేయకపోవడంతో ప్రతిరోజూ రైతులు ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. ఇప్పటివరకు కనీసం 40శాతం కూడా పంటల కొనుగోళ్లు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. గురువారం నిర్మల్ జిల్లాలో రైతు ధర్నాలో మహేశ్వర్ రెడ్డి మాట్లాడారు. పంట కొనుగోళ్లలో జాప్యంతో అన్నదాతలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. 2లో

## మహిళల అభ్యున్నతే సర్కార్ లక్ష్యం

- మహిళలకు విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో సమాన అవకాశాలు
- అణగారిన వర్గాల మహిళల సమస్యల పరిష్కారంపై మహిళా కమిషన్ దృష్టి సారించాలి
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**హైదరాబాద్, మే 14 (ఎఎంఎస్) :** కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్లడించారు. మహిళలకు విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో సమాన అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రాష్ట్ర మహిళా కమిషన్‌లో సభ్యురాలిగా నియమితులైన నల్గొండ జిల్లాకు చెందిన చిట్యాల శ్వేత బుధవారం హైదరాబాద్‌లోని మంత్రుల సముదాయంలో

మిగతా 2లో

## సింగరేణిలో మహిళా డంపర్ ఆపరేటర్లు

**నియామకానికి యాజమాన్యం సన్నద్ధత**

- 13 దశాబ్దాల చరిత్రలో తొలిసారిగా భారీ డంపర్లను నడపనున్న మహిళా కార్మికులు
- మహిళా శక్తికి ప్రాధాన్యత ఇవ్వాలన్న సర్కార్ ఆదేశంపై స్పందించిన సింగరేణి
- వివిధ క్లిష్టతర బాధ్యతల నిర్వహణపై ఆసక్తి గల మహిళలకు అవకాశాలు
- త్వరలో జారీ అయ్యే డంపర్ ఆపరేటర్ల నియామకాల్లో మహిళలకు కూడా అవకాశం
- హెవీ మోటార్ వెహికిల్ శిక్షణను పూర్తి చేసిన 13 మంది మహిళా ఉద్యోగులు



**హైదరాబాద్, మే 14 (వుదయం ప్రతినిధి) :** సింగరేణి చరిత్రలో తొలిసారిగా భారీ డంపర్ల ఆపరేటర్లుగా కొందరు మహిళలకు అవకాశం కల్పించేందుకు కంపెనీ చర్యలు చేపట్టింది. మహిళాభివృద్ధికి అధిక ప్రాధాన్యనిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థలో కూడా మహిళా శక్తికి ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సహించాలన్న మేరకు ఈ నిర్ణయం తీసుకున్నది. మహిళా డంపర్ ఆపరేటర్ల నియామకానికి శ్రీకారం చుట్టింది. ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గు, ఓవర్ బర్డెన్ ను గని క్వారీ నుండి ఉపరితలానికి రవాణా చేయడానికి యాజమాన్యం 60 నుంచి 100 టన్నుల భారీ డంపర్లను వినియోగిస్తుంది. సింగరేణిలో గత 50 ఏళ్లుగా నిర్వహిస్తున్న ఓపెన్ కాస్ట్ గనుల్లో ఇప్పటివరకు కేవలం మగ ఆపరేటర్లు మాత్రమే ఈ భారీ డంపర్ లను నడుపుతూ వస్తున్నారు. ఎందుకంటే ఈ డంపర్లను నడపడం కొంత కష్టంతో పాటు శారీరక దృఢత్వం, డ్రైవింగ్ నైపుణ్యం అవసరమై ఉంటాయి, పైగా మండే ఎండల్లోనూ, భారీ వర్షాలు, తీవ్రమైన చలి పరిస్థితులను తట్టుకొని మూడు షిఫ్టుల్లో కూడా డంపర్లు నడపాల్సి ఉంటుంది. ఇంత కష్టతరమైన పనిని పురుష ఆపరేటర్లు మాత్రమే నిర్వహిస్తూ వస్తున్నారు. అయితే సింగరేణి సంస్థలో ఇటీవల మహిళా ఉద్యోగుల సంఖ్య క్రమంగా పెరుగుతూ వచ్చింది. మహిళా శక్తిని సద్వినియోగం చేసుకోవాలని, వారి నైపుణ్యాలను, శక్తి సామర్థ్యాలను కూడా వినియోగించడానికి తగు ప్రాధాన్యత కల్పించాలని

మిగతా 2లో

వుదయం


## కేరళం సీఎం సతీశన్‌కు రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు



**హైదరాబాద్, మే 14 (వుదయం ప్రతినిధి) :** కేరళం ముఖ్యమంత్రిగా ఎంపికైన వీడీ సతీశన్‌కు సీఎం ఎ. రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు. కేరళం ప్రజలకు దశాబ్దాలుగా సేవ చేస్తూ... విలువలతో కూడిన రాజకీయాలు చేసే సతీశన్‌కు ఈ పదవి రావడం సముచిత గుర్తింపు అని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధికి మద్దతుగా విస్తృతంగా ప్రచారం చేసిన కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్‌కు అధికార బాధ్యతలు అప్పగించారని అన్నారు. విద్య, వైద్యం, అక్షరాస్యతలో కేరళం దేశానికి ఆదర్శంగా నిలిచిందని రేవంత్ రెడ్డి తెలిపారు. సతీశన్ నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పెట్టుబడులు, నైపుణ్యాభివృద్ధి, పర్యాటకం, పరస్పర సహకారం వంటి రంగాల్లో కేరళం ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. కేరళం మరింత ప్రగతి, సుసంపన్నత దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

## పద్మశ్రీ వనజీవి రామయ్య స్మారక చిహ్నానికి జూన్ లో శంకుస్థాపన

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ**



**ఖమ్మం, మే 14 (వుదయం ప్రతినిధి) :** పద్మశ్రీ వనజీవిరామయ్య జ్ఞాపకార్థం జూన్ నెలలో స్మారక చిహ్నానికి శంకుస్థాపన చేస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. రామయ్య భార్య జానమ్మకు తప్పకుండా పింఛన్ అందజేస్తామని వెల్లడించారు. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ సత్యనారాయణపురం క్లస్టర్ పరిధిలో గురువారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా ప్రజాదర్బార్ కు వచ్చిన రామయ్య భార్య జానమ్మకు మంత్రి హామీ ఇచ్చారు. ప్రకృతి ప్రేమికుడు, వన సంరక్షకుడు పద్మశ్రీ వన జీవి రామయ్య జ్ఞాపకార్థం జూన్ నెలలో స్మారక చిహ్నానికి శంకుస్థాపన చేయడంతో పాటు రామయ్య భార్య జానమ్మకు తప్పకుండా పింఛన్ అందేలా చేస్తానని ప్రజాదర్బార్ కు వచ్చిన ఆమెకు మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. ఇందుకు సంబంధించి వెంటనే స్థలసేకరణ చేయాలని కలెక్టర్ కు మంత్రి ఆదేశించారు. వృక్షోరక్షితి రక్షిత: అని చెట్ల పెంపకం కోసం కృషి చేస్తూ కోటికి పైగా మొక్కలను నాటి, జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప వ్యక్తి పద్మశ్రీ వనజీవి రామయ్య స్మారకాన్ని ఏర్పాటు చేసుకుని వారిని గౌరవించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

## బండి భగీరథకు బెయిల్ పై నేడు నిర్ణయం

**వారం రోజుల తర్వాత పోస్కో కేసుపై విచారణ**

**విచారణ సందర్భంలో హైకోర్టు లో గందరగోళం**

**హైదరాబాద్, మే 14 (వుదయం ప్రతినిధి) :** మైనర్ బాలికపై లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ దాఖలు చేసిన ముందస్తు, మధ్యంతర బెయిల్ పిటిషన్లపై హైకోర్టులో గురువారం సుదీర్ఘ విచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, మధ్యంతర బెయిల్‌పై నిర్ణయాన్ని నేడు వాయిదా వేయగా, ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను వారం రోజుల పాటు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ కీలక అంశాలను లేవనెత్తారు. కరీంనగర్‌లో బాధితురాలిపై తప్పుడు కేసు నమోదు చేశారని కోర్టుకు తెలిపారు. బాధితురాలి తల్లి పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన సమయంలో, కరీంనగర్ పోలీసులకు సమాచారం ఇచ్చి కేసు నమోదు చేశారని వివరించారు. నిందితుడు కేంద్ర మంత్రి కుమారుడు కావడంతో ఈ కేసులో సాక్ష్యాధారాలను ప్రభావితం చేసే అవకాశం ఉందని పీపీ వాదించారు. అయితే, దీనిపై స్పందించిన హైకోర్టు.. ప్రతిసారీ నిందితుడు కేంద్ర మంత్రి కుమారుడని పదే పదే చెప్పాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించింది.

**డిఫెన్స్ తరపు న్యాయవాది కృష్ణకాంత్ వాదనలు**

భగీరథ్ తరపున అడ్వకేట్ కృష్ణకాంత్ తన వాదనలు వినిపిస్తూ.. ఈ కేసులో భగీరథ్‌పై 'పోక్సో' చట్టం వర్తించదని, ఇందుకు సంబంధించి పూర్తి ఆధారాలను కోర్టుకు సమర్పించామని తెలిపారు. యువతి మైనర్ అనే నెపంతో విచారణకు వెళ్లే సమయంలో భగీరథ్‌ను అరెస్ట్ చేసే అవకాశం ఉందని, అందుకే బెయిల్ పిటిషన్ దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. 'బండి సంజయ్ కుమారుడు కావడంతోనే నిరాధారంగా పోక్సో చట్టాన్ని ప్రయోగించారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తూ పొలిటికల్ ట్రయల్స్ నిర్వహిస్తున్నారు. నిందితుడిని సామాన్యుడిలాగే పరిగణించి న్యాయం చేయాలి' అని ఆయన కోరారు. ఇక, తమ వాదనలు వినిపించడానికి సమయం కావాలని బాధితురాలి తరఫు న్యాయవాది కోరడంతో, కోర్టు రేపు మధ్యంతర బెయిల్‌పై తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించింది. కాగా ముందస్తు బెయిల్ రావడానికి వారం సమయం పట్టేలా ఉండటంతో, ఆ వారం లోపు అరెస్టు కాకుండా ఉండేందుకు బండి భగీరథ్ న్యాయవాది మధ్యంతర బెయిల్ కోరారు. దీనిపై నేడు కోర్టు ఇచ్చే ఆదేశాలు బండి భగీరథ్‌కు కీలకం కానున్నాయి.

**హైకోర్టు లో గందరగోళం**.. బండి భగీరథ్ పోక్సో కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా తెలంగాణ హైకోర్టులో తీవ్ర గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. బాధితురాలి తరఫున వాదనలు చేస్తున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాగేశ్వర రావు.. బండి భగీరథ్ ను ఉద్దేశించి క్రిమినల్ అని సంబోధించడం తీవ్ర దుమారానికి కారణం అయింది. లాయర్ నాగేశ్వర రావు తీరు పట్ల బండి భగీరథ్ తరపున వాదనలు వినిపిస్తున్న లాయర్ నిరంజన్ రెడ్డి తీవ్ర అభ్యంతరం చెప్పారు. కేసులో నేరం నిరూపణ అయ్యే వరకు తన క్లయింట్‌ను క్రిమినల్ అని సంబోధించకూడదని పేర్కొన్నారు. దీంతో వారిద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలోనే కల్పించుకున్న జడ్జి.. వారిద్దరి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్ విషయంలో ఇరుపక్షాల మధ్య వాడీవేడీ వాదనలు చోటు చేసుకున్నాయి. ఈ సందర్భంగా బండి భగీరథ్‌ను క్రిమినల్ అంటూ.. బాధితురాలి తరపు లాయర్ సంబోధించడం వాగ్వాదానికి దారి తీసింది. ఆ లాయర్ చేసిన వ్యాఖ్యల పట్ల బండి భగీరథ్ తరపు లాయర్ తీవ్ర అభ్యంతరం చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఇరువురు లాయర్ల మధ్య కోర్టులో జడ్జి ముందే తీవ్ర వాగ్వాదం జరిగింది. దీంతో న్యాయమూర్తి తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ.. నేర రుజువు అయ్యే వరకు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏ వ్యక్తిని కూడా నేరస్థుడు అనకూడదని తేల్చి చెప్పారు. లాయర్లు కోర్టులో సంయమనంతో లేకపోతే ఈ పిటిషన్‌ను ఇంకో బెంచ్‌కు మార్చుకోవచ్చని జడ్జి సూచించారు. దీంతో ఇద్దరు లాయర్లు శాంతించడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇక ఈ కేసులో బాధితురాలిగా పేర్కొంటున్న అమ్మాయి వయసు.. 18కి పైనే ఉంటుందని.. బండి భగీరథ్ తరపు లాయర్ కేసు విచారణ సందర్భంగా వాదనలు వినిపించారు. 2021లో ర్యాష్ డ్రైవింగ్‌లో పట్టుబడినప్పుడు ఆమె వయసు 15 ఏళ్లు అని పోలీసుల ఛార్జిషీట్‌లో పేర్కొన్నారని.. అలా చూస్తే.. ఆమె ఇప్పుడు 20 ఏళ్లు ఉంటుందని ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఛార్జిషీట్.. ఆమె బర్త్ సర్టిఫికెట్లలో వేర్వేరు డేట్ ఆఫ్ బర్త్‌లు ఉండటం పట్ల హైకోర్టు ప్రశ్నించింది. ఈ క్రమంలోనే బాధితురాలి నిజమైన పుట్టిన తేదీని నిర్ధారించేందుకు ఆమె బర్త్ సర్టిఫికెట్లను పరిశీలించాలని పోలీసులకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# ఇంధన పొదుపు మంత్రం పాటిద్దాం

మొదటి పేజీ తరువాయి



చంద్రబాబు నాయుడు పిలుపు నిచ్చారు. దేశాన్ని కాపాడేందుకు పొదుపు చర్యలను పాటిద్దామన్నారు. ప్రధాని మోదీ పొదుపు పిలుపు చర్యలపై మంత్రివర్గం ప్రత్యేకంగా చర్చించింది. 'నా దేశం– నా బాధ్యత' పేరుతో పొదుపుపై ప్రచారం చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు కాన్వాయ్‌లు తగ్గించుకుంటే సరిపోదని.. ఇతర మార్గాలూ వెతుక్కొని చూడాలన్నారు. జిల్లా పర్యటనల్లో ఖర్చులతో పాటు విదేశ పర్యటనలూ తగ్గించుకోవాలని సూచించారు. వర్చువల్ విధానానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిద్దామన్నారు. ప్రభుత్వ శాఖలన్నీ పొదుపు చర్యలపై దృష్టిసారించాలని.. ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీలను 24–26 మధ్య నడపాలని సీఎం ఆదేశించారు. వర్క్‌ఫ్రమ్ హోంపై స్టడీ చేసి కార్యాచరణ రూపొందించాలన్నారు. సౌరశక్తిని పెద్ద ఎత్తున అందిపుచ్చుకోవాలని చెప్పారు. దేశం మనకెంతో ఇచ్చిందని.. దానికి కృతజ్ఞతలు చెప్పే సమయం వచ్చిందన్నారు. ప్రజలు బంగారం కొనుగోళ్లు తగ్గించాలని ఈ సందర్భంగా చంద్రబాబు అన్నారు. పొదుపు చర్యలను దశలవారీగా చేపడదామని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సూచించగా.. సీఎం సానుకూలంగా స్పందించారు. ప్రతి నిర్ణయానికీ ప్రజలను సన్నద్ధం చేసిన తర్వాత ప్రకటన చేద్దామన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు 6 నెలల్లో న్యాయం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. బాధితులకు న్యాయం చేసేందుకు త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఏపీలోనే 11.5 లక్షలకు పైగా బాధితులు ఉన్నారని పేర్కొన్నారు. మరో 8 రాష్ట్రాల్లో సుమారు 20 లక్షల మంది బాధితులు ఉన్నారని చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వంలో సీఐడీ అధికారులు కూడా అగ్రిగోల్డ్ సొమ్ము తిన్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### తనకు తానే వాహనాలు తగ్గించుకున్న గవర్నర్ ప్రతాప్ శుక్లా

మొదటి పేజీ తరువాయి

లోక్ భవన్‌లో ఇప్పటికే సగం వాహనాలను తగ్గించామని అన్నారు. వాహనాలను తగ్గించడంతో ఖర్చులు తగ్గుతాయని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, అధికారులు.. ప్రధాని సందేశాన్ని అమలు చేయాలని గవర్నర్ కోరారు. తెలంగాణ ప్రజలు కూడా ప్రధాని విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, కాలేజీల్లో ప్రధాని మోదీ సందేశాన్ని లైన్ ఇంప్లిమెంట్ చేయాలని కోరుతున్నట్లు గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల పేర్కొన్నారు.

# సింగరేణిలో మహిళా డంపర్ ఆపరేటర్లు

మొదటి పేజీ తరువాయి



రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిని ఆదేశించింది. ఈ నేపథ్యంలో సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్ గనుల్లో డంపర్ ఆపరేటర్లుగా పని చేయడానికి ఆసక్తి గల మహిళా ఉద్యోగుల నుంచి దరఖాస్తులను కోరింది. మొదట దాదాపు 35 మంది వరకు ముందుకు వచ్చారు. అయితే భారీ డంపర్లను నడపడానికి వారికి అంతకుముందే సాధారణ డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు భారీ వాహనాలను నడిపే లైసెన్స్ కూడా అవసరమై ఉన్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకున్న యాజమాన్యం సిరిసిల్లలో ఉన్న తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ (టైడ్స్)అనే సంస్థ ద్వారా ఆసక్తి గల మహిళలకు కంపెనీ ఖర్చులతో భారీ వాహనాలపై ఉచిత డ్రైవింగ్ శిక్షణను అందించింది. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న 13 మంది మహిళా ఉద్యోగులు తాము డంపర్ ఆపరేటర్లుగా పనిచేయటానికి సంసిద్ధంగా ఉన్నామని కంపెనీకి తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వీరందరికీ త్వరలో విడుదలయ్యే డంపర్ ఆపరేటర్ల నియామకల్లో అవకాశం కల్పించనున్నట్లు యాజమాన్యం తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో సింగరేణి సంస్థ కూడా ఆ దిశగా కీలక అడుగులు వేస్తోంది. పురుషులకు మాత్రమే పరిమితమైన కఠినమైన పనుల్లో మహిళలకు సైతం ప్రాధాన్యతనిస్తూ సింగరేణి సంస్థ తొలిసారిగా డంపర్ ఆపరేటర్లుగా మహిళలకు కూడా అవకాశం కల్పించటానికి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది, ఈ విధంగా అనతి కాలంలోనే సింగరేణి సంస్థలో భారీ డంపర్లపై మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో కనపడే అవకాశం ఉంది. ఈ సందర్భంగా కొందరు మహిళా ఆపరేటర్లు మాట్లాడుతూ, భారీ డంపర్లను నడపడం శారీరక కష్టం, నైపుణ్యంతో కూడుకున్న పని అని, తాము చేయగలమో లేదో అని కొంత భయపడినప్పటికీ, స్వయంగా డంపర్లు నడుపుతున్నప్పుడు తాము కూడా ఇటువంటి పనులు చేయగమన్న ఆత్మవిశ్వాసం కలగిందన్నారు. నేటి ఆధునిక కాలంలో మహిళలు అన్ని రంగాలతో పాటు రోదసిలోకి వెళ్తున్నారని కనుక గనిలోని డంపర్లను మహిళలు నడపడం అంత కష్టమేమీ కాదని, ఇటువంటి మంచి అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి, సింగరేణి యాజమాన్యానికి తాము ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు సింగరేణిలో మహిళా శక్తికి తగిన అవకాశాలు కల్పిస్తూ వస్తున్నామని, బెల్లంపల్లి ఖైరీగూడ ఓపెన్ కాస్ట్ గనిలో అత్యంత క్లిష్టమైన బ్లాస్టింగ్ విభాగంలో కూడా కేవలం మహిళలను మాత్రమే నియమించగా వారు పురుష ఉద్యోగులతో సమానంగా బ్లాస్టింగ్ ను నిర్వహిస్తున్నారని, అలాగే ఇతర విభాగాల్లో కూడా మహిళలు రాణిస్తున్నారని ఒక అధికారి పేర్కొన్నారు.

సంస్థ చరిత్రలో తొలిసారిగా మహిళా రెస్క్యూ జట్టును కూడా ఏర్పాటు చేశామన్నారు. ఇలాగే ఇకపై కూడా వివిధ క్లిష్టతరమైన ఉద్యోగాలలో ఆసక్తి గల మహిళలకు పురుషులతో సమానంగా అవకాశాలు ఇవ్వడం జరుగుతుందని అధికారులు పేర్కొంటున్నారు.

## మహిళల అభ్యున్నతే సర్కార్ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, మహిళా ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచిన వీరవనిత చాకలి ఐలమ్మ మనుమరాలు చిట్యాల శ్వేత రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమితులవడం గర్వకారణమన్నారు. సామాజిక న్యాయం, మహిళా హక్కుల పరిరక్షణ కోసం పోరాడిన కుటుంబ వారసత్వాన్ని కొనసాగిస్తూ ఆమె సమాజ సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత, గౌరవం, సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళా కమిషన్ మహిళల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ, చట్టపరమైన సహాయం అందించడంలో కీలక భూమిక పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాలు, అణగారిన వర్గాలకు చెందిన మహిళల సమస్యల పరిష్కారంపై మహిళా కమిషన్ దృష్టి సారించాలని మంత్రి సూచించారు. మహిళల్లో చట్టాలపై అవగాహన పెంపొందించడం, వేధింపులు, వివక్షకు గురైన బాధిత మహిళలకు తక్షణ సహాయం అందించడం వంటి అంశాల్లో కమిషన్ మరింత చురుకుగా వ్యవహరించాలని అన్నారు. అలాగే మహిళలపై జరుగుతున్న సామాజిక, ఆర్థిక, మానసిక వేధింపుల నిర్మూలనకు ప్రభుత్వ యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు స్వయం సమృద్ధితో ముందుకు సాగేందుకు ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా చిట్యాల శ్వేత మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి మహిళా కమిషన్ సభ్యురాలిగా బాధ్యత అప్పగించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మహిళల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ, బాధిత మహిళలకు న్యాయం అందించే దిశగా అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. తన ఎంపికకు సహకరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు శ్వేత కృతజ్ఞతలు తెలిపారు.


## పంట కొనుగోళ్లలో సర్కార్ విఫలం

మొదటి పేజీ తరువాయి

రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు పడకుండా ప్రతి అంశాన్ని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో గతంతో పోలిస్తే వరి ధాన్యం ఉత్పత్తి గణనీయంగా పెరిగిందన్నారు. కొంత హమాలీల సమస్య ఉన్నప్పటికీ, కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు వెంటనే డబ్బులు చెల్లించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం, వచ్చే పది రోజుల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించామని చెప్పారు. కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వలు పేరుకుపోకుండా, ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించేందుకు లారీల సంఖ్య పెంచాలని అధికారులను ఆదేశించామని పేర్కొన్నారు. రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, చివరి గింజ వరకు ప్రభుత్వం మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు. రైతుల సంక్షే
అకాల వర్షాలతో రైతన్నలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చెబుతున్న మాటలకు.. వాస్తవ పరిస్థితికి పొంతన లేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గన్నీసంచులను కూడా సరఫరా చేయలేని దీనావస్థలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని విమర్శించారు. తడిసిన ధాన్యాన్ని పూర్తి మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తేమ, తరుగు పేరిట రైతులను దగా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మహేశ్వర్ రెడ్డి కోరారు.

## మరో 16 రాష్ట్రాల్లో ఎస్ ఐ ఆర్

**న్యూఢిల్లీ, మే 14 (వుదయం బ్యూరో) :** దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా, పటిష్టంగా రూపొందించేందుకు భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) కీలక అడుగు వేసింది. దేశంలోని 16 రాష్ట్రాల్లో 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (ఎస్ ఐ ఆర్) మూడో దశను చేపట్టాలని గురువారం ఆదేశాలు జారీ చేసింది.




తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, హర్యానా, జార్ఖండ్, కర్ణాటక, మహారాష్ట్ర, మణిపూర్, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, ఒడిశా, పంజాబ్, సిక్కిం, త్రిపుర, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ కొనసాగనుంది. ఈ భారీ కసరత్తు ద్వారా సుమారు 36.73 కోట్ల మంది ఓటర్లను కవర్ చేయాలని ఎన్నికల సంఘం లక్ష్యంగా పెట్టుకుంది. అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడం, జాబితాలో ఉన్న తప్పులను తొలగించడం, డూప్లికేట్ ఓట్లను ఏరివేయడమే ఈ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నది. మరోవైపు...సంబంధిత రాష్ట్రాల ఎన్నికల అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యటించి, ప్రతి ఇంటిని సర్వే చేయాలని ఈసీ సూచించింది. ముఖ్యంగా కొత్తగా ఓటు హక్కు పొందే యువత (18 ఏళ్లు నిండిన వారు) నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశాల్లో పేర్కొంది. రాబోయే ఎన్నికల దృష్ట్యా ఓటర్ల జాబితాలో ఎటువంటి అవకతవకలు లేకుండా, అత్యంత ఖచ్చితత్వంతో కూడిన డేటాను సిద్ధం చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం భావిస్తోంది. గతంలో జరిగిన రెండు దశల విజయవంతమైన అమలు తర్వాత, ఇప్పుడు మూడో దశను భారీ ఎత్తున నిర్వహిస్తున్నారు.

# మోడీ హయంలోనే 93 పేపర్లు లీక్

మొదటి పేజీ తరువాయి

వ్యవస్థీకృతంగా పేపర్ లీక్‌లు, ప్రభుత్వ వైఫల్యాలు దేశ యువతను తీవ్ర అనిశ్చితి, నిరాశలోకి నెట్టాయని చెప్పారు. తీవ్ర ఒత్తిడిలో సంవత్సరాల తరబడి కష్టపడి చదువుకున్న విద్యార్థుల కలలు మోడీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం కల్లలయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంతోమంది విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేసి, కొంతమంది పేరెంట్స్ నగలు అమ్మి తమ పిల్లలను నీట్ ఎగ్జామ్ కు ప్రిపేర్ చేయించారని... వారి ఆశలన్నీ గల్లంతవడం బాధాకరమన్నారు. 2019 నుండి 15 రాష్ట్రాల్లో ప్రధాన నియామక పరీక్షల పేపర్లు లీక్ అయినా, ఒక్క కేంద్ర మంత్రి కూడా రాజీనామా చేయలేదని గుర్తు చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాలే ఈ లీక్‌లకు ప్రధాన కేంద్రాలుగా మారాయని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. గుజరాత్ రాష్ట్రంలోనే 14 పేపర్లు లీక్ అయ్యాయన్నారు. 2014 మే నెలలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి, దేశంలోని ప్రభుత్వ పరీక్షా వ్యవస్థలో వ్యవస్థీకృత లోపాలు బహిర్గతమయ్యాయని చెప్పారు. కాంగ్రెస్ విడుదల చేసిన "ది పేపర్ లీక్ డెకేడ్" శ్వేతపత్రం ప్రకారం, కేంద్ర, రాష్ట్ర పరీక్షలలో 93 పేపర్ లీక్ ఘటనలు జరిగాయని ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. వీటివల్ల సుమారు 2 కోట్ల మంది విద్యార్థులు ప్రభావితమయ్యారని చెప్పారు. 2024లో కేవలం ఎనిమిది వారాల్లోనే నాలుగు ప్రధాన జాతీయ పరీక్షలు రద్దయ్యాయని తెలిపారు. నీట్–యూజీ (24 లక్షల మంది అభ్యర్థులు), యుజిసి–నెట్ (9 లక్షలు), సిఎస్ఐఆర్–నెట్, నీట్–పిజి రద్దు అయినట్టు గుర్తు చేశారు. 2024లో ఉత్తరప్రదేశ్ పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష (16 లక్షల మంది మహిళలతో సహా 48 లక్షల మంది అభ్యర్థులు) కూడా కొన్ని రోజుల్లోనే రద్దైందని, ప్రధాని సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో 14 ప్రధాన లీక్‌లు జరిగాయన్నారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా వంటి ఇతర బీజేపీ పాలిత రాష్ట్రాలు కూడా ఈ కుంభకోణాల జాబితాలో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం 2024 ఫిబ్రవరిలో 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (తప్పుడు మార్గాల నివారణ) చట్టం'ను ఆమోదించినప్పటికీ, పెద్ద కుంభకోణాలు వెలుగు చూసిన తర్వాత, 2024 జూన్ వరకు దాని నోటిఫికేషన్‌ను కేంద్రం ఆలస్యం చేసిందన్నారు.

# పీఎంజే జ్యువెలరీ దోపిడీ సుబోద్ సింగ్ పనే

మొదటి పేజీ తరువాయి



ఈ ఘటనలో ప్రత్యక్షంగా ఐదుగురు దొంగలు పాల్గొన్నారని.. ఇప్పటివరకు ముగ్గురు దొంగలను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. గ్యాంగ్ లీడర్ సుబోద్ సింగ్ సహ 10 మంది నిందితుల ఆచూకీ ఇంకా దొరకలేదని పేర్కొన్నారు. పీఎంజే జ్యువెలరీ షాప్‌లో జరిగిన దొంగతనంలో మొత్తం 161 తులాల బంగారంతో పాటు.. 112 క్యారెట్ల వజ్ర ఆభరణాలను ఎత్తుకెళ్లినట్లు పోలీసులు వెల్లడించారు. దోపిడీకి ముందు ఈ నిందితులు ధర్మపురిలో ఆశ్రయం పొందినట్లు చెప్పారు. దొంగతనం తర్వాత వీరంతా 3 టీంలుగా విడిపోయి.. ధర్మపురి వద్ద తమ వాహనాలను వదిలేసి పారిపోయినట్లు తెలిపారు. అక్కడి నుంచి రైలు, బస్సు ద్వారా ఇతర రాష్ట్రాలకు వెళ్లినట్లు పేర్కొన్నారు. ఈ ముగ్గురు నిందితుల నుంచి ఇప్పటివరకు రూ.51 వేల నగదుతోపాటు.. 2 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. వీళ్లు దొంగిలించిన బంగారాన్ని కొనుగోలు చేసిన వ్యాపారితో పాటు నిందితులను అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. పరారీలో ఉన్న మిగిలిన నిందితుల కోసం పోలీస్ టీమ్‌లు గాలింపు ఆపరేషన్ కొనసాగిస్తున్నాయని తెలిపారు. ఈ దోపిడీ కేసులో ప్రధాన నిందితుడు సుబోధ్‌సింగ్ కాగా.. అత్యాధునిక టెక్నాలజీతో ఈ ముఠా అనేక దొంగతనాలకు పాల్పడుతోందని పేర్కొన్నారు. ఈ చోరీ చేయడానికి ముందు 2 నెలల క్రితమే 4 ప్రాంతాల్లో రెక్కీ నిర్వహించారని.. అన్నింటి తర్వాత చివరికి కరీంనగర్‌లోని పీఎంజే జ్యువెల్లర్స్‌లో దోపిడీ చేశారని వెల్లడించారు. బిహార్, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్ వంటి రాష్ట్రాల్లో సుబోధ్ సింగ్ ముఠా గతంలో చోరీలకు పాల్పడిందని.. కానీ మన రాష్ట్రంలో ఇలాంటి దోపిడీలు జరగడం ఇదే తొలిసారి అని సీపీ గౌష్ ఆలం తెలిపారు.

# చివరి గింజ వరకు మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తాం

మొదటి పేజీ తరువాయి



రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు పడకుండా ప్రతి అంశాన్ని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో గతంతో పోలిస్తే వరి ధాన్యం ఉత్పత్తి గణనీయంగా పెరిగిందన్నారు. కొంత హమాలీల సమస్య ఉన్నప్పటికీ, కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు వెంటనే డబ్బులు చెల్లించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం, వచ్చే పది రోజుల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించామని చెప్పారు. కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వలు పేరుకుపోకుండా, ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించేందుకు లారీల సంఖ్య పెంచాలని అధికారులను ఆదేశించామని పేర్కొన్నారు. రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, చివరి గింజ వరకు ప్రభుత్వం మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు. రైతుల సంక్షేమానికి శ్రీకారం చుట్టింది కాంగ్రెస్ పార్టీయేనని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు పేర్కొన్నారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు, నాగార్జున సాగర్ ప్రాజెక్టు, శ్రీశైలం ప్రాజెక్టు వంటి కీలక సాగునీటి ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వాలే నిర్మించాయని గుర్తుచేశారు. ఆ ప్రాజెక్టుల ఫలితంగానే రాష్ట్రంలో సాగు విస్తీర్ణం పెరిగి, వరి ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందన్నారు. తెలంగాణను ఒకప్పుడు ఎగతాళి చేసిన వారే ఇప్పుడు రాష్ట్ర అభివృద్ధిని చూసి ఆశ్చర్యపోతున్నారని మంత్రి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విధాలా అండగా నిలుస్తోందన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ రైతు శ్రేయస్సే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రభుత్వాన్ని విమర్శించే వారు ముందు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించిన మంత్రి, ఎస్ఎల్ బీసీ ప్రాజెక్టును పూర్తి చేసి మరింత భూమిని సాగులోకి తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

## చేప ప్రసాదం పంపిణీకి పకడ్బందీ ఏర్పాట్లు

**అసౌకర్యాలు ఇబ్బందులు కలగకుండా చర్యలు**

**మంత్రి పొన్నం ప్రభాకర్**




**హైదరాబాద్, మే 14 (వుదయం ప్రతినిధి) :** 179 ఏండ్లుగా ప్రజల విశ్వాసం, నమ్మకంగా కొనసాగుతున్న చేప ప్రసాదం కార్యక్రమం హైదరాబాద్ నగర ప్రత్యేకతగా నిలిచిందని హైదరాబాద్ జిల్లా ఇన్ ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణతో పాటు దేశంలోని పలు రాష్ట్రాలు, విదేశాల నుంచి కూడా వేలాది మంది భక్తులు, ఆస్తమా బాధితులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని చెప్పారు. ఈసారి సుమారు లక్షలాది మంది ప్రసాదం స్వీకరించే అవకాశం ఉందన్నారు. వచ్చే నెల 8న ఉదయం 11:00 గంటలకు 24 గంటల పాటు మృగశిర కార్తె ముహూర్తంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న 179 ఏళ్ల చరిత్ర కలిగిన చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. గత అనుభవాలను సమీక్షించి లోపాలను సరిదిద్దుకుంటూ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. భారీ జన సామర్థ్యం దృష్ట్యా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ నిర్వహణ, క్రౌడ్ కంట్రోల్ చర్యలు చేపట్టాలని సూచించారు. పిక్‌పాకెటింగ్, చోరీలు, చైన్ స్నాచింగ్, ఈవ్ టీజింగ్ వంటి ఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, జిల్లా కలెక్టర్ డా. ప్రియాంక అలా, టీజీఎస్ ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజశేఖర్, హైదరాబాద్ రీజినల్ మేనేజర్ సుధా పరిమళ, జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ రమేష్, ప్రాంతీయ సమాచార అధికారి రాములు, ఆర్ అండ్ బీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మనోహర్, రెవెన్యూ అధికారి శ్రీధర్, హైదరాబాద్ ఆర్డీవో రామకృష్ణ, అగర్వాల్ సమాజ్, ఎగ్జిబిషన్ సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



> నీట్–యూజీ 2026 రద్దు.. మోడీ ప్రభుత్వ నియంతృత్వ... నిరంకుశ నిర్ణయం. కేంద్ర ప్రభుత్వ ఏకపక్ష రద్దుతో యువత భవితవ్యంపై తీవ్ర ప్రభావం పడుతుంది. గత పదేండ్లుగా ప్రధాని మోడీ హయాంలో 93 పేపర్లు లీక్ అయ్యాయి. దీంతో రెండు కోట్ల మంది విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. పేపర్ లీక్ జరిగితే కనీసం సంబంధిత మంత్రిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి విద్యార్థికి, వారి కుటుంబానికి అండగా నిలుస్తుంది. నీట్ రద్దు దేశ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిన పెద్ద నోట్ల రద్దు వంటిదే.. కేంద్ర ప్రభుత్వ అనాలోచిత, నిర్లక్ష్యపూరితమైన ఈ నిర్ణయం దేశ యువత భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసింది. వ్యవస్థీకృతంగా పేపర్ లీక్‌లు, ప్రభుత్వ వైఫల్యాలు దేశ యువతను తీవ్ర అనిశ్చితి, నిరాశలోకి నెట్టాయి. తీవ్ర ఒత్తిడిలో సంవత్సరాల తరబడి కష్టపడి చదువుకున్న విద్యార్థుల కలలు మోడీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం కల్లలయ్యాయి.
>
> **- తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి**

## వే'మన'పద్యం

**నిండు నదులు పారు నిలచి గంభీరమై**
**వెర్రివాగు పారు వేగబొర్లి**
**అల్పుడాడురీతి నధికుండు నాడునా?**
**విశ్వదాభిరామ! వినురవేమ**



## నిలకడతోనే విజయాలు

మనిషి లక్ష్య సాధనకై
నిరంతరం శ్రమిస్తాడు
అవాంతరాలు అధిగమించి
అనుకున్న లక్ష్యాన్ని
చేరటానికి కృషి చేస్తాడు

అడుగు అడుగున అడ్డంకులు
ఎదురైన నిలకడగా ఉండి
సాగడమే విజయానికి
తొలి అడుగు
అభివృద్ధికి ముందడుగు

నిలకడగా ఉండే స్థిరనిర్ణయాలే
విజయతీరాలకు చేర్చుతాయి
ఓటములు ఎదురైన
పోరాడే గుణమే
నీ విజయానికి
ప్రేరణ శక్తి కావాలి

తప్పుల నుండి అనుభవాలు
అనుభవాల నుండి
గుణపాఠాలు నేర్చుకొని
రెట్టింపైన శ్రమతో
పట్టుదలతో ముందుకు
వెళ్ళి ఇతరులకు మార్గదర్శివై
చరిత్రలో నీకృషి చిరస్మరణీయ
స్థాయిలో గుర్తించబడాలి

ప్రకృతి వికటించిన
తుపానులు వచ్చిన
చలించని దృఢ చిత్తంతో
పట్టుదల ఆత్మవిశ్వాసమే
ఆయుధంగా
కొండంత ధైర్యంతో
ముందడుగు వేయాలి
ఓర్పుతో కూడిన ప్రతి
అడుగు నిన్ను విజయ
తీరాలకు చేర్చుతుంది

ఆవేశాన్ని మానుకో
ఆలోచన పెంచుకో
నిలకడైన నిర్ణయాలు
చరిత్ర నిర్మాణానికి
దిక్సూచి అవుతాయి

గుండెల్లో గట్టి సంకల్పం ఉంటే
కొండలైనా తల వంచక మానదు
నిలకడైన నీ శ్రమే నీ ఆయుధం
చెదరని దీక్ష పట్టుదల నీ పెట్టుబడి
తోడుగా నిలిచే నీ సంకల్పమే
చరిత్ర పుటల్లో నీకృషిని
లిఖిస్తాయి నిన్ను స్ఫూర్తిగా
నిలుపుతాయి

కాలం నిన్ను పరీక్షించవచ్చు
లోకం నిన్ను హేళన చేయవచ్చు
సమాజ మార్పుకు నీవు చేసే
పోరాటానికి అడ్డంకులు
సృష్టించవచ్చు
నిరాశ నిస్పృహలు
నదులై పారిన
నీలో ఉన్న ధృఢ సంకల్పం
చీకట్లను చీల్చే సూర్యుడిలా
ప్రకాశించాలి

ఓటములు నిన్ను వెనక్కి
నెట్టిన దాన్ని గెలుపుకు
పునాదిగా తీసుకో



నేదునూరి కనకయ్య
*9440245771*

## ప్రథమ పాఠశాల !

శాస్త్ర సాంకేతిక మకల్లో..
భూమి కుగ్రామంగా మారింది
అరచేతిలో స్మార్ట్ వైకుంఠం వెలసింది
దూరాలకు అర్థాలు మారిపోయాయి
సరిహద్దులు గీతలుగా
మిగిలిపోయాయి
ఉమ్మడి కుటుంబాలు
అంతరిస్తున్నాయి
చిట్టి కుటుంబాలు బోసి బోతున్నాయి
చిన్న కుటుంబాలు చింతల్లేనివంటు
న్నారు
న్యూక్లియర్ కుటుంబాలు
మెలుస్తున్నాయి !

అమ్మమ్మ, నానమ్మ, తాతలు...
నిన్నటి ముచ్చట్లు అయ్యాయి
పెదనాన్న, పెద్దమ్మ, పిన్ని,
బాబాయిలు..
బహు దూరపు బంధువులయ్యారు
పిల్లలు నెట్టింట్లో ఒంటరి ఐపోయ్యారు
ఇల్లంటే ఇటుకలు, కాంక్రీట్
గోడలు కావు
ప్రేమానురాగాలతో కట్టిన హరివిల్లు
సమైక్య రక్త సంబంధాల కోవెలలు
సకుటుంబ సపరివార పొదరిల్లు !

దేవుడిచ్చిన అపూర్వ వరం ఫ్యామిలీ
కుటుంబ ప్రమేయం లేని..
విజయం సదా అసంపూర్ణమే
మన ఆశ, శ్వాస, ఉనికి, ఊపిరు
లకు..
పరమానంద కుటుంబాలే ఊతాలు
మానవీయ విలువల పతనాలు
కుటుంబమే లేని జీవితం
అనాథాశ్రమమే
కుటుంబ భావనలను నిర్లక్ష్యం చేస్తే
నువ్వు నిల్చున్న కొమ్మను
నువ్వు నరుక్కునట్లే
మన బొందను మనం తవ్వుకున్నట్లే !

అమ్మానాన్న, పిల్లల నడుమ..
వాణిజ్య సంబంధాలు
పుట్టుకొస్తున్నాయి
ప్రేమ ఆప్యాయతల
సన్నగిల్లిన ఇండ్లు..
సువాసన లేని పువ్వులే కదా
కష్టనష్టాలను తట్టుకునే షాక్
అబ్జర్బర్స్
పిల్లల తొలి పాఠశాల మాత్రమే కాదు
లోకజ్ఞానాన్ని బోధించే
విశ్వవిద్యాలయం
కష్టసుఖాల్ని పరిచయం
చేసే వేదిక కూడా
ఆనందాలు నిండిన
సంతోష కుటుంబాలే !

*(15 మే 'అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం' సందర్భంగా)*

మధుపాళీ
*9949700037*

## రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# పెట్రో బాదుడుకు రంగం సిద్ధం

బుధవారం నాడు జరిగిన కేంద్ర మంత్రి వర్గ సమావేశంలో మంత్రులకు పొదుపోపదేశం చేశారు. ఇంకేముంది పొలోమంటూ కాన్వాయ్‌లను తగ్గించుకుంటున్నట్లు అనేక మంది ప్రకటిస్తున్నారు. చంద్రబాబు నాయుడి వంటి వారు సరేసరి. ప్రధానికి ఇంత ఆకస్మికంగా జ్ఞానోదయం ఎందుకు కలిగినట్లు అని ''దేశంకోసం–దర్మం కోసం '' ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. విదేశీ మారకద్రవ్యం, ఇతర అంశాల సమస్యలు ఇప్పటికిప్పుడు తలెత్తాయా ? నిజం అయితే దేశం క్లిష్ట పరిస్థితిలో ఉందని ఎందుకు ప్రకటించటం లేదు. ముందు జాగ్రత్త అని బిజెపి నేతల ముక్తాయింపు.జనాల్లో అదెప్పుడూ ఉంటుంది. విద్దూరం గాకపోతే వారు చెబితేనే జాగ్రత్తపడతరా !

> ఇజ్రాయెల్ నెతన్యాహు, అమెరికా డోనాల్డ్ ట్రంప్ మాటలను నమ్మి వారం రోజుల్లో ఇరాన్ పని అయిపోతుంది లెమ్మని కేంద్రంలోని పెద్దలు తడిబట్ట వేసుకొని పడుకున్నారని సంక్షోభ ప్రారంభంలో వారి తీరుతెన్నులే స్పష్టం చేశాయి. ఏ రోజు తిరిగి దాడులు మొదలౌతాయో తెలియని స్థితి. ఆందోళనలో ఉన్న వారికి బిపి పెరుగుతూ తగ్గుతూ ఉండే మాదిరి యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తూ ప్రపంచ మార్కెట్ చమురు ధరలు ఉన్నాయి. సోమ, మంగళవారాల్లో మన స్టాక్ మార్కెట్ ఈ కారణంగానే భారీగా పతనమైంది. ఇప్పటికే చమురు కంపెనీలకు లక్ష కోట్ల రూపాయల నష్టం వచ్చిందంటూ వార్తలను రాయిస్తున్నారు. గతంలో ప్రత్యేక పన్నులు, సెస్‌ల రూపంలో బాదిన బాదుడుకు కేంద్ర ప్రభుత్వ ఖజానాకు లక్ష కోట్లలో రాబడి పెరిగినపుడు ఏ మీడియా కూడా ఆ వార్తలను ప్రముఖంగా రాయలేదు గతంలో లాల్‌బహుదూర్ శాస్త్రి పాక్‌తో యుద్ధం వచ్చినపుడు ఇచ్చిన పిలుపు మాదిరే ఇప్పుడు తమ మోడీ దేశ పౌరులకు పొదుపు విజ్ఞప్తి చేశారు తప్ప బలవంతం చేయటం లేదని బిజెపి నేతలు చెప్పుకుంటున్నారు.

ఇక చమురు ధరలను పెంచకతప్పదని కేంద్ర చమురుశాఖ మంత్రి హరదీప్ సింగ్ పూరీ మంగళవారం నాడు చెప్పకనే చెప్పారు. బుధవారం నాడు మరోసారి మోడీ సందేశం. నిజానికి అది మంత్రులకు కాదు, జనానికే. అనివార్యమై ధరలను పెంచామని చెప్పబోతున్నారు. నిర్ణీత వంద కొరడా దెబ్బలను ఒకేసారి తింటారా దశలవారీనా అన్నది తేల్చుకోవాలని జనాలకు అవకాశం ఇస్తున్నారు తప్ప నూరు వాతలు తప్పవు.ఇప్పటికే ఆమేరకు మీడియాకు తాజా లీకులు వదిలారు. పెట్రోలు మీద లీటరుకు రు.14, డీజిల్ మీద రు.42, గృహవినియోగ ఎల్‌పిజి సిలిండరు మీద రు.674 నష్టం వస్తున్నదన్నది వాటి సారం. చమురు, గ్యాస్ సబ్సిడీలను ఎత్తివేసినందున ఏదో ఒక రూపంలో జనాలు ఈ మేరకు భరించటానికి సిద్ధపడాలనే సందేశం ఇప్పటికే చేరవేశారు. వాణిజ్య అవసరాలకు వాడే గ్యాస్ ధరలను ఎలా పెంచిందీ చూశాము. రోజుకు వెయ్యి కోట్ల రూపాయలకు పైగా చమురు కంపెనీలకు నష్టం వస్తున్నదనిపూరీ చెప్పారు. ధరల పెంపుదల గురించి అడగ్గా మీకు తెలియనిదే ముంది ప్రధాని నరేంద్రమోడీ ''భవిష్యత్ దార్శనికుడు '' అన్నట్లుగా చెప్పారు. అంటే ఆదివారం నాడు (2026 మే 10) హైదరాబాదులో చేసిన ఒక విలక్షణ ప్రసంగంలో మోడీ యమలీలను గుర్తు చేశారు. ఎప్పుడూ చేసే రాజకీయాలను వదల్లేదు గానీ ఇతర విషయాలే మీడియాలో పతాకశీర్షికలయ్యాయి,విశ్లేషణలు వెలువడ్డాయి.మన్‌కీ బాత్ పేరుతో 2014 అక్టోబరు నుంచి ఈ ఏడాది ఏప్రిల్ వరకు రేడియోలో నెలకు ఒకసారి చొప్పున 113సార్లు మోడీ ప్రసంగించారు. ఎంతమంది ఎన్నింటిని విన్నారో ఎవరికి వారు లెక్కవేసుకోవాల్సిందే. ఒక సర్వే ప్రకారం ఐదుశాతం మంది శ్రోతలు మాత్రమే ఆలకించినట్లు తేలింది. అలాంటి ప్రసంగమే హైదరాబాద్‌లో చేశారని చెప్పవచ్చు. దానిపై ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా చేసిన సమీక్షల సారం ఏమిటంటే ఇంధన ధరలను పెంచకతప్పదనే మహత్తర సందేశాన్ని ప్రధాని దేశానికి అందించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలైన వెంటనే పెంచుతారని ఊరూవాడా భావించారు. అయితే వెంటనే ఆ ప్రకటన వెలువడలేదు. కారణం ఏమిటంటే అమెరికా–ఇరాన్ మధ్య శాంతి కుదిరి సాధారణ పరిస్థితి ఏర్పడుతుందనే వార్తలు రావటం ఒకటి. నిజంగా అది జరిగితే ధరలు ఎందుకు పెంచారని జనం ప్రశ్నిస్తారు. రెండవది ప్రతిపక్షాలు చెప్పింది వాస్తవమే అని నిర్ధారించుకుంటారు. ఇప్పుడు ఏ పేరుతో పెంచాలా అని మధనపడుతున్నారు.ఊహించని విధంగా పశ్చిమాసియా సంక్షోభం కొనసాగటం మోడీ పరివారానికి అవకాశమిస్తున్నదని చెప్పవచ్చు.

ఇజ్రాయెల్ నెతన్యాహు, అమెరికా డోనాల్డ్ ట్రంప్ మాటలను నమ్మి వారం రోజుల్లో ఇరాన్ పని అయిపోతుంది లెమ్మని కేంద్రంలోని పెద్దలు తడిబట్ట వేసుకొని పడుకున్నారని సంక్షోభ ప్రారంభంలో వారి తీరుతెన్నులే స్పష్టం చేశాయి. ఏ రోజు తిరిగి దాడులు మొదలౌతాయో తెలియని స్థితి. ఆందోళనలో ఉన్న వారికి బిపి పెరుగుతూ తగ్గుతూ ఉండే మాదిరి యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తూ ప్రపంచ మార్కెట్ చమురు ధరలు ఉన్నాయి. సోమ, మంగళవారాల్లో మన స్టాక్ మార్కెట్ ఈ కారణంగానే భారీగా పతనమైంది. ఇప్పటికే చమురు కంపెనీలకు లక్ష కోట్ల రూపాయల నష్టం వచ్చిందంటూ వార్తలను రాయిస్తున్నారు. గతంలో ప్రత్యేక పన్నులు, సెస్‌ల రూపంలో బాదిన బాదుడుకు కేంద్ర ప్రభుత్వ ఖజానాకు లక్ష కోట్లలో రాబడి పెరిగినపుడు ఏ మీడియా కూడా ఆ వార్తలను ప్రముఖంగా రాయలేదు గతంలో లాల్‌బహుదూర్ శాస్త్రి పాక్‌తో యుద్ధం వచ్చినపుడు ఇచ్చిన పిలుపు మాదిరే ఇప్పుడు తమ మోడీ దేశ పౌరులకు పొదుపు విజ్ఞప్తి చేశారు తప్ప బలవంతం చేయటం లేదని బిజెపి నేతలు చెప్పుకుంటున్నారు. నాడు యుద్ధం వచ్చింది గనుక శాస్త్రి ఆ పిలుపు ఇచ్చారు, ఇప్పుడు సరిహద్దుల్లో ఉద్రిక్తతలు కూడా లేవు, అంతా సజావుగానే ఉందని చెబుతూ ఆ పిలుపు ఇవ్వటం ఏమిటి ? మచ్చుకు మోడీ ప్రవచించిన పది సుభాషితాల్లో కొన్నింటిని చూద్దాం. నీతులెందుకు గురువా అంటే ఎదుటి వారికి చెప్పేటందుకే శిష్యా అన్న లోకోక్తి తెలిసిందే.

'' దేశం కోసం ప్రాణాలు ఇవ్వటమే కాదు, దేశం కోసం బతకడం,దేశ కర్తవ్యం కోసం పాటు పడటమూ దేశభక్తే '' అని మోడీ చెప్పారు. పొదుపును కూడా దేశభక్తికి ముడిపెట్టారు.ఇదే ప్రమాదకరం. పొదుపు పాటించనివారు దేశభక్తులు కాదనే భావాన్ని చెప్పకనే చెప్పారు. కడుపునిండా తినటానికి తిండిలేదనే కదా ఎనభై కోట్ల మందికి కేంద్ర ప్రభుత్వం ఐదేసి కిలోల ఉచిత బియ్యం లేదా గోధుమలను ఇస్తోంది.వారిని పొదుపు చేయమంటే ఆ ఉచితాన్ని వదులుకోవాలి మరి. వంట నూనె వాడకం తగ్గించటం కూడా దేశభక్తే అన్నారు. పొదుపు గురించి దేశ పౌరులకు మోడీ చెప్పాల్సినపని లేదు.మన జీన్స్‌లోనే ఉంది.అవసరమైన మేరకే వస్తువులను వాడతారు. '' సాధ్యమైన



మేరకు ఇంటి నుంచే పని చేసే పద్ధతి అనుసరించండి, అనవసరంగా ప్రయాణాలు చేయవద్దు, ఇంధనాన్ని పొదుపుగా వాడండి '' మోడీ సుభాషితాల్లో ఒకటి. ఈ చర్యకు ప్రధానే స్వయంగా శ్రీకారం చుట్టి ఉంటే బాగుండేది. హైదరాబాదు వచ్చి ఎక్కడో జరిగే పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసే బదులు అదేదో ఢిల్లీ నుంచే చేయవచ్చు, గతంలో అనేక సార్లు అలా చేశారు.వేలాది మంది పోలీసులు, ఇతర ఏర్పాట్లకు అనవసర ఖర్చు, ఆయాసమూ తప్పేది, ట్రాఫిక్ ఆంక్షల వలన అదనపు దూరం ప్రయాణించిన వాహనదారులకు అదనపు పెట్రోలు, డీజిలు కలసి వచ్చేది.మోడీ స్వయంగా చెప్పినట్లు దేశం ఇంతటి ఇబ్బందుల్లో ఉన్నపుడు లక్షల మంది జనాన్ని తెలంగాణా అంతటి నుంచి ఎండల్లో రప్పించటానికి వాహనాలకు పెద్దమొత్తంలో ఇంధనం ఖర్చు చేయటం అవసరమా ? అందువలన పొదుపు గురించి ఇతరులకు చెప్పేముందు ఇవన్నీ ఆలోచించాల్సిన అవసరం లేదా ? మధ్య ప్రదేశ్‌లో బిజెపి రాజకీయ నిరుద్యోగి సౌభాగ్య సింగ్ ఠాకూర్‌కు పాఠ్యపుస్తకాల కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చారు.దానికి ప్రమాణస్వీకారం కోసం దజన్లకొద్దీ వాహనాలతో ఉజ్జయని నుంచి భోపాల్‌కు రెండు వందల కిలోమీటర్ల దూరం అనుయాయులతో అట్టహాసంగా వెళ్లారు. బిజెపి నేతల పొదుపు ఇలా ఉంటుంది. హైదరాబాద్ ఉపన్యాసంపై తీవ్ర విమర్శలు వచ్చిన తరువాత మోడీ తన కాన్వాయ్‌ను గణనీయంగా తగ్గించుకున్నట్లు చెబుతున్నారు.కొత్తగా కొనుగోలు చేయకుండా విద్యుత్ వాహనాలను వినియోగించాలని చెప్పినట్లు వార్త. ఇదంతా పౌరుల మీద భారం మోపే ప్రచార ఎత్తుగడే.విదేశీ ప్రయాణాలు వద్దంటూ చెప్పిన మోడీ వారం రోజుల పాటు ఐదు దేశాల కార్యక్రమం పెట్టుకున్నారు. గతంలో నెహ్రూ 44సార్లు విదేశీ పర్యటనలు చేస్తే మోడీ సెంచరీ కొట్టారు. ఏడాది పాటు బంగారం కొనవద్దంటూ మరో సలహా ! తరువాత కొనుగోలు చేయవచ్చా ? ధరలు ఇప్పటికిప్పుడే పెరగలేదే ! ఏడాది పాటు మారుటోరియం ఎందుకు సూచించారు. రూపాయి విలువను కాపాడలేని కేంద్ర ప్రభుత్వ అసమర్ధత కారణంగా డాలర్లకు కొరత ఏర్పడుతోంది.మన స్టాక్ మార్కెట్లో మదుపు చేసిన విదేశీయులందరూ వాటాలను అమ్మివేసి డాలర్లలో తమ దేశాలకు తరలించుకుపోతున్నారు. 2025 ఏడాది మొత్తంలో 2.4లక్షల కోట్ల రూపాయలను తరలిస్తే ఈ ఏడాది మే 11వ తేదీ నాటికే 2.28లక్షల కోట్లు దాటాయని వార్తలు.మే ఒకటవ తేదీతో ముగిసిన వారంలో 7.794 బిలియన్ డాలర్లు మన విదేశీ మారకద్రవ్యంలో తగ్గి 690.693 బిలియన్ డాలర్లకు తగ్గాయి. మేకిన్ ఇండియా, మేడిన్ ఇండియా, ఆత్మనిర్భరత, ఎగుమతి ప్రోత్సాహ పథకాల వంటి ఎన్ని కబుర్లు చెప్పినా, రాయితీలు ఇచ్చినా దిగుమతులు పెరుగుతున్నాయి తప్ప ఎగుమతులు పెరగటం లేదు. అయినా విదేశీ వస్తువులు వాడవద్దని ప్రధాని చెబుతారు, దిగుమతులకు ఎందుకు అనుమతిస్తున్నట్లు ? ఏటా మన దేశం 700 నుంచి 800 టన్నుల బంగారం దిగుమతి చేసుకుంటున్నది.ముడి చమురు తరువాత బంగారానికే ఎక్కువగా విదేశీమారక ద్రవ్యం ఖర్చు చేయాల్సి వస్తోంది.బంగారంతో నగలు చేయించేందుకు కొంత మందికి పని కల్పించవచ్చు తప్ప నిజానికి అది ఉత్పాదతకు పనికి వచ్చేది కాదు. గత కొద్ది సంవత్సరాలుగా పసిడి ధర పెరుగుతూనే ఉన్నప్పటికీ మోడీ మాట్లాడలేదు. గతంలో బంగారం దిగుమతులపై పన్ను ఎక్కువగా ఉన్న కారణంగా దొంగరవాణా పెరిగిందని తగ్గించారు. తాజాగా దిగుమతి పన్ను, సెస్‌లు కలిపి ఆరు నుంచి 15శాతానికి పెంచారు. నిరంతరం దిగుమతులు తప్ప ఎగుమతులు పెరగటం లేదు. ఒకదశ దాటిన తరువాత చెల్లింపుల సంక్షోభం వచ్చే అవకాశం ఉంది. విదేశీ ప్రయాణాలు చేయవద్దని, వివాహాలు విదేశాల్లో చేయవద్దని చెప్పారు. విదేశాలు లేదా పొరుగు రాష్ట్రాల్లోని విలాసవంతమైన ప్రాంతాల్లో వివాహాలు చేసేవారందరూ శతకోటీశ్వరులు తప్ప సామాన్యులు కాదు.మోడీ తన పాలనా కాలంలో కోటీశ్వరులు, శతకోటీశ్వరులను పెంచారు తప్ప తగ్గించలేదు.తాను అధికారానికి వచ్చినపుడు కేవలం 70మంది బిలియనీర్లు ఉంటే 2026నాటికి 308పెరిగారు.కోటీశ్వరుల గురించి చెప్పాల్సిందేముంది ! సామాన్యుల వద్ద ఉన్న సంపదశాతం తగ్గుతున్నదని అనేక విశ్లేషణలు వెల్లడించిన సంగతి తెలిసిందే.వారంతా సొమ్మును విచ్చలవిడిగా విలాసాలకు ఖర్చు చేయక ఏం చేస్తారు !

స్వదేశీ ఉత్పత్తి పెరగాలంటారు. దిగుమతి చేసుకున్న చమురు భారంగా మారుతున్నదంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. మోడీ అధికారానికి వచ్చినపుడు, ఇప్పుడు కూడా ఆయన పలుకుబడి కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు పీపా ధర ఒక డాలర్‌గానే ఉంది అనుకుందాం. నాడు అరవై రూపాయలు చెల్లిస్తే సరిపోయేది, ఇప్పుడు అదే డాలరుకు 95చెల్లించాల్సి వస్తోంది.ఈ నిర్వాకానికి బాధ్యత ఎవరిది ? యుపిఏ పాలనలో రూపాయి పతనం చెందినపుడు అసమర్ధ మన్మోహన్ సింగ్ కారణం అన్నారు కదా ! ఇప్పుడు '' సమర్ధ '' నరేంద్ర మోడీ ఏం చేస్తున్నట్లు ? దేశంలో ముడిచమురు ఉత్పత్తి పెంచలేదదని గతంలో తీవ్రవిమర్శలు చేశారు.పన్నెండ్ల నరేంద్రమోడీ ఏలుబడి నిర్వాకాన్ని చూస్తే 2014–15లో ప్రభుత్వ–ప్రైవేటు ఉత్పత్తి 35.9 మిలియన్ టన్నులుంటే 2025–26 ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తి చేసిన మొత్తం 25.6మిలియన్ టన్నులే.తాజాగా చమురు ఉత్పత్తి సంస్థలు చెల్లించాల్సిన రాయల్టీ తగ్గించి ఉత్పత్తిని ప్రోత్సహిస్తున్నట్లు ప్రకటించారు.

మోడీ అధికారానికి వచ్చిన 2014–15 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వ పెట్రోలియం ప్లానింగ్ ఎనాలసిస్ సెల్ సమాచారం ప్రకారం ఎక్సైజ్ డ్యూటీ రు.99,068 కోట్లు, దాన్ని 2020–21 నాటికి రు.3,72,930 కోట్లకు పెంచారు. తరువాత ఎన్నికలు, తదితర కారణాలతో 2023–24 నాటికి రు.2,73,684 కోట్లకు తగ్గించారు.2025–26లో రు.2.07 లక్షల కోట్ల మేర రాబడి వచ్చింది.పెట్రోలు మీద కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న ఎక్సయిజ్ పన్ను లీటరుకు రు.1.40, ఇదిగాక ప్రత్యేక అదనపు ఎక్సయిజ్ డ్యూటీ రు.13, వ్యవసాయ మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పేరుతో రు.2.50, రోడ్ల పేరుతో రు.5 వంతున మొత్తం రు.20.50 ఇటీవలి వరకు వసూలు చేశారు. (అంతకు ముందు రు.30కి పెంచి తరువాత తగ్గించారు). ఇప్పుడు పెట్రోలు మీద ప్రత్యేక అదనపు ఎక్సయిజ్ డ్యూటీ రు.3 పైన పేర్కొన్న రెండు సెస్‌లు కలిపి రు.8.50, డీజిలుపై సెస్ రు.6 కొనసాగుతోంది.ఇప్పుడు మార్కెటింగ్ కంపెనీలకు నెలకు లక్ష కోట్ల నష్టం వస్తుందని గుండెలు బాదుకుంటున్న మంత్రి పూరీ ఇన్నేండ్లుగా మోడీ ఏలుబడిలో వినియోగదారుల నుంచి కేంద్ర ప్రభుత్వం అంతకుముందున్న దాని కంటే అదనంగా వసూలు చేసిన రు.16.5లక్షల కోట్ల ప్రత్యేక ఎక్సయిజ్ పన్ను సంగతి మాట్లాడరేం.

పశ్చిమాసియా సంక్షోభం ముగిసిన తరువాత తిరిగి అదనపు ఎక్సయిజ్ పన్నుబాదుడు ద్వారా పూడ్చుకోవచ్చు నంటూ చావు కబురు చల్లగా చెప్పినట్లు ఇంధనంపై ప్రతి పదిహేను రోజులకు ఒకసారి సమీక్షించి ధరల నిర్ణయం చేస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. పరోక్ష పన్నులు మరియు కస్టమ్స్ కేంద్ర బోర్డు అధ్యక్షుడు వివేక్ చతుర్వేది విలేకర్లతో మాట్లాడుతూ '' మీరు ఊహించుకొనే విధంగా పరిస్థితి లేదని, మనం కష్టకాలంలో ఉన్నామని '' చెప్పారు. నరేంద్రమోడీ గారేమో అంతా సజావుగా ఉందని చాలా రోజుల పాటు చెప్పించి, కరోనా మాదిరి పరిస్థితిని ఎదుర్కొంటున్నాం అని పార్లమెంటులో మాట్లాడి జనాన్ని భయపెట్టిన సంగతి తెలిసిందే.ఇప్పుడు బాబాల మాదిరి పొదుపు గురించి చెప్పారు. ప్రత్యేక అదనపు ఎక్సయిజ్ డ్యూటీ పది రూపాయలు తగ్గించిన కారణంగా ప్రతి పదిహేను రోజులకు ఏడువేల కోట్ల రూపాయల మేర కేంద్ర ప్రభుత్వం రాబడిని కోల్పుతున్నదని వివేక్ చెప్పారు, అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు తగ్గితే వినియోగదారులకు తగ్గిస్తాం, పెరిగితే పెంచుతాం అని చెప్పిన వారు 2022 ఏప్రిల్ మొదటి వారం నుంచి ధరలను సవరించటం నిలిపివేశారు.గణనీయంగా తగ్గించాల్సిందిపోయి పెంచకపోవటం తమ ఘనత అని చెప్పుకుంటున్నారు.ఇది గోబెల్స్ పద్ధతి. ఆ ఏడాది ఏప్రిల్, మే,జూన్,జూలై నాలుగు నెలల్లో మనం దిగుమతి చేసుకున్న ముడి చమురు ధర సగటున 108.5 డాలర్లు. ఆ తరువాత క్రమంగా తగ్గుతూ వచ్చింది.2022–23 ఏడాది సగటు ధర 93 డాలర్లు. ఇక 2025 ఏప్రిల్ నుంచి 2026ఫిబ్రవరి వరకు పదకొండు నెలల సగటు ధర 66.53 డాలర్లు, అంటే నాలుగేండ్లలో ఇంతగా తగ్గినప్పటికీ వినియోగదారులకు పైసా తగ్గించలేదు. పశ్చిమాసియా సంక్షోభం ప్రారంభమైన తరువాత ధర పెరుగుతున్నది. మనం కొనుగోలు చేసే ముడి చమురు ధర మార్చినెల 25వ తేదీ వరకు సగటు ధర 123 డాలర్లకు చేరింది. ఏప్రిల్‌లో 114.48, మే పన్నెండవ తేదీవరకు 105.09 డాలర్లు, అంటే నాలుగేండ్ల నాటి స్థాయికి చేరుకున్నది. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని పెట్రోలియం ప్లానింగ్ మరియు అనాలిసిస్(పిపిఏసి) వెబ్‌సైట్ వెల్లడించిన సమాచారం ఇది.ఆయిల్ ప్రైస్ డాట్‌కామ్ సమాచారం ప్రకారం ఇరాన్‌పై దాడులు ప్రారంభం ఫిబ్రవరి 28న కాగా అంతకు ముందు 25న మనదేశం కొనుగోలు చేసిన ముడి చమురు ధర 70.25 డాలర్లు ఉంటే మార్చినెల 23న 157డాలర్లకు చేరింది. ఈ కారణంగానే ప్రతి పదిహేను రోజులకు ఒకసారి ధరలను సమీక్షిస్తామని కేంద్రం చెప్పింది. జనం జేబులు కొట్టాలనుకున్నపుడు మాత్రం ఈ విధానం గుర్తుకు రాదు, కేంద్రానికి సెగ తగలగానే మళ్లీ మొదలు పెడతారా ? చావు తెలివితేటలు !

> *మోడీ అధికారానికి వచ్చిన 2014–15 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వ పెట్రోలియం ప్లానింగ్ ఎనాలసిస్ సెల్ సమాచారం ప్రకారం ఎక్సైజ్ డ్యూటీ రు.99,068 కోట్లు, దాన్ని 2020–21 నాటికి రు.3,72,930 కోట్లకు పెంచారు. తరువాత ఎన్నికలు, తదితర కారణాలతో 2023–24 నాటికి రు.2,73,684 కోట్లకు తగ్గించారు.2025–26లో రు.2.07 లక్షల కోట్ల మేర రాబడి వచ్చింది. పెట్రోలు మీద కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న ఎక్సయిజ్ పన్ను లీటరుకు రు.1.40, ఇదిగాక ప్రత్యేక అదనపు ఎక్సయిజ్ డ్యూటీ రు.13, వ్యవసాయ మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పేరుతో రు.2.50, రోడ్ల పేరుతో రు.5 వంతున మొత్తం రు.20.50 ఇటీవలి వరకు వసూలు చేశారు.*



ఎం కోటేశ్వరరావు
*8331013288*

# రిజర్వేషన్ల విస్తరణ అవసరం

రాజ్యాంగం ఇచ్చిన రిజర్వేషన్ల వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ జాతులు విద్య, ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకుంటున్నాయి. వారి జీవన పరిస్థితుల్లో గణనీయమైన మార్పును గమనించవచ్చు. మండల్ కమిషన్ నివేదిక మూలంగా బీసీ వర్గాలకు కూడా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లోనూ సొంత కోటా లభించింది. అలా ప్రభుత్వ బ్యాంకులు, బీమా సంస్థల్లో వెనుకబడిన తరగతుల వారి సంఖ్య పెరిగింది. 1980 లో బి పి మండల్ కేంద్రానికి సమర్పించిన నివేదిక ఎన్నో వ్యతిరేకతలను తట్టుకొని సుప్రీం కోర్టు తీర్పు మేరకు 1993 నుంచి అమల్లోకి వచ్చింది. మండల్ రిపోర్టు బీసీ వర్గాలకు ఒక వరంగా చెప్పవచ్చు.

అయితే, ప్రపంచీకరణ వల్ల దేశంలో ప్రైవేటు కంపెనీల జోరు పెరిగింది. దాదాపుగా అన్ని రంగాల్లో విదేశీ పెట్టుబడులకు అనుమతి లభించడంతో కంపెనీల పాలక మండలిలో పెట్టుబడిదారుల పెత్తనం పెరిగింది. ప్రపంచ బ్యాంకు మరియు వివిధ విదేశీ పరపతి సంస్థల్లో రాష్ట్రాల అప్పులు పెరిగి ప్రభుత్వ ఉద్యోగాలకు కోత పడింది. ఈ నేపథ్యంలో బలహీన వర్గాలకు దక్కే రిజర్వేషన్ల ప్రయోజనాలు కొడిగట్టుతున్నాయి. ఒకప్పుడు రిజర్వేషన్ ఖాళీలకు సరిపడా అభ్యర్థులు లేక ప్రభుత్వ ఉద్యోగాలు బ్యాక్ లాగ్ లోకి వెళ్ళేవి. తరువాత వచ్చే అవే జాతుల వారితో అవి పూరింపబడేవి. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. బలహీనవర్గాల పిల్లలు కూడా చదువు పూర్తయ్యాక ప్రభుత్వం వైపు చూడకుండా ప్రైవేట్ కంపెనీల చుట్టూ తిరుగుతున్నారు. బతుకు తెరువు కోసం దొరికిన ఉద్యోగంలో ఇచ్చిన జీతంతో సర్దుకుంటున్నారు. రోజు రోజుకు ప్రభుత్వ ఉద్యోగాలు కుంచించుకుపోతూ ప్రైవేటు రంగంలో పెరిగిపోతున్నాయని ఇండియా డేటా మ్యాప్ నివేదిక 2025 స్పష్టం చేస్తోంది. ప్రైవేటు పెత్తనం వల్ల ఉద్యోగుల జీవన పరిస్థితులు ఘోరంగా మారిపోతున్నాయని అందులో ఉంది. తక్కువ జీతం, ఎక్కువ భద్రత ఇచ్చే ప్రభుత్వ ఉద్యోగాల నుండి ఉద్యోగార్థులు ఎక్కువ జీతం, తక్కువ భద్రత వైపు మరలక తప్పడం లేదు. పని గంటలు పాటించకుండా జరుగుతున్నా శ్రమ దోపిడీకి వాళ్లు బలి అవుతున్నారని ఆ తాజా నివేదికలో ఉంది.




దేశవ్యాప్తంగా 65 కోట్ల మంది వివిధ పనుల్లో, ఉద్యోగాల్లో ఉంటే అందులో కేవలం 4 కోట్లు మాత్రమే ప్రభుత్వ జీతగాళ్లు ఉన్నారని ఆ నివేదిక చెబుతోంది. ఆ లెక్కన సర్కారీ కొలువుదార్లు 6% మాత్రమే. అదే తెలుగు రాష్ట్రాల్లో అయితే 4 % మాత్రమే ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్నారు. రిజర్వేషన్ సదుపాయంతో చదువు పూర్తి చేసినవాళ్ళు ఉద్యోగ అవకాశాల వద్ద దెబ్బ తిని పోతున్నారు. దీని వల్ల రిజర్వేషన్ల లక్ష్యం పాక్షికంగానే సఫలమవుతుంది. ప్రయివేటు రంగ ఉద్యోగాల్లోనూ రాజ్యాంగ బద్ద రిజర్వేషన్లను పాటిస్తే బలహీన వర్గాల పిల్లలు మంచి కంపెనీల్లో ఉద్యోగాలు పొందే అవకాశం ఉంది. ఈ మధ్యనే బలహీన వర్గాల సంఘాల నాయకులు ప్రైవేటు రంగంలోనూ తమకు కోటా అవసరమని డిమాండ్ చేస్తున్నారు. కేంద్రం ఈ సమస్యను తీవ్రంగా పరిగణించవలసిన అవసరం ఉంది. దీని సాధనకు ప్రభుత్వానికి ఎన్ని చట్టపర చిక్కులు ఎదురైనా వాటిని దాటక తప్పదు.

సామాజిక, ఆర్థిక సమానత్వం కోసం నిర్దేశించిన రాజ్యాంగ సూత్రాలు పాక్షికంగా కేవలం విద్య దగ్గరే ఆగిపోకూడదు. రిజర్వేషన్ల లక్ష్యం విద్య, ఉద్యోగ అవకాశాలు అన్నప్పుడు అవి ఏ రంగంలో ఉన్న ఒక్కటే! ప్రైవేటు రంగంలో ఉద్యోగ భద్రత ఇప్పుడు గాలిలో దీపంలా మారిపోయింది. ఆస్తిపాస్తులున్న అగ్రవర్ణాల మాదిరిగా బలహీన వర్గాలకు తొలగింపులను తట్టుకోలేరు. సామాజిక, ఆర్థిక నేపథ్యాన్ని లెక్కలోకి తీసుకొని ఆయా వర్గాల ఇంట్లో పొయ్యి వెలిగేలా ప్రభుత్వాలు ఆర్థికంగా సహకరించాలి. రకరకాల కారణంగా వివిధ ప్రైవేటు కంపెనీలు ఒకే దెబ్బతో వేల కొద్దీ ఉద్యోగులను ఇంటి బాట పట్టిస్తున్నాయి. వెనుక ముందు లేని బలహీనవర్గాల ఉద్యోగులు ఒక్కసారిగా మీద పడిన ఆర్థిక ఇబ్బందులతో సతమతమౌతున్నారు. ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితుల్లో ఆత్మహత్య చేసుకుంటున్న సందర్భాలు కూడా ఉన్నాయి. అలా ఉద్యోగం కోల్పోయిన బలహీన వర్గాల వారిని తక్షణం ఆదుకొనేందుకు ప్రభుత్వం ఒక ప్రత్యేక కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలి. లేదా ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ అధీనంలో ఉన్న కులాల కార్పొరేషన్లలో దీని కోసం నిధులను కేటాయించాలి. అప్పుగానో, స్టైపెండ్ లాగానో నెలకు కొంత సొమ్మును ఇచ్చి కుటుంబం గడవడానికి సహరించాలి. కనీసం ఏడాది కాలం పాటైనా ఈ సదుపాయం కొనసాగించాలి. తిరిగి వారు ఉద్యోగంలో చేరాక చేయూతగా ఇచ్చిన సొమ్మును తిరిగి రాబట్టుకోవాలి. ఈ విధానం వల్ల రాష్ట్రానికి కూడా నిధుల కేటాయింపుపై పెద్ద భారం పడదు. రిజర్వేషన్ అనే రక్షణ చట్రం అన్నివేళలా నీడనిచ్చినపుడే బలహీనవర్గాల ఎదుగుదల సంభవిస్తుంది.



బద్రి నర్సన్
*9440128169*



# జాతీయం-అంతర్జాతీయం





## ఢిల్లీని టార్గెట్ చేసే మిస్సైల్‌ను పరీక్షించిన పాకిస్తాన్

**భారత బ్రహ్మోస్ క్షిపణికి పోటీగా పాకిస్తాన్ మిస్సైల్..**

**ఢిల్లీ,మే14(వుదయం):**
బ్రహ్మోస్‌కు పోటీగా పాకిస్తాన్ అభివృద్ధి చేసిన ''ఫతా4'' క్రూయిజ్ మిస్సైల్‌ను ఆ దేశం విజయవంతంగా పరీక్షించింది. ఈ క్షిపణి సుదూర లక్ష్యాలను ఖచ్చితత్వంతో ఛేదించే సామర్థ్యాన్ని కలిగి ఉంది. నేలకు సమాంతరంగా తక్కువ ఎత్తులో ప్రయాణించే ఈ క్షిపణి, శత్రు దేశాల రాడార్ వ్యవస్థకు చిక్కదు. ఫతా4 క్షిపణిని పాకిస్తాన్ ఆర్మీ రాకెట్ ఫోర్స్ కమాండ్ డెవలప్ చేసింది. భూమి నుంచి ప్రయోగించే ఈ క్రూయిజ్ మిస్సైల్‌లో అత్యాధునిక ఏవియానిక్స్, నావిగేషన్ వ్యవస్థలు ఉన్నాయి. ఈ క్షిపణి సుదూర లక్ష్యాలను అత్యంత ఖచ్చితత్వంతో ఛేదించగలదని పాకిస్తాన్ చెబుతోంది.ఫతా4 క్షిపణి 750 కిలో మీటర్ల పరిధిని కలిగి ఉంది. 330 కిలోగ్రాములు ఉన్న వార్‌హెడ్‌ను మోసుకెళ్లగలదు. ఈ క్షిపణిని పరిధిలోకి భారత్‌లోని పలు ప్రాంతాలు వస్తున్నాయి. దీనిని పాకిస్తాన్‌లోని లాహోర్, సియాల్ కోట్ నుంచి ప్రయోగిస్తే ఢిల్లీని కూడా టార్గెట్ చేయగలదు. పంజాబ్‌లోని అమృత్‌సర్, జలంధర్, పఠాన్‌కోట్, జమ్మూ కాశ్మీర్‌లోని జమ్మూ, పఠాన్ కోట్, ఉధంపూర్, హర్యానాలోని హిసార్, సిర్సా, అంబాలా, ఢిల్లీఎన్‌సీఆర్ పరిధిలోని ఢిల్లీ, గురుగ్రామ్, నోయిడా, ఫరీదాబాద్, రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్, బికనీర్, జైసల్మేర్, జోధ్‌పూర్, ఉత్తర్ ప్రదేశ్‌లోని లక్నో, ఆగ్రా, మీరట్, మధ్యప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలు ఈ క్షిపణి పరిధిలోకి వస్తాయి.

## హోర్ముజ్ జలసంధిలో ఘోరం
## భారత నౌకను ముంచేసిన డ్రోన్ దాడి!

**వుదయం డెస్క్,మే14:**
భారత నౌకను ముంచేసిన డ్రోన్ హోర్ముజ్ జలసంధిలో ఒక భారతీయ నౌకపై డ్రోన్ దాడి జరిగింది. ఒమన్ తీరానికి సమీపంలో భారత్‌కు చెందిన 'హాజీ అలీ' అనే నౌకపై డ్రోన్ దాడి చోటుచేసుకుంది. ఈ డ్రోన్ దాడిలో ఆ నౌక తీవ్రంగా దెబ్బతిని, సముద్రంలో పూర్తిగా మునిగిపోయింది. అయితే ఈ దాడి ఎవరు చేశారనేది ఇంకా తెలియలేదు. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ దాడిని తీవ్రంగా ఖండించింది. పలు నివేదికల ప్రకారం.. ఆ నౌకలో 14 మంది సిబ్బంది ఉన్నారు. ఈ 14 మందిని రక్షించినట్లు ఒమన్ నావికాదళం ప్రకటించింది.
'హాజీ అలీ' (MSV HAJI ALI BDI 1492) అనే సరుకు రవాణా గుజరాత్‌లోని దేవభూమి ద్వారకా జిల్లాకు చెందింది. అంతర్జాతీయ జలాల్లో భారతీయ నౌక మునిగిపోవడం ఇది రెండవ సారి. అంతర్జాతీయ జలాల్లో కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో, గుజరాత్ నౌకా రవాణా పరిశ్రమ గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటుంది. కేవలం వారం క్రితమే, హోర్ముజ్ జలసంధిలో ఇరాన్ - అమెరికా మధ్య జరిగిన కాల్పుల్లో గుజరాత్ నౌక 'అల్ ఫైజ్ నూర్ సోలేమానీ 1' మునిగిపోయింది.
న్ దాడి!
'హాజీ అలీ' విషయానికి వస్తే.. మే 13న తెల్లవారుజామున సుమారు 3:30 గంటలకు, ఆ నౌక సోమాలియాలోని బెర్బెరా నుంచి షార్జాకు ప్రయాణిస్తోంది. అది ఒమన్‌లోని లిమా సమీపంలో వెళుతుండగా, ఒక డ్రోన్ శక్తివంతమైన పేలుడు పదార్థాలతో ఈ నౌకను పేల్చివేసింది. ఈ ప్రమాదంతో నౌకలో మంటలు చెలరేగాయి. దీంతో ఓడ మునిగిపోవడం స్టార్ట్ అయ్యింది. ఓడ మునిగిపోవడాన్ని చూసిన 14 మంది సిబ్బంది, వెంటనే లైఫ్‌బోట్‌ల ద్వారా వారి ప్రాణాలను కాపాడుకున్నారు. వెంటనే ఒమన్ కోస్ట్ గార్డ్ స్పందించి భారతీయ నావికులందరినీ రక్షించింది. అనంతరం వారిని ఒమన్‌లోని దిబా



పోర్టుకు తరలించారు. 'హాజీ అలీ' ఓడ యజమాని సుల్తాన్ అహ్మద్ సంఘర్, 14 మంది సురక్షితంగా ఉన్నారని ధృవీకరించారు. ఇప్పుడు ఒమన్ పోలీసులు ఈ నౌకపై ఎవరు దాడి చేశారనే దానిపై దర్యాప్తు చేస్తున్నారు. ఇదే సమయంలో రక్షించిన నావికులను తిరిగి భారత్‌కు తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.
ఈ దాడిపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తీవ్రంగా స్పందించింది. ఒమన్ తీరంలో భారత జెండా ఉన్న నౌకపై నిన్న జరిగిన దాడి ఆమోదయోగ్యం కాదని, వాణిజ్య నౌకలు, పౌర నావికులను లక్ష్యంగా చేసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రస్తుతం భారత సిబ్బంది క్షేమంగా ఉన్నారని విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. భారత సిబ్బందిని రక్షించినందుకు ఒమన్ అధికారులకు భారత్ కృతజ్ఞతలు తెలిపింది. వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకోవడం, అమాయక సిబ్బంది ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టడం ఆమోదయోగ్యం కాదని భారత్ ఈ ప్రకటనలో స్పష్టంగా పేర్కొంది.



## కలకత్తా హైకోర్టులో మమతా బెనర్జీకి ఘోర అవమానం

**వుదయం డెస్క్,మే14:**
బెంగాల్‌కు మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన మమతా బెనర్జీకి వరసగా ఘోర అవమానాలు ఎదురవుతున్నాయి. ఇటీవల బెంగాల్ ఎన్నికల్లో పరాజయం పాలైన దీదీని ఉద్దేశిస్తూ ''దొంగ, దొంగ'' అంటూ పలువురు నినాదాలు చేస్తున్నారు. ఎన్నికల అనంతరం హింస, తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) పార్టీ కార్యాలయాలపై దాడులకు సంబంధించి కేసు వాదించడానిక గురువారం ఆమె కలకత్తా హైకోర్టు ముందు హాజరయ్యారు. ఆమె కోర్టు ప్రాంగణం నుంచి బయటకు వస్తుండగా, ఆమెను ఉద్దేశిస్తూ కొందరు ''దొంగ..దొంగ'' అంటూ నినాదాలు చేశారు.ఈ షాకింగ్ పరిణామంతో మమతా బెనర్జీ .. ''వారు నాపై దాడి చేశారు'' అంటూ విలేకరులతో అన్నారు. ఈ ఘటన జరిగిన తర్వాత మమతా కోర్టు విడిచి వెళ్లిపోయారు. ఈ పరిణామంపై టీఎంసీ తీవ్రంగా స్పందించింది. మమతా బెనర్జీతో పాటు, న్యాయవాది కళ్యాణ్ బెనర్జీని బీజేపీ ప్రభావం ఉన్న నాయకులు అడ్డుకోవడానికి ప్రయత్నించారని, ఆమెను సురక్షితంగా బయటకు తీసుకురావడానికి టీఎంసీ న్యాయ బృందం తీవ్రంగా శ్రమించాల్సి వచ్చిందని చెప్పింది. ఒకరిని దొంగగా, బందిపోటుగా ముద్ర వేయడానికి కోర్టు సరైన ప్రదేశం కాదని హితవు పలికింది. మమతా బెనర్జీకే ఇలాంటి పరిస్థితి ఉంటే, బెంగాల్‌లో టీఎంసీ కార్యకర్తల పరిస్థితిని ఊహించుకోండి అని కళ్యాణ్ బెనర్జీ అన్నారు.ఇటీవల పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ ఘోర పరాజయం చవిచూసింది. మే 4న విడుదలైన ఫలితాల్లో 294 సీట్లకు గానూ బీజేపీ 207 గెలిస్తే, టీఎంసీ 80 స్థానాలకు పరిమితమైంది. ఈ ఎన్నికల ఫలితాల తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా హింస చెలరేగినట్లు టీఎంసీ ఆరోపిస్తోంది. ఈ కేసులో కలుగజేసుకోవాలని కలకత్తా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుజోయ్ పాల్, జస్టిస్ పార్థ సారథి సేన్‌లతో కూడిన ధర్మాసనం ముందు మమతా వాదించారు.



## ఒక్క రోజే 100 మంది మృతి
## యూపీలో తుఫాను బీభత్సం

**ఉత్తర్ ప్రదేశ్,మే14(వుదయం):**
ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రాన్ని భారీ వర్షాలు, తుఫాన్ అతలాకుతలం చేసింది. బుధవారం రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, ఈదురుగాలుల కారణంగా చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. అనేక ఇళ్లు దెబ్బతిన్నాయి. ఈ వర్ష బీభత్సానికి రాష్ట్రంలో 100 మంది మరణించారు. ఒక్క ప్రయాగ్‌రాజ్‌లోనే 21 మంది మృతి చెందారు.
భదోహిలో 18 మంది, మీర్జాపూర్‌లో 15 మంది, ఫతేపూర్‌లో 10 మంది, ఉన్నావ్, బదాయూన్‌లలో చెరో ఆరుగురు, ప్రతాప్‌గఢ్, బరేలీలలో చెరో నలుగురు, అలాగే సీతాపూర్, రాయ్‌బరేలి, చందౌలీలలో ఇద్దరు చొప్పున మరణించారు. మృతుల కుటుంబాలకు సీఎం యోగి ఆదిత్యనాథ్ సంతాపం వ్యక్తం చేశారు. 24 గంటల్లో ఆర్థిక సాయాన్ని పంపిణీ చేయాలని ఆదేశించారు. బుధవారం సాయంత్రం ఒక్కసారిగా ఉత్తర్ ప్రదేశ్‌లోని ఐదారు జిల్లాల్లో హోరుగాలి, వర్షం బీభత్సం సృష్టించింది. హోర్డింగులు, రేకుల షెడ్లు కూలిపోయాయి. చాలా ప్రాంతాల్లో చెట్లు, విద్యుత్ స్తంభాలు నెలకొరియాయి.

**థండర్ స్క్వాల్ ఎఫెక్ట్:**
థండర్ స్క్వాల్ అనేది సాధారణ వర్షం కాదు. ఇది చాలా వేగంతో కదిలే తుఫాను. భూమిపై ఉన్న వేడి గాలి, దానిపై ఉన్న చల్లగాలుల మధ్య ఏర్పడే ఉష్ణోగ్రత వ్యత్యాసాల వల్ల ఇది ఏర్పడుతుంది. ఈ రెండు గాలులు ఢీకొట్టడం వల్ల భారీ క్యుములోనింబస్ మేఘాలు ఏర్పడుతాయి. ఉరుములు, మెరుపులతో భారీ గాలుల వర్షం ఏర్పడుతుంది. గాలి వేగం గంటలకు 50100 కి.మీ ఉంటుంది. మే నెలలో ఉత్తర భారతదేశంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటం వల్ల ఇలాంటి తుఫానులు ఎక్కువగా ఏర్పడే అవకాశం ఉంటుంది.

## చమురు విషయంలో రష్యా హామీ
## అమెరికా ముందు భారత్ కీలక డిమాండ్

**వుదయం డెస్క్,మే14:**
ఇరాన్ వార్, హోర్ముజ్ సంక్షోభం నేపథ్యంలో భారత్ తీవ్ర చమురు సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో భారత ఇంధన భద్రతకు హామీ ఇస్తూ, గ్యాస్, చమురు సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు రష్యా ప్రకటించింది. ఈ నేపథ్యంలో రష్యా చమురు కొనుగోళ్లపై మినహాయింపు ఇవ్వాలని అమెరికాను భారత్ కోరినట్లు నివేదికలు చెబుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఇంధన సరఫరా కొనసాగించడం అత్యంత కీలకమైని, చమురు మార్కెట్‌లో అస్థిరత కొనసాగితే ఇది భారత ఆర్థిక వ్యవస్థ, ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతుందని భారత్, అమెరికాకు తెలిపింది.
ఇరాన్ యుద్ధం తర్వాత, భారత్‌తో సహా ఇతర దేశాలు రష్యా చమురు కొనుగోలు చేసేందుకు మార్చిలో అమెరికా అనుమతినిచ్చింది. ఈ మినహాయింపును మే 16 వరకు పొడిగించారు. ఈ మినహాయింపుల వల్ల భారత్ రష్యా నుంచి ముడి చమురును రాయితీపై కొనుగోలు చేసింది. అయితే, ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాపై ఒత్తిడి తీసుకురావడానికి భారత్ రష్యా చమురు కొనుగోలు చేయొద్దని అమెరికా ఒత్తిడి తెస్తోంది. ఇప్పుడు ఇరాన్ యుద్ధం కారణంగా, చమురు కష్టాలు మరింత ఎక్కువయ్యాయి.
ఎకనామిక్స్ టైమ్స్ నివేదిక ప్రకారం.. చమురు మార్కెట్లలో అస్థిరత, సంక్షోభం కొనసాగితే ఇది సామాజిక ఆర్థిక పరిణామాలకు దారితీయెచ్చని భారత అధికారులు అమెరికాకు తెలిపారు. ఈ విషయంపై భారత విదేశాంగ శాఖ, చమురు మంత్రిత్వ శాఖలు స్పందించలేదు. అటు అమెరికా ట్రెజరీ డిపార్ట్మెంట్ నుంచి కూడా అధికారిక స్పందన రాలేదు.
మరోవైపు, న్యూఢిల్లీలో బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశానికి రష్యా

**ఇంధన భద్రతకు భారత్‌కు రష్యా భరోసా..**




విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ వచ్చే ముందు కీలక వ్యాఖ్యలు చేశారు. భారత ఇంధన ప్రయోజనాలు పూర్తిగా రక్షించబడేలా రష్యా హామీ ఇస్తుందని ఆయన అన్నారు. భారత ప్రయోజనాలకు భంగం కలుగకుండా ఇంధన సరఫరా చేస్తామని అన్నారు. ఇంధన రంగంలో భారత్, ఇతర భాగస్వామ్య దేశాల పట్ల రష్యా తన బాధ్యతను ఎన్నడూ మరిచి లేదని చెప్పారు. భారత దేశానికి మరింత ఇంధనం అవసరమని, రష్యా గ్యాస్, చమురు, బొగ్గు వంటి హైడ్రోకార్బన్లను నిరంతరం సరఫరా చేస్తుంది అని ఆయన అన్నారు.

## ప్రపంచంలో అతి పెద్ద గుడి ఏది..? ఎక్కడ ఉంది..? ఆలయ విశేషాలేంటంటే.!

**వుదయం డెస్క్,మే14:**
మనలో చాలామంది ఆలయాలకు వెళ్లే అలవాటు ఉండనే ఉంటుంది. అప్పుడు పుణ్యక్షేత్రాలు కూడా దర్శిస్తుంటాము. అయితే ఎప్పుడైనా ప్రపపంచంలో అతి పెద్ద ఆలయం ఎక్కడ ఉంది? అని ఆలోచించారా..? లేదు కదా.. అయితే ఇపుడు ఆ విశేషాలేంటో ఇక్కడ చూసేద్దాం.. కంబోడియా దేశంలోని సియమ్ రీప్ ప్రాంతంలో విరాజిల్లుతున్న అంగ్కోర్ వాట్ ప్రపంచ చరిత్రలో అత్యంత అద్భుతమైన దేవాలయ నిర్మాణాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. వేల ఏళ్ల



చరిత్రను మోస్తూ తన శిల్పకళ, వైభవం, ఆధ్యాత్మికతతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని ఆకర్షిస్తోంది. హిందూ సంప్రదాయం, ఖ్మేర్ సంస్కృతి, బౌద్ధ ప్రభావం కలిసిన ఈ మహా కట్టడం కేవలం ఆలయం మాత్రమే కాదు.. ఒక నాగరికతకు ప్రతీక.

## 5 రోజుల ముందే
## అండమాన్‌ను తాకనున్న తొలకరి జల్లు

**వుదయం డెస్క్,మే14:**
భారతీయులకు కేంద్ర వాతావరణ శాఖ శుభవార్త చెప్పింది. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం నుంచే సూర్యుడు సుర్రుమంటున్నాడు. బయటకు రావాలంటేనే ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఇలాంటి తరుణంలో ఐఎండీ గుడ్‌న్యూస్ చెప్పింది.
ఈ ఏడాది నిర్ణీత తేదీ కంటే 5 రోజుల ముందుగానే రుతుపవనాలు భారత్‌కు రానున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. నైరుతి రుతుపవనాలు వేగంగా భారతదేశం వైపు దూసుకొస్తున్నాయని తెలిపింది. ఈ నేపథ్యంలో నిర్ణీత గడువు కంటే ఐదు రోజుల ముందే అండమాన్‌ను తొలకరి ముద్దాడనుందని పేర్కొంది. ప్రస్తుతం తీవ్రమైన వేడి గాలులతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఇది భారీ ఉపశమనం కలిగించే వార్తగా చెప్పొచ్చు.
ఇదిలా ఉంటే మే నెలలోనే ఉత్తర భారతదేశంలోని అనేక రాష్ట్రాల్లో అకాల వర్షాలు దంచికొడుతున్నాయి. భీకరమైన గాలులతో వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో సాధారణం కంటే ముందుగానే మే 15వ నాటికి అండమాన్‌నికోబార్ దీవులను రుతుపవనా



నుంచి రుతుపవనాలు మొత్తం ద్వీప సమూహానికి భారీ వర్షాలను తీసుకురావచ్చు. సాధారణంగా రుతుపవనాలు మే 20వ తేదీ నాటికి అండమాన్ నికోబార్ దీవులకు చేరుకుంటాయి. అయితే లు తాకనున్నాయని ఐఎండీ అంచనా వేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం, తుఫాను కారణంగా రుతుపవనాలు ఊపందుకున్నాయని చెప్పింది.
ఇప్పటికే ఏప్రిల్, మే నెలలో కురిసిన వర్షాలతో వాతావరణం ఆహ్లాదకరంగా మారాయి. హిమాలయాల్లో గాలుల కదలికల నేపథ్యంలో ఉత్తరప్రదేశ్, పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ సహా ఉత్తర భారతదేశంలోని చాలా రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయి. దీనికి తోడు ఇప్పుడు రుతుపవనాలు వేగంగా భారత్ వైపు దూసుకొస్తున్నాయి. ఇదే ఒరవడి కొనసాగితే మాత్రం జూన్ 1 నాటికి రుతుపవనాలు కేరళకు చేరుకోనున్నాయి.
ఐఎండీ అప్‌డేట్ ప్రకారం... మే 16వ తేదీన బంగాళాఖాతం, అండమాన్ సముద్రంలోని ఇతర ప్రాంతాల ఈసారి ఊహించిన సమయం కంటే ఐదు రోజుల ముందే అండమాన్ ప్రాంతాన్ని రుతుపవనాలు తాకడం అన్నదాతలకు గుడ్‌న్యూస్‌గా చెప్పొచ్చు. గత సంవత్సరం 2025లో రుతుపవనాలు మే 13వ తేదీన అండమాన్‌నికోబార్ దీవులకు చేరుకున్నాయి. ప్రస్తుతం బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రాంతంతో పాటు ఒక తుఫాను కూడా చురుకుగా కదులుతోంది. ఈ తుఫాను రుతుపవనాల ప్రవాహాన్ని ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.
అండమాన్ నికోబార్ దీవుల్లోకి రుతుపవనాలు ప్రవేశించిన తర్వాత 15 రోజుల్లోనే జూన్ 1వ తేదీన నాటికి కేరళకు చేరుకుంటాయి. అండమాన్ దీవుల్లోకి ముందుగానే ప్రవేశించడం వల్ల అవి కేరళకు కూడా అంతకంటే ముందే చేరుకునే అవకాశం ఉంది.

## పురుషులు లేని ప్రపంచం

**మహిళలకు మాత్రమే ఎంట్రీ! సూపర్ షీ ఐలాండ్ విశేషాలు ఇవే..**



**వుదయం డెస్క్,మే14:**
ప్రపంచంలో కేవలం మహిళలు మాత్రమే నివసించగల ఒక ప్రదేశం ఉందంటే నమ్ముతారా.. నమ్మాల్సిందే ఎందుకంటే అలాంటి ఒక ప్రత్యేక ప్రదేశం ఉంది. అక్కడ కేవలం స్త్రీలు మాత్రమే నివసిస్తారు. ఈ ప్రదేశంలో పురుషులు అడుగు కూడా పెట్టలేరు. ఇంతకీ ఆ ప్రత్యేక ప్రదేశం ఎక్కడ ఉందో తెలుసా.. ఫిన్లాండ్‌కు సమీపంలో బాల్టిక్ సముద్రంలో ఉంది. ఇది ప్రత్యేకంగా మహిళల కోసం ఏర్పాటు చేసిన ద్వీపం. ఇక్కడ పురుషులకు ప్రవేశం లేదు. ఈ ప్రత్యేకమైన 8.4 ఎకరాల ద్వీపాన్ని కేవలం మహిళల కోసం మాత్రమే ఒక విలాసవంతమైన వెల్నెస్ రిట్రీట్‌గా ఏర్పాటు చేశారు. ఇది స్త్రీలకు విశ్రాంతి తీసుకోవడానికి, రీఫ్రెష్‌కావడానికి, తమతో తాము ఏకాంతంగా గడపటానికి సురక్షితమైన వాతావరణాన్ని అందిస్తుంది. దీనిని 2017లో క్రిస్టినా రోత్ అనే వ్యక్తి స్టార్ట్ చేశారు. సూపర్ షీ అధికారిక వెబ్‌సైట్ నివేదికల ప్రకారం.. ఈ ఐలాండ్ కేవలం ఒక పర్యాటక ప్రదేశం మాత్రమే కాదు, ఇదొక ఉద్యమం. మహిళల కోసం ఒక ప్రత్యేక స్థలాన్ని సృష్టించాలనే నిర్ణయం, స్పృహతో ఏర్పాటు చేసిందే ఈ సూపర్ షీ ఐలాండ్. ఈ ప్రత్యేక స్థలంలో మహిళలు వారి ఒత్తిళ్లను పోగొట్టుకొని, తమతో తాము ఏకాంతంగా ఉండేందుకు అనేక ఏర్పాట్లు చేశారు నిర్వాహకులు.

**మహిళలకు మాత్రమే ఎందుకంటే..**
నిజానికి ఈ ఐలాండ్ అనేది కేవలం మహిళకు మాత్రమే ఎందుకు.. సరిగ్గా ఈ ప్రశ్నే.. ఈ ప్రదేశాన్ని మహిళల కోసం ప్రత్యేకంగా నిలుపుతుంది. నిజానికి ఈ ద్వీపం ఇతర పర్యాటక ప్రదేశాల కన్నా భిన్నమైనది. ఇక్కడ కేవలం ఒక స్థలాన్ని బుక్ చేసుకొని సందర్శించడం కుదరదు. ఈ ద్వీపంలో పర్యటించాలనుకునే మహిళలు తప్పనిసరిగా అప్లై చేసుకోవాలి, ఎంపికైన తర్వాత మాత్రమే వారు ఇక్కడ బస చేయగలరు. ఈ కారణంగా ఈ ప్రాంతం ప్రపంచంలోనే అత్యంత విశిష్టమైన ప్రయాణ అనుభవాలలో ఒకటిగా నిలుస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రతి విడిదిలో ఒకేసారి కేవలం 10 మంది మహిళలకు మాత్రమే వసతి కల్పిస్తారు.

## చైనాలో ల్యాండైన ట్రంప్.. అగ్ర దేశాల భేటీపై ప్రపంచ దృష్టి

**వుదయం డెస్క్,మే14:**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాలో ల్యాండ్ అయ్యారు. 9 ఏళ్ల తర్వాత ఒక యూఎస్ ప్రెసిడెంట్ చైనా టూర్‌కు వెళ్లడం ఇదే తొలిసారి. చైనా అధ్యక్షుడు షి జిన్ పింగ్, ట్రంప్ భేటీపై ప్రపంచ దేశాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. ఇరాన్ యుద్ధ ఉద్రిక్తలు, హోర్ముజ్ జలసంధి సంక్షోభం, అంతర్జాతీయ చమురు సంక్షోభం కొనసాగుతున్న సమయంలో ఈ పర్యటన జరుగుతోంది.
బీజింగ్ చేరుకున్న యూఎస్ ప్రెసిడెంట్‌కు చైనా ప్రభుత్వం ఘన స్వాగతం పలికింది. చైనా ఉపాధ్యక్షుడు హాన్ జెంగ్‌తో పాటు అమెరికాచైనా ఉన్నతాధికారులు ఆయనను ఘనంగా స్వాగతించారు. గురువారం ఉదయం ట్రంప్‌కు జిన్ పింగ్ ఆతిథ్యం ఇవ్వనున్నారు. రెండు అగ్రదేశాల మధ్య వాణిజ్య సంబంధాలు, ప్రాంతీయ భద్రత, ఏఐ, ఇరాన్ యుద్ధం, హోర్ముజ్ సంక్షోభం గురించి చర్చలు జరిగే అవకాశం ఉంది.






# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ ఉమ్మడి జిల్లాల వార్తలు

## గోదావరి పుష్కరాలకు భద్రాచలం సర్వసన్నద్ధం కావాలి



**భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఘన ఏర్పాట్లు చేయాలి – మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**భద్రాచలం 14 మే 26 (వుదయం ప్రతినిధి**

భవిష్యత్తులో నిర్వహించబడనున్న గోదావరి పుష్కరాలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని భద్రాచలాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. దేశ విదేశాల నుండి లక్షలాదిమంది భక్తులు భద్రాచలానికి తరలివచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికలతో పుష్కరాల ఏర్పాట్లు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. గురువారం నాడు శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం వసతి గృహంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోదేం వీరయ్య, ఐటీడీఏ పీవో బి.రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, సర్పంచ్ పూణెం కృష్ణతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గోదావరి పుష్కరాలు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాకుండా తెలంగాణ ప్రతిష్ఠను దేశ వ్యాప్తంగా చాటిచెప్పే మహోత్సవమని అన్నారు. భక్తులు ముందుగా పవిత్ర గోదావరిలో స్నానమాచరించి అనంతరం శ్రీ సీతారామచంద్రస్వామి దర్శనం చేసుకుంటారని, అందుకనుగుణంగా ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.భద్రాచలం పట్టణం,

ప్రధాన వీధులు, ఘాట్‌లు, వార్డులు, దేవస్థానం పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. శానిటేషన్ అంశాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని, తడి చెత్త - పొడి చెత్త వేరు చేసి సేకరణ నిర్వహించాలని, డంపింగ్ యార్డ్‌లలో చెత్త నిర్వహణతో పాటు ఎరువుల తయారీ, బయోగ్యాస్ ఉత్పత్తి వంటి వినూత్న కార్యక్రమాలను అమలు చేయాలని సూచించారు ఇప్పటి నుంచే పనులు ప్రారంభించి పుష్కరాల నాటికి అన్ని అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయాలని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అన్నారు. గోదావరి పుష్కరాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలవాలని మంత్రి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదర్ రావు, ఆర్ అండ్ బి సి నాగేశ్వరరావు, వ్యవసాయ అధికారి నవీన్ కుమార్, ఇరిగేషన్ డి.ఈ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ ధన్యాల వెంకటేశ్వర్లు, జిపి ఈఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక మొబైల్ మ్యూజియాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**హనుమకొండ, మే 14 (వుదయం జిల్లా ప్రతినిధి) :**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పర్యాటక మొబైల్ మ్యూజియాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ గురువారం ప్రారంభించారు.హనుమకొండ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ మొబైల్ మ్యూజియం మూడు రోజుల పాటు ప్రజలకు అందుబాటులో ఉండనున్నట్లు అధికారులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు సంబంధించిన ఛాయాచిత్రాలు, ప్రత్యేక ప్రదర్శనలు ఈ మ్యూజియంలో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. పర్యాటక ప్రాంతాల విశేషాలు, సందర్శనకు సంబంధించిన సమాచారం, పర్యాటకులకు అవసరమైన బ్రోచర్లు, సమాచార పుస్తకాలను కూడా మ్యూజియంలో అందుబాటులో ఉంచారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, పర్యాటక రంగాన్ని మరింతగా ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ మొబైల్ మ్యూజియాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరీ అధికారి ఎ. శ్రీనివాస్ కుమార్, ఎన్ఐసీ అధికారి శ్రీధర్, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం.డి. అయూబ్ అలీ, టీజీవో అధ్యక్షుడు జగన్ మోహన్, రాజేష్, ప్రవీణ్ కుమార్, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, సందర్శకులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు
### – జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ, మే 14(వుదయం ప్రతినిధి) :**

జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, ఇందులో ఎలాంటి జాప్యం జరిగినా సహించేది లేదని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను హెచ్చరించారు. గురువారం రోజున ఆయన రఘునాథపల్లి (ఖిలా షాపురం, ఎర్రగట్టు తండా, మేకల గట్టు), నర్మెట్ట (వెల్దండ), జనగామ (వెంకిర్యాల) మండలాల్లోని కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కీలక ఆదేశాలు జారీ చేశారు.క్షేత్రస్థాయి పర్యవేక్షణ, సివిల్ సప్లైస్, సహకార, వ్యవసాయ, రవాణా శాఖల అధికారులు ప్రతిరోజూ కనీసం 10 కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించాలి. రవాణాకు ప్రాధాన్యత ప్రతి సెంటర్‌కు ఒక ట్రక్కును కేటాయించామని, తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. మిల్లుల వద్ద అన్‌లోడింగ్ వేగంగా జరిగేలా చూసేందుకు కేంద్రం నుండి ఒక ప్రతినిధిని లారీతో పంపాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు (ఆన్లైన్) లో నమోదు చేయాలని, ఏపీఎంలు, సీసీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. సౌకర్యాల పరిశీలన: కేంద్రాల్లో తేమ శాతం, గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, హమాలీల లభ్యతపై ఆరా తీశారు. తేమ శాతం నిబంధనల ప్రకారం ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు పూర్తయ్యే వరకు అధికారులు క్షేత్రస్థాయిలోనే అందుబాటులో ఉండాలని, రైతులకు ఎలాంటిఇబ్బందులుకలగకుండా చూడాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు.

## భూ సమస్యల పరిష్కారానికి సమగ్ర సర్వే నిర్వహించాలి



**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

**భూపాలపల్లి మే 14(వుదయం విలేకరి)**

భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బల్క్ ల్యాండ్ సమస్యల పరిష్కారానికి సమగ్ర సర్వే నిర్వహించి త్వరితగతిన నివేదికలు సమర్పించాలని అధికారులకు సూచించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి రెవెన్యూ, సర్వే, అటవీ తదితర శాఖల అధికారులతో బల్క్ ల్యాండ్ సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా భూమిని సాగు చేసుకుంటున్న అర్హులైన రైతులకు పట్టాలు మంజూరు చేసే అవకాశం ఉందని స్పష్టం చేశారు. అర్హులకు పట్టాలు అందించడం ద్వారా వారికి భూ హక్కులు లభించి, సామాజిక మరియు ఆర్థిక భద్రత పెరుగుతుందని తెలిపారు ఇందుకోసం సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, భూములపై సమగ్ర సర్వే చేపట్టి, అర్హుల వివరాలను ఖచ్చితంగా గుర్తించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ పారదర్శకంగా సర్వే ప్రక్రియను పూర్తి చేసి, అర్హులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టంచేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఆర్వో వసంత కుమారి, ఆర్డిఓ హరికృష్ణ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, డిఎఫ్ఓ అప్పలకొండ, భూపాల

## ప్రతి గింజ ను మద్దతు ధరతో కొనుగోలు చేస్తాం

**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**ధాన్యం కొనుగోళ్ల కోసం ప్రభుత్వం 22 వేల కోట్లు**

**ఖమ్మం వుదయం బ్యూరో**

**పాలేరు, మే-14**



రైతులు పండించిన ప్రతి గింజ ధాన్యాన్ని కనీస మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సెర్ప్ ద్వారా శ్రీ లక్ష్మి గ్రామ సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో రైతుల నుంచి ధాన్యం సేకరణ, తూకం, నాణ్యత ప్రమాణాలు, నిల్వ ఏర్పాట్లు తదితర అంశాలను మంత్రులు పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వేగవంతంగా ధాన్యం కొనుగోళ్లు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ల విషయంలో పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులు పండించిన చివరి గింజ వరకూ మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు.ధాన్యం కొనుగోళ్ల కోసం ప్రభుత్వం 22 వేల కోట్లతో ఈ సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 82 నుంచి 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు.ప్రస్తుతం హమాలీలు, లారీ వాహనాల కొరత వంటి సమస్యలు ఉన్నాయని మంత్రి తెలిపారు. సాధారణంగా బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుంచి హమాలీలు వస్తారని, ఇటీవల పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు, బీహార్‌లో వ్యవసాయ సీజన్ పొడిగింపు కారణంగా హమాలీల కొరత తీవ్రంగా ఉందన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం ఆ సమస్య పరిష్కారానికి అత్యవసర చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. రవాణా సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని మంత్రి తెలిపారు. వచ్చే 15 రోజుల పాటు లారీలు, డీసీఎంలను ఇతర అవసరాలకు కాకుండా ధాన్యం రవాణాకే వినియోగించా లని నిర్ణయించామని చెప్పారు. ధాన్యం రవాణాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మంత్రులు జిల్లాల వారీగా పర్యటిస్తూ కొనుగోళ్ల ప్రక్రియను సమీక్షిస్తున్నారని, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, డిఆర్డిఓ శ్రీరామ్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీం, ఇంచార్జీ డిఎం సివిల్ సప్లై సునీల్ రెడ్డి, డిసిఓ గంగాధర్, సెంటర్ ఇంచార్జీ రేణుక, ఏఈఓ, సంబంధిత అధికారులు, రైతులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలనుచేర్పించాలి
### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ జిల్లా (వుదయం ప్రతినిధి) మే 14.**

వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం మల్లంపల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా హాజరై గ్రామంలో నిర్వహించిన బడిబాట ర్యాలీ, ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని తెలిపారు. విద్యార్థులకు సమతుల పౌష్టికాహారం, అవసరమైన మౌలిక వసతులు, అర్హత కలిగిన ఉపాధ్యాయుల ద్వారా ఉత్తమ బోధన అందుతున్నందున ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. మల్లంపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదివిన విద్యార్థిని కావ్యశ్రీ ఎస్సెస్సీ పరీక్షల్లో 566 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానం, జడ్పీ పాఠశాలల విభాగంలో జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించడం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను ప్రోత్సహించారు. పలువురు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు సుముఖత వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి ఆర్జేడి సత్యనారాయణ రెడ్డి, డివో రంగయ్య నాయుడు, దుగ్గొండి తాసిల్దార్ సమ్మక్క, ఎంపీడీవో, సి ఎం ఓ డాక్టర్ కే శ్రీనివాస్, ఎంఈఓ వెంకటేశ్వర్లు జడ్పిహెచ్ఎస్ మల్లంపల్లి ప్రధానోపాధ్యాయురాలు అజ్మీర భార్గవి సంబంధిత అధికారులు గ్రామ ప్రజలు పిల్లలు పాల్గొన్నారు.

## వరి ధాన్యం, మక్క జొన్న కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణ, రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ
### జిల్లా కలెక్టర్ స్నేహ

**శబరిష్, జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.**

**మహబూబాబాద్ జిల్లా మే 14**

**వూదయం జిల్లా ప్రతినిధి**



మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లకు మక్కజొన్న, ధాన్యం కొనుగోళ్ల నిర్వహణలో ప్రత్యేక అధికారులుగా నియమించి బాధ్యతలు అప్పగింత.

క్షేత్రస్థాయిలో ఆకస్మిక పర్యటనలు నిర్వహిస్తూ రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు,అదనపు హమాలీల నియామకం, అదనపు వాహనాలు ట్రాక్టర్స్, డీసీఎం, ఇతర వాహన సదుపాయాల ద్వారా ధాన్యాన్ని తరలింపు, నిత్యం అదనపు కలెక్టర్ రెవెన్యూ, ప్రత్యేక సమీక్ష, పౌరసరఫరాలు, రెవెన్యూ పోలీస్ శాఖల సమన్వయంతో పర్యవేక్షణ, వరి, మక్క జొన్న కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, నెల్లికుదురు మండలం ఆలేరు గ్రామంలోని మణికంఠ రైస్ టెండర్స్ (రైస్ మిల్లును) మునిగలవీడు, నెల్లికుదురు గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, జిల్లా ఎస్పీ శబరిష్ తో కలిసి గురువారం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ, లోడింగ్, లిఫ్టింగ్ తదితర పనుల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.లోడింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, అందుకు అవసరమైన లారీలు, హమాలీలను తగిన సంఖ్యలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా కాంటా వేసి మిల్లులకు తరలించే చర్యలు చేపట్టాలన్నారు. .లారీలోడింగ్ పనులను దగ్గరుండి పరిశీలించారు. మిగిలి ఉన్న మొక్కజొన్నను వెంటనే సేకరించేలా తగిన సంఖ్యలో హమాలీలను ఏర్పాటు చేయాలని, అలాగే సేకరించిన ధాన్యాన్ని కేటాయించిన గోదాములకు తరలించేందుకు అవసరమైన వాహనాలను అందుబాటులో ఉంచాలని జిల్లా రవాణా శాఖ అధికారి, డిఎం మార్క్ఫెడ్, సివిల్ సప్లై, సహకార శాఖ, అన్ని విభాగాల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ట్యాబ్ ఎంట్రీలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రాబోయే వర్షాలను దృష్టిలో ఉంచుకుని వరి, మొక్కజొన్న నిల్వలో ఎటువంటి నష్టం జరగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యాన్ని భద్రపరిచేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారుఈపర్యటనలో మండల ప్రత్యేక అధికారి జి.మరియన్న, డిసిఓ వెంకటేశ్వర్లు డిసిఎస్ఓ, రమేష్‌డి ఎం సి ఎస్, నరసింహారావు ఎం ఎస్ ఓ, , తహసీల్దార్, ఎం ఏ ఓ ఎం ఈ ఓలు, పి

## రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం



**రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం**

**మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి**

**నల్గొండ, మే 14(వుదయం):**

రైతు పక్షపాతి ప్రభుత్వంగా రబీ సీజన్‌లో రైతులు పండించిన చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం నల్గొండ జిల్లా కనగల్ మండలం చెట్ల చెన్నారం గ్రామంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా ఇన్‌చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్న అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. దేశంలో వరి ఉత్పత్తిలో తెలంగాణ మొదటి స్థానంలో నిలిచిందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ రబీలో 65 లక్షల ఎకరాల్లో 140 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండిందని, అందులో 80 నుంచి 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం రూ.22 వేల కోట్లను ప్రభుత్వం వెచ్చిస్తోందని చెప్పారు. నల్గొండ జిల్లాలో 5.46 లక్షల ఎకరాల్లో 14.65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందని, ఇప్పటివరకు 7.24 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 456 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, 53,611 మంది రైతులకు రూ.692 కోట్లు చెల్లించామని పేర్కొన్నారు. త్వరలో మరో రూ.400 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు చెప్పారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని సేకరిస్తోందన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ గతంతో పోలిస్తే ఈసారి జిల్లాలో అధిక దిగుబడి నమోదైందని, రానున్న పది రోజుల్లో ధాన్యం కొనుగోలు పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్, అదనపు కలెక్టర్లు జె. శ్రీనివాస్, వై. అశోక్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనగణన ప్రక్రియలో భాగస్వాములు కావాలి



**– జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**జనగామ, మే 14 (వుదయం ప్రతినిధి) :**

జనగణన 2027లో భాగంగా సమగ్ర, ఖచ్చితమైన గణాంకాల రూపకల్పనలో జనగణన కీలకమని, జనాభా గణన, గృహ బాబితా కార్యక్రమానికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. గురువారం రోజున నర్మెట్ట లో క్షేత్ర స్థాయిలో కలెక్టర్ పర్యటించి, హౌస్ లిస్టింగ్ (ఇంటింటి సర్వే) ప్రక్రియను కలెక్టర్ స్వయం గా పర్యవేక్షించారు.

ఎన్యుమరేటర్లకు ప్రజలు ఖచ్చితమైన వివరాలను అందించాలని సూచించారు. సేకరించిన వివరాలన్నీ గోప్యంగా ఉంటాయాని..ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. అనుభవజ్ఞులైన సిబ్బందిని జనగణన సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లుగా నియమించి వారికి అవసరమైన శిక్షణ అందించడం జరిగిందన్నారు జనగణన ప్రక్రియ చాలా ముఖ్యమైనదని, జనగణనలో భాగస్వామ్యులు అయ్యే బాధ్యత ప్రతీ ఒక్కరికీ ఉందన్నారు

ఈ నెల 11 నుండి జూన్ 9 వరకు జరిగే ఇండ్ల గణన సర్వేను పారదర్శకంగా, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఎన్యూమరేటర్లకు కలెక్టర్ తెలిపారు

## గిరిజన విద్యార్థుల విద్యా ప్రగతికి ప్రభుత్వం కృషి

**పారదర్శక లాటరీ ద్వారా బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశాలు**

**ఐటీడీఏ పీవో బి. రాహుల్**



**భద్రాచలం, 14 మే ( వుదయం ప్రతినిధి**

గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులు కూడా పట్టణ ప్రాంతాల విద్యార్థులతో సమానంగా పోటీ పడే స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ద్వారా అనేక విద్యా సంస్కరణలు అమలు చేస్తోందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. పేదరికం కారణంగా విద్యకు దూరమవుతున్న గిరిజన బాలబాలికలకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా వసతి, భోజనం, ఆధునిక తరగతి గదులు, డిజిటల్ విద్య, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, క్రీడా సౌకర్యాలు, పోటీ పరీక్షల కోచింగ్ వంటి అనేక అవకాశాలు కల్పిస్తూ గిరిజన విద్యార్థుల భవిష్యత్తును బలోపేతం చేస్తోందన్నారు.గురువారం భద్రాచలం ఐటీడీఏ సమావేశ మందిరం మరియు పీఎంఆర్‌సీ సమావేశ మందిరంలో భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం జిల్లాల్లోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశాల కోసం

లక్కీ డ్రా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, కమిటీ సభ్యులు, అధికారులు, సిబ్బంది సమక్షంలో పూర్తి పారదర్శకతతో లాటరీ ప్రక్రియ నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన బాలబాలికల నుండి 3వ, 5వ, 8వ తరగతుల ప్రవేశాల కోసం మొత్తం 621 దరఖాస్తులు అందాయని తెలిపారు. ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి అర్హులైన విద్యార్థుల జాబితాను సిద్ధం చేసి, అందరి సమక్షంలో లక్కీ డ్రా నిర్వహించామని వివరించారు. ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా పూర్తి పారదర్శకంగా ఎంపికలు చేపట్టామని స్పష్టం చేశారు.మూడవ తరగతిలో మొత్తం 78 సీట్లకు గాను లంబాడా తెగ బాలికలకు 08 సీట్లు, జనరల్ కేటగిరీలో బాలురు, బాలికలకు 15 సీట్లు, కోయ తెగ బాలికలకు 15 సీట్లు, జనరల్ కేటగిరీలో 31 సీట్లు, పీవీటీజీ తెగ బాలికలకు 02 సీట్లు, జనరల్‌లో 03 సీట్లు, ఇతరులకు బాలికలకు 01 మరియు జనరల్‌లో 03 సీట్లు కేటాయించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అశోక్, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ భవాని, సీఓఈ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, ఏసీఎంఓలు రమేష్, రాములు, ఏటీడీవో సత్యవతి, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయ సిబ్బంది రామకృష్ణారెడ్డి, పాషా, రంగయ్య, ప్రసాద్, శ్రీధర్, మణికుమార్, సురేష్, భద్రం తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై లక్కీ డ్రా ప్రక్రియను పరిశీలించారు.

## ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిష్కరిస్తాం



**రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క.**

**ములుగు, మే 14(వుదయం ప్రతినిధి) :**

ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చిన ప్రతి సమస్య దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తామని, గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించడానికి స్థానిక గ్రామాలకే జిల్లా యంత్రాంగం కదిలి వస్తుందని, ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని, కన్నాయి గూడెం మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో 10 గ్రామాల ప్రజలు తమ సమస్యలపై దరఖాస్తులు సమర్పించారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో తుపాకులగూడెం, లక్ష్మీపురం, రాజన్నపేట గ్రామాల ప్రజల నుంచి, ముప్పనపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో ముప్పనపల్లి, బుట్టాయిగూడెం, ఐలాపురం, చింతగూడెం, సర్వాయి, కంతనపల్లి, ఏటూరు గ్రామాల ప్రజల నుంచి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఐటిడిఏ పిఓ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. , ఈ సందర్భాల్లో మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజల సమస్యలను వారి చెంతనే పరిష్కరించాలనే లక్ష్యంతో కన్నాయిగూడెం మండలంలో రెండు ప్రధాన కేంద్రాల్లో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ముప్పనపల్లి, దేవాదుల లక్ష్మీపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఈ కార్యక్రమంలో ఏఎస్ పి మనన్, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి.,సంపత్ రావు, గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తహసిల్దార్, యంపిడిఓ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కరీంనగర్ | ఆదిలాబాద్ | నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల వార్తలు

## పీఎంజే జ్యువెలరీ కేసులో ముగ్గురు అంతర్రాష్ట్ర నిందితుల అరెస్టు

**నిందితుల నుంచి పిస్టల్స్, వెహికల్స్, భారీగా ఆభరణాలు సీజ్బిహార్, బెంగాల్లో నిందితులను అదుపులోకి తీసుకున్న కరీంనగర్ పోలీసులుబీహార్‌కు చెందిన ది గోల్డెన్ థీఫ్ సుబోద్ సింగ్ ఈ చోరీకి మాస్టర్ మైండ్‌గా గుర్తించిన పోలీసులు**




**కరీంనగర్ మే 14 (ఉదయం ప్రతినిధి) :**

కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పీఎంజే జ్యువెలరీ షాపులో జరిగిన దొంగతనం కేసులో కరీంనగర్ పోలీసులు తేది 13052026 రోజున సాయంత్రం వెలిచాల ఎక్స్ రోడ్ వద్ద ప్రధాన నిందితుడు అయిన రఘునాథ్ కర్మాకర్@ జాగీర సింగ్ ను అరెస్ట్ చేశారు. మరో ఇద్దరు నిందితులు అయిన రవీష్ కుమార్ @ ప్రద్యుమన్ మరియు మెహతాబ్ ఖాన్ లను బీహార్ మరియు పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అదుపులోకి తీసుకొని ట్రాన్సిట్ వారెంట్ పై కరీంనగర్ తీసుకువచ్చారు. ప్రధాన నిందితుడు అయిన రఘునాథ్ కర్మాకర్ విచారణలో బీహార్ మరియు బెంగాల్ కేంద్రంగా పనిచేస్తున్న అంతర్రాష్ట్ర దోపిడీ ముఠా గురించి కీలక సమాచారం బయటపడింది ఈ ముఠా బీహార్, పశ్చిమ బెంగాల్ ,జార్ఖండ్ తెలంగాణ, మహారాష్ట్రలో జువెలరీ షాపులు మరియు బ్యాంకులను లక్ష్యంగా చేసుకుని దోపిడీలు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. రఘునాథ్ కర్మాకర్,రవీష్‌కుమార్, అభయ్, సూర్య మణి కుమార్ వీరందరూ కూడా ప్రణాళిక ప్రకారం దొంగతనానికి రెండు నెలల ముందు తెలంగాణకు వచ్చారు. మీరు తెలంగాణలోకి ప్రవేశించే ముందు మీరు జార్ఖండ్ పశ్చిమ బెంగాల్ సరిహద్దులు మేతాబ్ కాను వద్ద ఒక్కో సిమ్ కార్డును పది వేల చొప్పున కొనుగోలు చేశారు. అనంతరం వీరు ఖమ్మం సిద్దిపేట పెద్దపల్లి కరీంనగర్ ప్రాంతాల్లో తిరుగుతూ జువెలరీ షాప్ ను బ్యాంకులపై రెక్కీ నిర్వహించారు చివరకు కరీంనగర్ లోని పిఎన్జి జువెలరీ షాప్ ను లక్ష్యంగా ఎంచుకొని పెద్దపెల్లిలోని ఒక లాడ్జిలో బస చేశారు.మే నెల ఒకటవ తేదీన లక్ష్మి గెస్ట్ హౌస్ కు నకిలీ ఆధార్ కార్డులతో రూమ్ తీసుకుని దోపిడీకి పథకం రచించారు.ఈ ఆపరేషన్ ప్రస్తుతం బీహార్ జైలు లో ఉన్న అంతరాష్ట్ర గ్యాంగ్ హ్యాండ్లర్ మరియు ది గోల్డెన్ థీఫ్ గా పేరొందిన సుభోద్ సింగ్ ప్రణాళిక బద్ధంగా నిర్వహించాడు. సుభోద్ సింగ్ అనుచరుల సమాచారంతో రఘునాథ్ కర్మాకర్ మంచిర్యాలకు వెళ్లి రైలులో చంద్రాపూర్ సమీపానికి చేరుకున్నాడు. అక్కడ ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు మే రెండవ తేదీన గడ్ చందూరు పరిసరాల్లో ఆరు పిస్టల్ మరియు మ్యాగ్జన్స్ అందజేశారు. అనంతరం రఘునాథ్ కర్మాకర్ ఆయుధాలతో ధర్మపురి చేరుకున్నాడు. 03 052026 తేదిన ఉదయం ధర్మపురి లో ఉన్న లాడ్జి ఖాళీ చేసి రెండు బైకులపై బయలుదేరారు. మార్గమధ్యలో బ్యాగులను కొండ ప్రాంతంలో దాచిపెట్టి అక్కడే నెంబర్ ప్లేట్లు మార్చి ,వెలిచాల ఎక్స్ రోడ్డు వద్దకు చేరుకుని అక్కడ టిఫిన్ చేసి దోపిడీ ప్రణాళికను మరోసారి చర్చించారు.ఉదయం పది గంటల యాభై నిమిషాలకు పీఎంజే జ్యువలరీ షాప్ కు పథకం ప్రకారం చేరుకున్నారు. ప్రణాళిక ప్రకారం రాదే @అజయ్ కస్టమర్ లా షాప్ లోకి వెళ్లి పరిస్థితి గమనించాడు. రాత్రి మెసేజ్ ఇచ్చిన తర్వాత మిగతా నలుగురు లోపలికి ప్రవేశించి సిబ్బందిని ఆయుధాలతో బెదిరించారు. సిబ్బంది ప్రతిఘటించడంతో నిందితులు వారి వద్ద ఉన్న ఆయుధాలతో స్టాఫ్ పై కాల్పులు జరిపారు. నిందితులు షాప్ నుండి పారిపోతూ వారు షాపులో దోచుకున్న ఒక ఆభరణాల బ్యాగ్‌ను తీసుకుని పారిపోయారు. ఆందోళనలో మరో బ్యాగ్‌ను షాప్‌లోనే వదిలివేశారు. ముందుగా నిర్ణయించిన మార్గంలో ధర్మపురికి చేరుకున్నారు.సనోజ్, రాధే @ అభయ్, ప్రద్యుమన్ గోదావరి నది ఒడ్డున పల్సర్ బైక్‌ను వదిలి నడుచుకుంటూ నది దాటి మంచిర్యాల నుంచి రైలులో పరారయ్యారు.మరోవైపు రఘునాథ్ కర్మాకర్ @ జగీరా సింగ్ మరియు మిశ్రా ఆభరణాల బ్యాగ్‌తో అపాచీ బైక్‌పై గుండాల అడవి ప్రాంతానికి వెళ్లారు. అక్కడ తెలుపు రంగు క్రెటా కారులో వచ్చిన వ్యక్తులకు బ్యాగ్ మరియు బైక్ అప్పగించి సమీప రైల్వే స్టేషన్ ద్వారా బీహార్‌కు పారిపోయారు. సాంకేతిక నిఘా ఆధారంగా ప్రత్యేక దర్యాప్తు బృందాలు ఇప్పటివరకు 13 మంది నిందితులను గుర్తించాయి. ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి మొబైల్ ఫోన్లు, నకిలీ ఆధార్ కార్డులు, రూ.51,000 ల నగదు స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురిని కోర్టులో హాజరు రిమాండ్ కు పంపించడం జరుగుతుంది. మిగిలిన నిందితులు మరియు దోచుకెళ్లిన ఆభరణాల కోసం ఐదు ప్రత్యేక పోలీస్ బృందాలు గాలిస్తున్నాయి. కరీంనగర్ పోలీసులు బ్యాంకులు, జ్యువెలరీ షాపులు, లాడ్జ్‌లు, గెస్ట్ హౌస్ యజమానులకు నాణ్యమైన సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని నిరంతరం పర్యవేక్షించాలి.ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులను నియమించి అప్రమత్తంగా ఉంచాలి. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి.లాడ్జ్‌లు, గెస్ట్ హౌస్‌లు సరైన ఐడీ ధృవీకరణ తర్వాత మాత్రమే గదులు ఇవ్వాలి. నగదు, బంగారం రవాణా సమయంలో భద్రతా నియమాలుపాటించాలి.ఎమర్జెన్సీ అలారం వ్యవస్థలు, పానిక్ బటన్లు ఏర్పాటు చేయాలి. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేలా సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. కరీంనగర్ పోలీసులు శాస్త్రీయ ఆధారాలు, సీసీటీవీ ఫుటేజ్, సాంకేతిక విశ్లేషణ మరియు అంతర్రాష్ట్ర సమన్వయంతో దర్యాప్తు కొనసాగుతోందని, మిగిలిన నిందితులను త్వరలోనే అరెస్ట్ చేస్తామని తెలిపారు.

## ధాన్యం లిఫ్టింగ్‌లో జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలి

### అదనపు లారీలు ఏర్పాటు చేసి కొనుగోళ్లు వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, మే 14 (ఉదయం కరస్పాండెంట్ న్యూస్)**



జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు, లిఫ్టింగ్ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా రైతులకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పెద్దపల్లి మండలం రంగాపూర్‌లోని ఐజి గోదాములు, మంథని మండలం పుట్టపాక గ్రామంలోని ఐకెపి కొనుగోలు కేంద్రం, మంథని మార్కెట్ యార్డును సందర్శించి ధాన్యం కొనుగోళ్లు,నిల్వలు,లిఫ్టింగ్ పరిస్థితులను పరిశీలించారు. మంథని మార్కెట్ యార్డులో కలెక్టర్ మాట్లాడుతూ.. నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎక్కువకాలం కేంద్రాల వద్ద నిల్వ ఉంచకుండా వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో పెండింగ్ నిల్వలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం రోజుకు సుమారు 70 లారీలు మాత్రమే అందుబాటులో ఉన్నాయని, అదనంగా మరో 30 నుంచి 40 లారీలను వెంటనే ఏర్పాటు చేయాలని ఆర్టీఓ శాఖ, రవాణా ఏజెన్సీలకు సూచించారు. డీసీఎం వాహనాలను కూడా ధాన్యం రవాణాకు వినియోగించాలని తెలిపారు. అవసరమైతే కొద్ది రోజుల పాటు ఇసుక రవాణా చేస్తున్న వాహనాలను ధాన్యం రవాణాకు మళ్లించాలని ఆదేశించారు.కొనుగోలు కేంద్రాలకు సమీపంలో ఉన్న రైస్ మిల్లులకు ట్రాక్టర్ల ద్వారా కూడా ధాన్యం తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు, రవాణా, లిఫ్టింగ్ ప్రక్రియలను సమన్వయంతో నిర్వహించాలని తెలిపారు.అనంతరం మంథని మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు దొంతులవాడలో కొనసాగుతున్న సెన్సెస్ (జనాభా లెక్కల) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. తరువాత మంథని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని వివిధ శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు, పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, వివిధ పనులకు సంబంధించిన టెండర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని పలు రైస్ మిల్లులను వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక పరిశీలన

**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**

**కోరుట్ల మే 14 (ఉదయం ప్రతినిధి)**



జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ నిల్వలు మిల్లింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలనే ఉద్దేశ్యంతో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ గురువారం మల్లాపూర్ మండలం రాఘవపేట ముత్యం పేట గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు అలాగే మొగిలి పేట గ్రామం లోని ఏ ఆర్ ఎస్ రైస్ మిల్ ముత్యం పేట రాఘవ పేట గ్రామం లోని పూజ ఇండస్ట్రీయల్ రైస్ మిల్లు విష్ణు ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను ఆకస్మికంగా పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు ధాన్యం తూకం నిల్వ రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు అదేవిధంగా రాష్ట్రంలో జిల్లాలో అకాల వర్షాలు ఉన్నందున వారి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు గన్ని సంచులు టార్ఫులిన్ లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలన్నారు అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు అవసరం మేరకు అందుబాటులో ఉంచుకొని పాడీని ప్రొటెక్ట్ చేయాలన్నారు కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు వస్తున్న వరి ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా అన్‌లోడ్ చేసిన వెంటనే లారీలను త్వరితగతిన పంపించాలని మిల్లర్లను ఆదేశించారు రైతులు రవాణాదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం దిగుమతి నిల్వ మిల్లింగ్ ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు మిల్లుల్లో ధాన్యం నిల్వలు తేమ శాతం మిల్లింగ్ సామర్థ్యం తదితర అంశాలను పరిశీలించి ప్రభుత్వ నిబంధనల మేరకు పనులు సక్రమంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు మిల్లర్లు హమాలీలను అందుబాటులో ఉంచుకొని వచ్చిన ధాన్యాన్ని దింపుకోవాలని అలాగే మిల్లర్లు ట్రాన్స్పోర్టర్లు అధికారులు సమన్వయం చేసుకొని కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఈ పరిశీలనలో ఆర్డీవో నరసింహ రావు సివిల్ సప్లైస్ డిఎం జితేంద్ర ప్రసాద్ తహసీల్దార్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం తనిఖీ చేసిన కలెక్టర్ గిడ్డంగుల వద్ద ఆన్ లోడింగ్ ప్రక్రియ పరిశీలన

**నిజామాబాద్, ఉదయం,మే 14 :**

మోపాల్ మండలం శ్రీరాంనగర్ తండాలో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం తనిఖీ చేశారు. నిజామాబాద్ రూరల్ మండలం శ్రీనగర్ శివారులోని గోడౌన్ ను సైతం కలెక్టర్ సందర్శించారు. ముందుగా కొనుగోలు కేంద్రంను తనిఖీ చేసి, రైతులకు అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. మొక్కజొన్న పంట నాణ్యత, తేమ శాతంను స్వయంగా పరిశీలించిన కలెక్టర్, ఎలక్ట్రానిక్ వేయింగ్ మెషీన్ ద్వారా తూకం సరిగా చేస్తున్నారా లేదా అన్నది గమనించారు. రైతులు పంట ఉత్పత్తులు కేంద్రానికి తెచ్చిన వెంటనే నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉంటే వెంటనే తూకం వేయించాలన్నారు. సేకరించిన పంటను వెంట వెంటనే గోడౌన్లకు తరలించాలని ఆదేశించారు. అకాల వర్షాలు కురిస్తే ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉన్నందున త్వరితగతిన మొక్కజొన్న నిల్వలను గోడౌన్లకు తరలించి జాగ్రత్తగా భద్రపరచాలని ఆదేశించారు. అవసరమైన సంఖ్యలో హమాలీలను సమకూర్చుకుని, మొక్కజొన్న రవాణాలో జాప్యానికి తావులేకుండా సరిపడా లారీలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. రైతులకు నిర్దిష్ట గడువు లోపు బిల్లుల చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం శ్రీనగర్ లోని గోడౌన్ ను కలెక్టర్ సందర్శించారు. . కొనుగోలు కేంద్రాలలో నిల్వ ఉన్న స్టాక్‌ను త్వరితగతిన తరలించేందుకు తగినన్ని లారీలు, ఇతర రవాణా వాహనాలను వెంటనే ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. పూర్తి పారదర్శకంగా, వేగవంతంగా కొనుగోళ్లను పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు, సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ రేఖా నాయక్, ఎంపీడీఓ నరేష్, మార్క్ ఫెడ్ సిబ్బంది భాస్కర్ తదితరులు ఉన్నారు.



## మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు

- జిల్లాలో ఒకే రోజు 52 మందికి కోర్టు శిక్షలు
- 07 మందికి రెండు రోజుల జైలు శిక్ష,
- 03 మందికి ఒక రోజు జైలు శిక్ష,
- రూ.65,800 జరిమానా విధింపు
- మీ భద్రతే మా లక్ష్యం..
- మద్యం మత్తులో ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు
- రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయం
- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



**కామారెడ్డి, మే 14 (ఉదయం ప్రతినిధి):**

కామారెడ్డి జిల్లాలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడం, ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించడమే ప్రధాన లక్ష్యంగా జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ముమ్మరంగా నిర్వహిస్తోంది. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో చేపట్టిన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ వాహనదారులు పట్టుబడ్డారు. వీరిలో 52 మందిని పోలీసులు కోర్టులో హాజరుపరచగా, కోర్టు వారికి జరిమానాలు, జైలు శిక్షలు విధించింది. 07 మందికి రెండు రోజుల జైలు శిక్ష, 03 మందికి ఒక రోజు జైలు శిక్ష విధించగా, మిగిలిన వారికి కలిపి మొత్తం రూ.65,800 జరిమానా విధించడం జరిగింది. మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచడానికి ఇటువంటి బాధ్యతారాహిత్యపు పనులను అరికట్టడానికి పోలీస్ శాఖ ఈ కఠిన చర్యలు చేపడుతోందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనం నడపడం కేవలం చట్టవిరుద్ధమే కాకుండా, తోటి ప్రయాణికుల, పాదచారుల ప్రాణాలను సైతం ప్రమాదంలో పెట్టడమేనని తీవ్రంగా హెచ్చరించారు. క్షణికానందం కోసం మద్యం మత్తులో వాహనాలు నడిపి, నిండు జీవితాలను రోడ్డు ప్రమాదాల పాలు చేసుకోవద్దని ఆయన వాహనదారులకు సూచించారు. ఒక వ్యక్తి చేసే ఈ చిన్న పొరపాటు వల్ల ఎన్నో కుటుంబాలు తమ పెద్ద దిక్కును కోల్పోయి వీధిన పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

"మీ భద్రతే మా లక్ష్యం" అని పేర్కొన్న ఎస్పీ, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడిపి క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. బాధ్యతాయుతమైన ప్రయాణమే మీ కుటుంబ భవిష్యత్తుకు అసలైన భరోసా అని, ప్రజలందరూ పోలీసులకు సహకరించి రోడ్డు రవాణా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.

## అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు : జిల్లా ఎస్పీ నితిక పంత్

**ఆసిఫాబాద్ మే 14 ( ఉదయం ప్రతినిధి )**

ఆవులు, దూడల అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం, వ్యక్తిగత దాడులకు పాల్పడడం చట్టరీత్యా నేరమని జిల్లా ఎస్పీ నితిక పంత్ అన్నారు. పశువుల రవాణాకు సంబంధించిన నిబంధనలు, చట్టపరమైన అంశాలపై గో రక్షణ కమిటీ తో జిల్లా పోలీస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... గో రక్షకుల పేరుతో చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని దాడులు చేయడం, వాహనాలను ధ్వంసం చేయడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు ఉంటాయని అన్నారు. పశువుల అక్రమ రవాణాను గమనిస్తే, వెంటనే 8712670505, 8712670557 కు, స్థానిక పోలీసులకు, డయల్ 100 కు సమాచారం అందించి సహకరించాలన్నారు. ఇప్పటికే జిల్లా సరిహద్దులో 14 చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆవులు, దూడల అక్రమ రవాణా, అమ్మకం లేదా వధకు వ్యతిరేకంగా సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారని అన్నారు. చట్టపరమైన ప్రమాణాలకు అనుగుణంగా జంతువుల కదలికలను పర్యవేక్షించడానికి అధికారులు మూడు షిఫ్టులలో చెక్‌పాయింట్‌లను ఏర్పాటు చేశామని , ఏవైనా సమస్యలు ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని అన్నారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సతీష్ పాల్గొన్నారు.



## నూతన గోడౌన్ల నిర్మాణానికి కార్యాచరణ సిద్ధం చేయాలి

### ఎఫ్ సీఐ, ఎస్ డబ్ల్యూసీ, నాబార్డ్, పరిశ్రమల శాఖ, తహసీల్దార్లు ఇతర శాఖల అధికారులతో సమీక్ష

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**రాజన్న సిరిసిల్ల, మే -14 ( ఉదయం ప్రతినిధి )**




జిల్లాలో నూతన గోడౌన్ల నిర్మాణానికి కార్యాచరణ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్ సీఐ), స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ (ఎస్ డబ్ల్యూసీ), నాబార్డ్, పరిశ్రమల శాఖ, ఎల్ డి ఎం తహసీల్దార్లు, మార్క్ ఫెడ్, మార్కెటింగ్ శాఖ ఇతర శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఎఫ్ సీఐ, ఎస్ డబ్ల్యూసీ, మార్క్ ఫెడ్ తదితర శాఖల ఆధ్వర్యంలో పంట ఉత్పత్తుల నిల్వ కోసం గోడౌన్ల నిర్మాణానికి కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. స్థలాలు గుర్తించాలని, నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. త్వరితగతిన పనులు చేపట్టి అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. సమావేశంలో జిల్లా సహకార అధికారి రామకృష్ణ, మార్కెటింగ్ అధికారి ప్రకాశ్, మార్క్ ఫెడ్ అధికారి హబీబ్, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ నరసింహ, నాబార్డ్ డీడీఎం దిలీప్, పరిశ్రమల శాఖ అధికారి హనుమంతు, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున రావు, ఎస్ డబ్ల్యూసీ, ఎఫ్ సీ ఐ అధికారులు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, మే 14, ( ఉదయం ప్రతినిధి ):**



రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యంను కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులు, గోదాములకు తరలించడం జరుగుతుందని, ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండల కేంద్రంలో హాజీపూర్, లక్షెట్టిపేట మండలాల తహసిల్దార్లు పుష్పలత, దిలీప్ కుమార్ లతో కలిసి రాజరాజేశ్వర రైస్ మిల్ ను సందర్శించి ప్రక్రియ పరిశీలించిన అనంతరం గాయత్రి రైస్ మిల్ లో ఏర్పాటు చేసిన గోదామును కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి జిల్లాలో గుర్తించిన గోదాములలో నిల్వ చేసి కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని, కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చే వరి ధాన్యం తప్పనిసరిగా నిబంధనల ప్రకారం శుభ్రపరచి, నాణ్యత ప్రమాణాలు పాటించేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం దెబ్బతినకుండా గోదాములలో నిల్వ చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో లారీలు, హమాలీల కొరత, సమస్య లేకుండా ధాన్యం దిగుమతి త్వరగా పూర్తిచేసే విధంగా రైస్ మిల్లులు, లారీల యజమానులు, సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. అనంతరం లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం, గోదామును దండేపల్లి మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు, నిల్వ ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు, ధాన్యం తరలింపు ప్రక్రియలో ఎటువంటి అంతరాయాలు రాకుండా, హమాలి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు.

## జనగణన ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ : మే 14 (ఉదయం ప్రతినిధి):**

జనగణన ప్రక్రియను పకడ్బందీగా, ఎలాంటి తప్పులు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. గురువారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న జనగణన సర్వేను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు నమోదు చేస్తున్న సెన్సస్ నంబర్లు, వారు సిద్ధం చేసిన లేఅవుట్ మ్యాపులను కలెక్టర్ స్వయంగా కాలనీలో ఇంటికి వెళ్లి తనిఖీ చేశారు. జనగణన 2027 లో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రతి ఇంటిని సందర్శించి వివరాలను ఖచ్చితత్వంతో నమోదు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు.ఈ తనిఖీలో సంబంధిత సూపర్వైజర్ గణేష్, ఎన్యుమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో అసభ్యకర, కించపరిచే పోస్టులు పెడితే కఠిన చర్యలు

**జిల్లా ఎస్పీ నితిక పంత్ హెచ్చరిక**

**ఆసిఫాబాద్ మే 14 (ఉదయం ప్రతినిధి):**



సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, ఎక్స్ తదితర మాధ్యమాలలో వ్యక్తిగతంగా గాని, కుట్రపూరితంగా గాని ఉద్దేశపూర్వకంగా వ్యక్తులను, వర్గాలను లేదా సమాజాన్ని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం, అవమానకరమైన పోస్టులు, ఫోటోలు, వీడియోలు షేర్ చేయడం, స్టేటస్‌లలో పెట్టడం వంటి చర్యలు చట్టరీత్యా నేరమని జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్ తెలిపారు. కొంతమంది వ్యక్తులు సామాజిక మాధ్యమాలను దుర్వినియోగం చేస్తూ ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా, సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులు పెడుతున్నారని, ఇటువంటి చర్యల వల్ల శాంతి భద్రతలకు భంగం కలిగే అవకాశం ఉందని ఎస్పీ పేర్కొన్నారు. ముఖ్యంగా తప్పుడు ప్రచారాలు, అసత్య వార్తలు, మార్ఫింగ్ చేసిన ఫోటోలు, అసభ్యకర వీడియోలు, వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీసే కంటెంట్‌ను సోషల్ మీడియాలో ప్రచారం చేయడం తీవ్ర నేరంగా పరిగణించబడుతుందని తెలిపారు.సైబర్ నేరాలకు సంబంధించిన చట్టాల ప్రకారం నిందితులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో ఏదైనా పోస్టు చేయడానికి ముందు అది ఇతరులకు ఇబ్బంది కలిగిస్తుందా లేదా చట్ట విరుద్ధమా అనే విషయాన్ని తప్పనిసరిగా ఆలోచించాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, ఎలాంటి అసభ్యకర లేదా విద్వేషపూరిత పోస్టులు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్ సమాచారం అందించాలని ఎస్పీ కోరారు.

## నీట్ పరీక్ష రద్దుకు కేంద్రమే బాధ్యత వహించాలి

**జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్**

**కామారెడ్డి, మే 14 (ఉదయం ప్రతినిధి):**



నీట్ పరీక్ష రద్దుకు పూర్తిగా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. నీట్ (NEETUG) 2026 పరీక్ష ప్రశ్నపత్రం రాజస్తాన్ లో లీకేజీ నేపథ్యంలో పరీక్షను రద్దు చేయడం, తిరిగి నిర్వహించడం పూర్తిగా కేంద్ర ప్రభుత్వం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీల వైఫల్యమేనని ఆయన అన్నారు. అకాడమిక్ ఇయర్ దెబ్బతినకుండా కేంద్రం చొరవ చూపాలన్నారు. దేశవ్యాప్తంగా 23 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని, దీనికి కేంద్రమే బాధ్యత వహించాలన్నారు. ఏటా జరిగే పేపర్ లీకులు, అక్రమాలతో విద్యార్థుల భవిష్యత్తు, తల్లిదండ్రుల కష్టం వృధా అవుతుందన్నారు. నీట్ పరీక్ష నిర్వహణలో ఎన్ టీఏ బాధ్యతారహితంగా వ్యవహరించిందని, కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.

# మహబూబ్ నగర్ | మెదక్ ఉమ్మడి జిల్లాల వార్తలు

## సర్వర్ డౌన్‌తో రిజిస్ట్రేషన్లు నిలిచివేత – ప్రజల ఆందోళన



**రీ షెడ్యూల్ తో నరకయాతన.**

**సంగారెడ్డి వుదయం జిల్లా ప్రతి నిధి** కందిలోని జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో గురువారం సర్వర్ డౌన్ కారణంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయింది. ఉదయం కార్యాలయం ప్రారంభమైనప్పటి నుంచే సర్వర్ పని చేయకపోవడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మధ్యాహ్నం 3 గంటల వరకు కూడా సర్వర్ సమస్య పరిష్కారం కాకపోవడంతో మండుటెండలో ప్రజలు నరకయాతన అనుభవించారు.గురువారం ముందుగానే స్లాట్లు బుక్ చేసుకున్న కొనుగోలుదారులు, అమ్మకందారులు సాక్షులతో సహా కార్యాలయానికి చేరుకుని గంటల తరబడి వేచి చూశారు. కొందరు మధ్యాహ్నం వరకు ఎదురు చూసి నిరాశతో తిరిగి వెళ్లిపోగా, మరి కొందరు చెట్ల కింద వేచి చూస్తూ తీవ్ర అసహనానికి గురయ్యారు.సర్వర్ సమస్యపై స్పష్టమైన సమాచారం ఇవ్వడంలో అధికారులు,సిబ్బంది విఫలమయ్యారు. కొంతమంది వినియోగదారుల నుండి డబుల్ చలాన్లు కూడా వసూలు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మూడు నెలలుగా రిజిస్ట్రేషన్ కోసం తిరుగుతున్నప్పటికీ పనులు జరగకపోవడంతో బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

"రిజిస్ట్రేషన్ కాకపోతే మా పరిస్థితి దయనీయంగా మారుతుంది" అంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది మాత్రం సమస్య హెడ్ ఆఫీస్‌లో ఉందని చెప్పి తప్పించుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. జిల్లా రిజిస్ట్రార్‌ను సంప్రదించేందుకు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయని, ఫోన్ కాల్స్‌కు స్పందించడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఈ ఘటనతో కార్యాలయంలో కౌంటర్లు ఖాళీగా కనిపించగా, ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. సమస్యపై ఉన్నతాధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

**ఇతర రాష్ట్రాల ధాన్యం రాకుండా చెక్ పోస్ట్ ల వద్ద పటిష్ట చర్యలు అవసరం**

**యంగ్ ఇండియా పాఠశాల భవన నిర్మాణాన్ని వేగవంతం చేయాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**గద్వాల మే 14 (వుదయం ప్రతినిధి)** ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం కేటీ దొడ్డి మండల కేంద్రంతోపాటు కొండాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రానికి ముందుగా తీసుకొచ్చిన రైతుల ధాన్యానికి నిబంధనల ప్రకారం తేమ వస్తే వెంటనే తూకం చేసి మిల్లులకు తరలించాలన్నారు. ముందు వచ్చిన రైతులకు కాకుండా వెనుక వచ్చిన వారి ధాన్యం కొనుగోలు చేయడం సరికాదన్నారు. కొనుగోలు ప్రక్రియ పూర్తికాగానే ఓపిఎంఎస్ కాకుంటే రైతులకు సకాలంలో డబ్బులు అందక ఇబ్బందులు పడతారన్నారు. కేంద్రం నిర్వహకులు, సంబంధిత అధికారులు ఇష్టానుసారం వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్యాడి క్లీనర్స్ తో ధాన్యంను శుభ్రం చేయకుండా మిల్లులకు పంపిస్తే మిల్లర్లు అభ్యంతరాలు వ్యక్తం చేస్తారన్నారు. దొడ్డు, సన్నరకం ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. లారీలు, హమాలీల సమస్య ఈ కేంద్రాల వద్ద లేకపోవడంతో కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ధాన్యం కుప్పలను పరిశీలించి నిర్దేశిత తేమ శాతం రాగానే తూకం చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. లారీలలో సంబంధిత మిల్లులకు ధాన్యం పంపే క్రమంలో ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలన్నారు. వివిధ రిజిస్టర్ లను పరిశీలించి, ట్రక్ షీట్ వివరాల్లో తప్పిదాలు ఉండడంతో సరిచేసి పంపాలని, నిబంధనలను అతిక్రమిస్తే షోకాజు నోటీసులు జారీ చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. అనంతరం నందిన్నె అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్‌ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెక్‌పోస్ట్ వద్ద చేస్తున్న వాహనాల తనిఖీ విధానం, రిజిస్టర్ నిర్వహణ, ఆయా వాహనాల పత్రాల పరిశీలన తదితర అంశాలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని తప్పనిసరిగా క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇతర రాష్ట్రాల మొక్కజొన్న, వరి ధాన్యం రాకుండా చూడాలన్నారు. ప్రతి వాహనం యొక్క నంబర్, సరకు రవాణాకు సంబంధించిన బిల్లు నంబర్లు, సంబంధిత పత్రాల వివరాలను నిర్దేశిత రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. కేవలం జిరాక్స్ ప్రతులు తీసుకోవడం సరిపోదని, సంబంధిత పత్రాలను పూర్తిగా పరిశీలించి, రికార్డులు సక్రమంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. అవసరమైతే వాహన పత్రాల ఫోటోలు కూడా భద్రపరచాలని సూచించారు. చెక్‌పోస్ట్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలు తెలుసుకొని బాధ్యతాయుతంగా పని చేసి, ప్రతి వాహనానికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే చెక్‌పోస్ట్ వద్ద నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ పారదర్శకంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. అంతకుముందు కేటీ దొడ్డి మండల కేంద్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం జంగిల్ క్లియరెన్స్, ల్యాండ్ లెవెల్ పూర్తయినందున మొదట అకాడమిక్ బ్లాక్ భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. ఒప్పందం ప్రకారం ఏడాదిన్నరలో నిర్మాణాలు పూర్తి చేయాల్సి ఉందని, అందుకు అనుగుణంగా పనులను వేగవంతం చేయాలని గుత్తేదారును ఆదేశించారు. అన్ని జిల్లాల్లో పాఠశాల భవనం ప్లాన్ ఒకే విధంగా ఉండటంతో ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులు తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రతిపాదిత స్థలంలో విద్యుత్ లైన్ మార్చాల్సి ఉందని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సంబంధిత విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు.

ఈ పర్యటనలో పౌర సరఫరాల శాఖ మేనేజర్ విమల, డిఆర్డిఏ ఏపీడి శ్రీనివాస్, కేటీ దొడ్డి తహసిల్దార్ కరుణాకర్, ఎంపీడీవో రమణారావు, విద్యాశాఖ ఇంజనీర్ మోహన్ రెడ్డి, మండల వ్యవసాయ శాఖ అధికారి రాజవర్ధన్ రెడ్డి, ఏపీఎం చంద్రశేఖర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ అభివృద్ధికి సహకరిస్తా

**మున్సిపల్ చైర్ పర్సన్ కొండ శ్వేతా సత్య యాదవ్**

**నారాయణపేట మే14(వుదయం ప్రతినిధి)** నారాయణపేట గాంధీనగర్ లోని హనుమాన్ మందిరం అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్ అన్నారు. గురువారం గాంధీనగర్ హనుమాన్ మందిరంలో కల్యాణ మండపం నిర్మాణానికి ఆమె భూమి పూజ నిర్వహించా రు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్,మాజీ కౌన్సిలర్ జయశ్రీ విజయ్,బీజేపీ. నాయకులు విజయ్ కుమార్ నవలే,గాంధీనగర్ వాసులు సంగనర్సింలు,సత్యనారాయణ చిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## గుడి నిర్మాణానికి 35 వేల రూ విరాళం అందజేత



**రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

**వెల్దండ మే 14 (వు దయం )** మండల పరిధిలోని ఉబ్బల గట్టు తాండ గ్రామపంచాయతీ జానలా గడ్డ తాండ లో నూతనంగా నిర్మాణం చేపడుతున్న తుల్జా భవానీ గుడి నిర్మాణానికి 25,000రూపాయలు రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ,మరియు బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు నాగులు నాయక్ 10,000/ రూపాయ ల విరాళం అందజేశారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ వెల్దండ మండల అధ్యక్షులు పుట్ట రాంరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, జిల్లా నాయకులు నాగులు నాయక్, జోగయ్య, మాజీ ఎంపిటిసి జ్యోతి నిరంజన్, చెరుకూరు సర్పంచ్ శ్రీనివాసులు, మాజీ ఉప సర్పంచ్ నిరంజన్,మాజీ సర్పంచ్ సాజ్య నాయక్, శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ అంజి నాయక్, కొమ్ము నాగయ్య, అశోక్,అంజి మాస్టర్, శంకర్, ప్రవీణ్, గోప్య,హనుమతు, రాగ్య,లాలు, తావుర్య,సూర్య,సుమన్, శ్రీను,వార్డు సభ్యులు ఆనంద్,రమేష్, జంగయ్య,తాండ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వాలి




**డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్**

**మెదక్ జిల్లా వుదయం ప్రతినిధి** నిజాంపేట మండలం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లు కౌలు రైతులకు గుర్తింపు కార్డులు రైతు భరోసాను చెల్లించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్ డిమాండ్ చేశారు. గురువారం నాడు మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలో కౌలు రైతుల సర్వేను నిర్వహించారు.ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడి ఓదాలో అప్పటి ప్రభుత్వానికి కౌలు రైతులకు రైతు భరోసా నష్టపరిహారం చెల్లించాలని ఉత్తరం రాశాడని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కౌలు రైతులకు రైతు భరోసా పంట నష్టపరిహారము వ్యవసాయ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చి ప్రస్తుతం విస్మరించిందన్నారు. ముఖ్యమంత్రి మూడేళ్ల పాలనలో కౌలు రైతులకు ఇచ్చిన హామీలపై దృష్టి సారించలేదని ఆరోపించారు. కౌలు రైతులను ప్రభుత్వము గుర్తించకపోవడంతో పంట నష్టపోయిన సమయంలో పరిహారము అందక కౌలు రైతులు మరింత అప్పుల పాలవుతున్నారు. ఇకనైనా ప్రభుత్వం కౌలు రైతుల సంక్షేమము కోసము చర్యలు తీసుకోవాలని కోరారు.

భరోసా తో పాటు సన్న వడ్లకు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్, నిజాంపేట గ్రామ మాజీ ఉపసర్పంచ్ కొమ్మాట బాబు, మాలల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బొమ్మల మైసయ్య, సీనియర్ దళిత నాయకులు మాసాయిపేట మల్లేశం, సత్యం ,సరిత, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సిద్దిపేట కోసం అందరి సహకరించాలి

**- సిద్దిపేట పట్టణాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చడమే లక్ష్యం**

**- మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్**



**సిద్దిపేట, మే 14 (వుదయం )** సిద్దిపేట పట్టణాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చడమే లక్ష్యమని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ తెలిపారు. గురువారం సిద్దిపేట పురపాలక సంఘ కార్యాలయంలో పట్టణంలోని ప్లాస్టిక్ దుకాణ సముదాయాల యజమానులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సిద్దిపేట అందమైన పట్టణమని, దాని పరిశుభ్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. పట్టణంలో ప్లాస్టిక్ వినియోగం రోజురోజుకు పెరుగుతోందని, ప్రజల సహకారంతో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆరుబయట చెత్త వేయడం వల్ల పర్యావరణ కాలుష్యంతో పాటు ప్రజలు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తున్న వారిని గుర్తించి జరిమానాలు విధించాలని సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్‌ను ఆదేశించారు. జూన్ మొదటి వారం నుంచి పట్ట మార్కెట్లు, కిరాణా దుకాణాలు, మాంసాహార విక్రయ కేంద్రాల్లో ప్రత్యేక సోదాలు నిర్వహిస్తామని వెల్లడించారు. చెరువులు, కుంటలు, రహదారుల వెంట బ్లాక్ స్పాట్స్ పెరుగుతున్నాయని, వాటి నివారణలో ప్రజలు భాగస్వాములు కావాలని సూచించారు.ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా ఎకో ఫ్రెండ్లీ వస్తువులను వినియోగించాలని, జ్యూట్ బ్యాగ్‌ల వినియోగాన్ని ప్రోత్సహించాలని దుకాణ యజమానులకు సూచించారు. అధికారులు చేపడుతున్న చర్యలకు సహకరించని దుకాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే షాపులను సీజ్ చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ శివకుమార్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టరేట్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**నారాయణపేట మే14 (వుదయం ప్రతినిధి)** నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద రూ.55 కోట్ల నిధులతో కొనసాగుతున్న నూతన కలెక్టరేట్ భవన సముదాయ నిర్మాణ పనులను గురువారం జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక పరిశీలించారు. ఇప్పటి దాకా జరిగిన నిర్మాణ పనుల గురించి ఆర్ అండ్ బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీలింగ్, ఎలెక్ట్రికల్ పనులను పరిశీలించారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఆమె సూచించారు.

భవన సముదాయ నిర్మాణ పనులతో పాటు బయట రోడ్లు, ఇతర పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. జూన్ వరకు పనులు పూర్తయ్యేలా చూడాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ.ఈ. వెంకటరమణ, డీ.ఈ. రాములు, ఏ ఈ లు పాల్గొన్నారు.

## గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్‌పర్సన్ గా సరితా తిరుపతయ్య



ముఖ్యఅతిదులుగా హాజరైన మంత్రులు వాకిటి శ్రీహరి, కొండ సురేఖ

**గద్వాల మే 14 (వుదయం ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర గొర్రెలు మరియు మేకల అభివృద్ధి సహకార సమాఖ్య (టిజిఎస్ జిడిసిఎఫ్ఎల్) చైర్‌పర్సన్‌గా సరిత తిరుపతయ్య గురువారం హైదరాబాద్‌లోని కార్యాలయంలో అధికారికంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పశుసంవర్ధక, క్రీడలు & యువజన సర్వీసుల శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి, అటవీ, పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ, వివిధ నియోజకవర్గాల శాసనసభ్యులు, కార్పొరేషన్ చైర్మెన్ లు హాజరై సరిత తిరుపతయ్య కు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ తెలంగాణలోని గొర్రె, మేకల కాపరుల సంక్షేమానికి, ఈ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానన్ని, పశుసంవర్ధక రంగ అభివృద్ధికి తన వంతు బాధ్యతగా పనిచేస్తానని తెలిపారు. ఈ అవకాశం కల్పించిన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియ చేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చి ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలిపిన నాయకులకు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు, అభిమానులకు సరిత తిరుపతయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్‌లోకి ఆకుతోటపల్లి అధికార వర్గం!



**రంగారెడ్డి జిల్లా (వుదయం ప్రతినిధి )** రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలంలోని ఆకుతోటపల్లి గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్స్ తో పాటు కార్యకర్తలు కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థంపుచ్చుకున్నారు, గత సర్పంచ్ ఎన్నికల్లో ఆకుతోటపల్లిలో న్యాలపట్ల నరేందర్ రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి 700 ఓట్లకు పై గా భారీమెజారిటీతో గెలుపొందారు, కాంగ్రెస్ పార్టీపట్టణఅధ్యక్షులు జగన్,మరియు ఆమనగల్ మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్ పట్టణంలోని కళ్యాణ్ గార్డెన్ లో ఏర్పాటుచేసిన సభా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమపథకాలను చూసి కల్వకుర్తి నియోజకవర్గం లోని అన్ని గ్రామాలు మరింత అభివృద్ధి చూసి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు పార్టీ లోచేరానన్నారు,ఎమ్మెల్యేతో కలిసి రుతూ నృత్య ప్రదర్శన చేసి టపాసులు కాల్చారు , ఈ కార్యక్రమంలో రాష్ట్ర పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతా నరసింహ, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, నిట్ట నారాయణ,గూడూరు శ్రీనివాస్ రెడ్డి, అనిత విజయ్ నాయక్, గుర్రంకేశవులు,పసుపుల మానేయ, బిచ్చ నాయక్, కృష్ణా నాయక్ కోఆప్షన్ నెంబర్స్ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్, వార్డ్ మెంబర్స్,అన్ని గ్రామాల గ్రామసర్పంచులు,మహిళలు,యువకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## విద్యారంగంలో తెలంగాణే నంబర్-1: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి మే 14 (వుదయం ప్రతినిధి)** తెలంగాణను విద్యారంగంలో దేశంలో నెంబర్1 రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం పెబ్బేరు పట్టణంలో మోడల్ అంగన్వాడీ కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి లు ముఖ్య అతిథులుగా హాజరై మోడల్ అంగన్వాడీ కేంద్రాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పెబ్బేరు మండలంలో ఏబిడి లిక్కర్ ఫ్యాక్టరీ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద రూ. 49 లక్షల నిధులతో మండల పరిధిలో 13 అంగన్వాడీ కేంద్రాలను ఆధునికరించి మోడల్ అంగన్వాడీ కేంద్రాలుగా తీర్చిద్దారు. గురువారం ప్రారంభించిన వాటిలో పెబ్బేరు మండల పరిధిలోని కంచిరావుపల్లి మండల పరిషత్ పాఠశాల ఆవరణలో ఉన్న మోడల్ అంగన్వాడీ కేంద్రం, పెబ్బేరు లోని రెండో వార్డులో అంగన్వాడీ కేంద్రం, చెలిమిల్లలో ఏర్పాటు చేసిన అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఈ సందర్భంగా పెబ్బేరు పట్టణంలోని 2వ వార్డులో ఏర్పాటు చేసిన మోడల్ అంగన్‌వాడీ దేశంలో తెలంగాణను విద్యారంగంలో నెంబర్1 రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహార పథకం త్వరలోనే అమలు చేయనున్నట్లు తెలిపారు. సన్న బియ్యం, మెస్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలు పెంపు వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేసే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేకంగా పెట్టుబడులు పెడుతోందని పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించాలని కోరారు. అలాగే ఏబిడి కంపెనీ వారు సీఎస్ఆర్ నిధుల కింద రెండు శాతం నిధులను, పెబ్బేరు మండలంలో విద్యారంగం మరియు పాఠశాలల అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. పాఠశాలలకు కాంపౌండ్ వాల్, రవాణా సౌకర్యాలను మెరుగుపరిచే విధంగా వారు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏ బీడీ లిక్కర్ కంపెనీ ఆధ్వర్యంలో పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండల పరిధిలో 13 అంగన్వాడి కేంద్రాలను మోడల్ అంగన్వాడీ కేంద్రాలుగా తీర్చిదిద్దడం అభినందనీయమని తెలిపారు. ఈ సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర క్రీడాపాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలను మోడల్ అంగన్వాడీలుగా తీర్చిదిద్దినందుకు ఏబీడీ సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సౌకర్యాలను ప్రజలు సంరక్షించుకోవాలని బాగా వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎబిడి లిక్కర్ కంపెనీ డైరెక్టర్ రాజేష్, కంపెనీ ప్రతినిధులు ఉమాశంకర్, వెంకటేశ్వర్ రెడ్డి, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్ పర్సన్ సుమిత్ర, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కనుమరుగవుతున్న చేతివృత్తులు...!

**చేతివృత్తులలో మేదరి వృత్తి గొప్పది**

**మేదరి చేసే వస్తువులు గ్రామీణ జీవనంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి**

**ప్రభుత్వ ప్రోత్సహం లేక ఇబ్బందులు**

**వికారాబాద్ మే 14 (వుదయం బ్యూరో)** భారత దేశ జనాభాలో ఎనబై శాతం వ్యవసాయ దారులే. వీరిలో వ్యవసాయదారులు, వ్యవసాయ సంబంధిత పనులలో పనిచేసే వారు ఉన్నారు. సాంప్రదాయ వ్యవసాయం రాను రాను యాంత్రీకరణం వైపు పరుగిడుతున్నది. కరువు ప్రాంతాల్లో వ్యవసాయం గిట్టు బాటు కాని వ్యవహారంగా తయారైనది. అటు వంటి ప్రాంతాలలో బక్క రైతులు వ్యవసాయం చేయలేక ఇతర వ్యాపకాలకు మళ్లుతున్నారు. పెద్ద రైతులు దైనందిన వ్యవసాయం పక్కన పెట్టి సావకాశంగా పనులు చేసుకునే.... నీరు తక్కువ అవసరం అయ్యే పండ్ల తోటలు వంటి వాటి పై మొగ్గు చూపుతున్నారు. ఈ కారణంగా పల్లెల్లో సామాజిక పరంగా, సాంస్కృతిక పరంగా అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఆప్యాయతకు, అనురాగానికి, ఆనందానికి, పల్లెలే పట్టు గొమ్మలు అనే మాటకు అర్థం లేకుండా పోతున్నది. పల్లెల్లో ఆలనాడు అనగా 1950 నుండి 1965 వరకు రైతులు, రైతు కూలీలు మొదలగు పల్లె వాసులు నివసించిన గృహాలు, పంటలు పండించే విధానము, వారు వాడిన పరికరాలు / పని ముట్లు రాను రాను కనుమరుగౌతున్నవి. వాటిని ఈ తరంవారు ప్రత్యక్షంగా చూడాలంటే అంత సులభంకాదు. ఏ పుస్తకాలలోనో, సినిమాలలోనో చూడ వలసిందే తప్ప వేరుమార్గం లేదు. ఆ పనిముట్లను, వాటిని వాడే విధానాన్ని, వాటి ఉపయోగాన్ని తెలియ జేయడమే ఈ వ్యాసం ఉద్దేశం. అంతే గాక ఆనాటి సామాజిక జీవన విధానము ఎలా వుండేది, పల్లె ప్రజలు ప్రతి విషయంలోను ఒకరికొకరు ఏవిధంగా సహకరించుకునేవారు, వారి అన్యోన్యత ఎలా ఉండేది, ప్రస్తుత పల్లెవాసుల జీవన విధానము ఎలా ఉన్నది, ఇలాంటి విషయాలన్నీ కూలంకషంగా పరిశీలించి, పరిశోధించి, ప్రత్యక్షంగా చూసి వ్రాసిన వ్యాసమిది. కాలానుగుణంగా ప్రాంతీయతను బట్టి కాస్తంత తేడా ఉండొచ్చు. అంతే గాని అన్ని విషయాలలోను తెలంగాణలో మొత్తంగా ప్రస్తుతమున్న పరిస్థితి ఇది. ఆ విషయాన్ని చెప్పేదే ఈ వ్యాసం. ఒక విధంగా ఈమార్పును పురోగమనమే అనవచ్చునేమో. రాజకీయంగా సాధారణ ప్రజలు చాలా చైతన్యం పొందారు. విద్యవిషయంలో ప్రజలు చాల పురోగతిని సాధించారు. సామాజికంగా కూడా కొంత అభివృద్ధి సాధించారు. దాని ప్రభావమే ఈ మార్పు. సాంకేతిక పరమైన మార్పుల వలన కొత్త వస్తువులతో చేసే పని కొంత సులభమౌతుంది. మార్పు అంటే అదే. అటువంటి సాంకేతిక అభివృద్ధి నిరంతరం కొనసాగుతూనే ఉంటుంది. ఎవరో పనిగట్టుకొని సాధించే విజయం కాదిది. సామాజిక పరంగా జరిగే ప్రకృతి పరమైన అభివృద్ధే ఇది. కాని సామాజికపరంగా జరిగే మార్పులు ..... అవి పురోగమన మనాలో తిరోగమన మనాలో అర్థంకా మేదరి వారు పేదవారి కలపగా పిలవబడే వెదురుతో వివిధ రకాల గృహోపయోగ వస్తువులను తయారు చేసే కళాకారులు.వీరు తయారు చేసిన వస్తువులను వీధుల్లో తిరుగుతూ లేదా వార సంతల్లో విక్రయిస్తారు. వీరిని తెలుగు వెదురును సేకరించడం నుండి అది ఉపయోగకరమైన వస్తువుగా మారే వరకు అనేక దశలు ఉంటాయి. ఈ దశలన్నింటిలోనూ మేదరి వారి చుకుంటారు. దానిని పగలగొట్టిన తర్వాత వెదురును పొడవుగా చీల్చి, పలుచని పేడుగా ,కర్రలు, ఓరలు, బిలుకులుగా పుట్టినపుడు చాటలో వేస్తారు. పెళ్ళిళ్ళకు వెదురు తడకలతో పచ్చటి పందిరి వేయడం ఒక సాంప్రదాయం. మనిషి పుట్టినపట్టి నుండి చనిపోయినపుడు తీసుకెళ్లే ఏడు కట్ల పాడె సవారీ వరకు వెదురు అవసరం. కావున వెదురులు,మేదరులు సమాజంతో ముడివేసుకున్న తీరును మనము అర్థం చేసుకోవచ్చు. ఆధునిక కాలంలో ఈ వృత్తి అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది.గత కాలంలో ప్రతి ఇంటిలోనూ, వ్యవసాయంలోనూ మేదరులు తయారు చేసిన వస్తువులే ఉపయోగించేవారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో వీరి పాత్ర చాలా కీలకమైనది. కానీ కాలక్రమేణా పరిశ్రమల అభివృద్ధి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పెరగడం వల్ల ప్లాస్టిక్, ఇనుము, యంత్రాలతో తయారైన వస్తువులు మార్కెట్‌లోకి వచ్చాయి. ఇవి తక్కువ ధరలకు, ఎక్కువ కాలం నిలిచేలా ఉండటంతో ప్రజలు వాటిని ఎక్కువగా వినియోగించడం ప్రారంభించారు. దీంతో మేదరి వృత్తికి డిమాండ్ తగ్గిపోయింది.మరొక ప్రధాన సమస్య వెదురు లభ్యత తగ్గిపోవడం. అడవుల తగ్గుదల, అటవీ చట్టాల పరిమితుల కారణంగా మేదరులు వెదురును సులభంగా సేకరించలేకపోతున్నారు. ఈ పరిస్థితులు వారి జీవనోపాధిని మరింత క్లిష్టంగా మార్చాయి.ఇలాంటి



పరిస్థితుల్లో ఈ వృత్తి ఆదాయం తక్కువగా ఉండడంతో చాలామంది ఇతర పనులవైపు వెళ్లుతున్నారు. కొందరు కూలీ పనులు, మరికొందరు పూలు అమ్మడం, డెకరేషన్ లాంటి పనులు ఇంకొంతమంది చిన్న చిన్న వ్యాపారాలు చేపడుతున్నారు. యువత కూడా ఈ వృత్తిపై ఆసక్తి చూపకపోవడం వల్ల ఈ సంప్రదాయ వృత్తి క్రమంగా తగ్గిపోతోంది.నవ కల్పనలు చేయడం, ప్రభుత్వ చొరవ వల్ల వెదురు ఉత్పత్తి, వాడకం కూడా పెంచవచ్చు.వెదురుతో తయారు చేసిన వస్తువులు వాడడం సమాజం బాధ్యత. ఇందుకు ప్రభుత్వ సహకారం, ప్రోత్సాహం కూడా ఎంతో అవసరం. హస్తకళల ప్రదర్శనలు నిర్వహించడం ద్వారా వెదురు వస్తువులను ప్రోత్సహించవచ్చు. ఆన్‌లైన్ మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తే వారి ఉత్పత్తులకు మంచి మార్కెట్ లభిస్తుంది.మేదరి కళాకారులకు శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ద్వారా కొత్త డిజైన్లు, ఆధునిక పద్ధతులు నేర్పవచ్చు. బ్యాంకుల ద్వారా రుణాలు, సబ్సిడీలు అందిస్తే వారు ఆర్థికంగా బలపడతారు.వెదురు వాడడం వల్ల పర్యావరణాన్ని కాపాడుతూ సుస్థిర అభివృద్ధి వైపు అడుగులు వేయవచ్చు

## సిద్దిపేట ఆణిముత్యాలు

**కలెక్టర్‌ను కలిసిన కాబోయే డీఎస్పీలు**

**సిద్దిపేట ప్రతినిధి, మే 14 (వుదయం బ్యూరో ప్రతినిధి)** కష్టపడి చదివితే విజయం వరిస్తుందని నిరూపించిన సిద్దిపేట జిల్లా యువత ఇప్పుడు ఉన్నత పదవుల్లో మెరుస్తున్నారు. గ్రూప్1 సాధించి, ప్రస్తుతం డీఎస్పీలుగా శిక్షణ పొందుతున్న జిల్లాకు చెందిన ముగ్గురు యువకులు గురువారం జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ కే. హైమావతి ని మర్యాదపూర్వకంగా కలిశారు.గ్రూప్1 ఫలితాల్లో సిద్దిపేట జిల్లా సత్తా చాటిన ఈ ముగ్గురు యువకులు ప్రస్తుతం శిక్షణలో ఉండి, స్వగ్రామాలకు వచ్చిన సందర్భంగా కలెక్టర్‌ను కలిసి పూలబొకే అందజేశారు. చిన్నకోడూరు మండలం, గంగాపూర్ గ్రామం.అఖిల్: సిద్దిపేట పట్టణం.మనీష్: సిద్దిపేట పట్టణం. మీరు సాధించిన ఈ విజయం జిల్లాలోని వేలాది మంది నిరుద్యోగ యువతకు ని ఆమె ఆకాంక్షించారు. తమ సొంత జిల్లా కలెక్టర్‌ను కలవడం పట్ల అఖిల్, స్వామి, మనీష్‌లు సంతోషం వ్యక్తం చేశారు. శిక్షణ అనంతరం పూర్తి అంకితభావంతో పనిచేస్తామని వారు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. సిద్దిపేట జిల్లా గర్వించదగ్గ రీతిలో నిలిచిన ఈ యువ అధికారులు, భవిష్యత్ లో మరెంతో మందికి మార్గదర్శకులుగా నిలుస్తారని జిల్లా యంత్రాంగం కొనియాడింది.



# ఉపాధి హామీ పనుల వద్దే పీటీఏం

## తపాలపూర్ పాఠశాల వినూత్న కార్యక్రమం



**జన్నారం, మే 14(వుదయం విలేఖరి)**

జన్నారం మండలంలో ని తపాలాపూర్ జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు వినూత్నంగా ఎన్ఆర్ఈజీఎస్ పనులు జరుగుతున్న ప్రదేశానికే వెళ్లి తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. తల్లిదండ్రులు ఉపాధి హామీ పనుల్లో ఉన్నందున వారి సౌలభ్యం కోసం అటవీ ప్రాంతంలో పనులు జరుగుతున్న చోటికే వెళ్లి సమావేశం నిర్వహించారు.పాఠశాల ఎస్ఎస్సీ ఫలితాల్లో గత రెండేళ్లుగా 100% ఉత్తీర్ణత తో పాటు విద్యార్థులు మంచి మార్కులు సాధించారని ఉపాధ్యాయులు వివరించారు.ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు కల్పిస్తున్నామని, అనవసరంగా ప్రైవేట్ పాఠశాలల్లో వేలకు వేలు ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదని తెలిపారు.దీనిపై స్పందించిన తల్లిదండ్రులు, గ్రామస్తులు ఉపాధ్యాయులు బాగా పని చేస్తున్నారని, పిల్లలకు చదువు బాగా వస్తుందని అభినందించారు. ఈ ఏడాది ప్రభుత్వ బడిలోనే అందరి పిల్లలను చదివిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తుంగూరి గోపాల్, ఈజీఎస్ ఎఫ్ఏ లక్ష్మణ్, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత గ్రామంగా వెంకంపల్లి.. ప్రత్యేక అవగాహన కార్యక్రమం

**నాగిరెడ్డిపేట్,మే 14 (వుదయం)**



మండలంలోని వెంకంపల్లి గ్రామంలో గురువారం ప్లాస్టిక్ వాడకం నిషేధంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాన్ని పూర్తిస్థాయిలో ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దే లక్ష్యంతో అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎల్లారెడ్డి డీఎల్పీఓ సురేందర్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందని తెలిపారు. ప్లాస్టిక్ కారణంగా భూమి సారవంతత తగ్గిపోవడం, నీటి కాలుష్యం పెరగడం, పశువులు మరియు ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతోందని వివరించారు.ప్లాస్టిక్ కవర్లకు బదులుగా జూట్ బ్యాగులు, వస్త్ర సంచులు వినియోగించాలని గ్రామ ప్రజలకు సూచించారు. ప్రతి కుటుంబం తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. గ్రామంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు గ్రామస్తులతో ప్రత్యేక ప్రతిజ్ఞ చేయించారు. గ్రామ సర్పంచ్ శ్రీమతి చిలుకూరు జ్యోతి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ వెంకంపల్లిని ఆదర్శ ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామపంచాయతీ తరఫున ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీఓ సురేందర్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎంపీఓ ప్రభాకర్ చారి, గ్రామ కార్యదర్శి రజిత, ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులే మేలైనవి: డీఈఓ యాదయ్య

**జన్నారం, మే 14(వుదయం విలేకరి)**



పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరైన ప్రధానోపాధ్యాయుడు రాజమౌళికి సన్మానం

మంచిర్యాల జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక, విద్యా వారోత్సవాల" కార్యక్రమంలో భాగంగా జెడ్పీహెచ్ఎస్ కలమడుగు పాఠశాలను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన పీటీఎం సమావేశంలో డీఈఓ మాట్లాడారు.ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతోందని, ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ బడులే మేలైనవని స్పష్టం చేశారు.కలమడుగు పాఠశాల మంచిర్యాల జిల్లాకే ఆదర్శంగా నిలుస్తోందని ప్రశంసించారు. గత అకడమిక్ సంవత్సరంలో ఎన్ఎంఎస్ స్కాలర్‌షిప్ పరీక్షలో ఈ పాఠశాల విద్యార్థులు 100% మెరిట్ సాధించి ద్వితీయ స్థానం పొందారని కొనియాడారు.202526 విద్యా సంవత్సరం ఎస్ఎస్సీ ఫలితాల్లో జిల్లాలో ద్వితీయ స్థానం సాధించిన కలమడుగు ప్రభుత్వ పాఠశాలను ఎఫ్ఆర్ఎస్ డైరెక్టర్, డీఈఓ ఎస్. యాదయ్య ప్రత్యేకంగా అభినందించారు. తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల మోజు వీడి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని, నాణ్యమైన విద్య, అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ప్రత్యేక శిక్షణ వల్లే కలమడుగు పాఠశాల జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిందని హెడ్మాస్టర్‌ను అభినందించారు.ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని,ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన మధ్యాహ్న భోజనం, ఉచిత యూనిఫాంలు, ఉచిత నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు అందిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా ల్యాబ్స్, లైబ్రరీ, కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఆర్ట్స్ & క్రాఫ్ట్, క్రీడలు, సహ పాఠ్య కార్యక్రమాలు, స్కాలర్‌షిప్‌లు వంటి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని వివరించారు.మంచిర్యాల జిల్లా విద్యారంగంలో 'తెలంగాణ రైజింగ్' కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోనే ద్వితీయ స్థానంలో నిలిచిందని, ఇది ఉపాధ్యాయులు, విద్యార్థుల సమిష్టి కృషి ఫలితమేనని డీఈఓ కొనియాడారు.గత సంవత్సరం ఎన్ఎంఎస్, ఎస్ఎస్సీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు,పాఠశాల ప్రగతిలో కృషి చేసిన హెచ్ఎంలు, ఉపాధ్యాయుల పాత్ర కీలకమని కొనియాడారు. కలమడుగు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కట్ట రాజమౌళి ఎఫ్ ఆర్ ఎస్( ఫేస్ రికగ్నైజింగ్ సిస్టం) ద్వారా 90% పైగా పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరై విధి నిర్వహణలో అత్యుత్తమ నిబద్ధత చూపించాడని, అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొంతల నాగమణిమల్లేష్, ఏఏపీసీ చైర్మన్ సునీత,ఎంఈఓ ఎన్.విజయకుమార్,హెచ్ఎం కట్ట రాజమౌళి,తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరాయపేటలో టీబీ ముక్తి భారత్ అభియాన్



**జన్నారం, మే 14(వుదయం విలేఖరి)**

జన్నారం మండలం సింగరాయపేట గ్రామంలో డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ సుధాకర్ నాయక్ ఆదేశాల మేరకు టీబీ ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.టీబీ వ్యాధి బారిన పడకుండా ఉండాలంటే ధూమపానం, మద్యపానం,చెడు వ్యసనాలు మానాలని వైద్యులు సూచించారు.టీబీ వ్యాధి లక్షణాలు,వ్యాప్తి, నివారణ,వ్యాధి సోకినపుడు తీసుకోవాల్సిన చికిత్సపై ప్రజలకు అవగాహన కల్పించారు.అనుమానితులకు ఎక్స్‌రేలు తీశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తొడసం రజితరామ్‌పాల్, ఉప సర్పంచ్ బట్టు వరలక్ష్మి, ఎంఎల్ హెచ్‌పీ నవనీల, హెల్త్ అసిస్టెంట్లు కొల్లూరి కమలాకర్, ఎండి రషీద్, పద్మ, ఎక్స్‌రే టెక్నీషియన్ రాజేష్, లింక్ వర్కర్ సుధారాణి, ఆశా కార్యకర్తలు తిరుమల, సుజాత, సుమలత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇట్యాల - గొర్రెగుట్ట బీటీ రెన్యువల్ పనుల శంకుస్థాపనలో పాల్గొన్న సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు

**దహెగాం మే 14**
**( వుదయం ప్రతినిధి )**



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలం ఇట్యాల గ్రామంలో ఇట్యాల నుండి గొర్రెగుట్ట వరకు ఎంఆర్ఆర్ పథకం కింద మంజూరైన రూ.1. 35కోట్ల నిధులతో బీటీ రెన్యువల్ పనుల శంకుస్థాపనలో పాల్గొన్న సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీరాజ్ మరియు ఆర్ అండ్ బి రోడ్ల నిర్వహణ అధ్వాన్నంగా మారిందని, మరమ్మతులకు ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడం విచిత్రంగా ఉందని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ అండ్ బి రోడ్ల కోసం రూ.1700 కోట్ల నిధులు అవసరం ఉన్నాయని ఆర్ అండ్ బి శాఖ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తే, రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం కాలయాపన చేయడం తగదన్నారు.గొర్రెగుట్ట నుండి కేస్లాపూర్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్, సర్పంచ్లు గజ్జల జయలక్ష్మి సురేష్, పోతరాజుల సతీష్, మాజీ జెడ్పీటీసీ పోతరాజుల గంగమ్మ, నాయకులు సత్తయ్య, భగవంత్, శ్రీనివాస్, మల్లేష్, సురేష్, భీమ్రావు, ఛత్రపతి తదితరులు పాల్గొన్నారు.

# గుడి బావిలో 15రోజులుగా ఉన్న నాగుపాము ను బయటకు తీయించిన సర్పంచ్


**జన్నారం, మే 14(వుదయం విలేఖరి)**

చింతగూడ గ్రామంలోని లక్ష్మీదేవి గుడి ప్రాంగణంలో గల బావిలో 15 రోజుల క్రితం పడిన పెద్ద నాగుపాము ను గురువారం సురక్షితంగా బయటకు తీశారు.బావిలో పడిన నాగుపాము పైకి రావడానికి ఎంతగా ప్రయత్నించినా సాధ్యం కాలేదు.భక్తులు ఆ బావి నీటిని తాగుతుండడంతో వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా సర్పంచ్ సుతారి సుమలత చొరవ తీసుకున్నారు. అనుభవం ఉన్న జన్నారంకు చెందిన స్నేక్ క్యాచర్ కుత్బు ను పిలిపించి పామును బావి నుంచి బయటకు తీయించారు.పామును గుడి ప్రాంగణంలోనే సురక్షితంగా వదిలిపెట్టారు. భక్తులు,గ్రామస్తులు సర్పంచ్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఈఓ రవి, ఆలయ సిబ్బంది రమణ, నగేష్,పూజారులు శరత్, నాగన్న పాల్గొన్నారు.



# పీఎంశ్రీ పాఠశాలలో సమ్మర్ క్యాంపు

## పీఎంశ్రీ పాఠశాలలో సమ్మర్ క్యాంపు



**జన్నారం, మే 14(వుదయం విలేఖరి)**

ప్రజా పాలనప్రగతి ప్రణాళిక, విద్యా వారోత్సవాల సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య పీఎంశ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను గురువారం సందర్శించారు. సమ్మర్ క్యాంపులో విద్యార్థుల సంఖ్యను పెంచాలని డీఈఓ సూచించారు. ఇంట్లో ఉండడం కంటే 6 నుంచి 9వ తరగతి విద్యార్థులు సమ్మర్ క్యాంపుకు వస్తే ఏదో ఒక స్కిల్ డెవలప్మెంట్ అవుతుందని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను ఉదయం 8 గంటలకు క్యాంపుకు పంపాలని, ప్రతి టీచర్ ఐదుగురు విద్యార్థుల చొప్పున క్యాంపులో చేర్పించాలని ఆదేశించారు.202627 విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదు పెంచాలని సూచించారు. విద్యార్థుల స్టోరీ టెల్లింగ్, నృత్యం, ఆర్ట్ క్రాఫ్ట్, డ్రాయింగ్, స్టిచ్చింగ్, టైలరింగ్ ప్రదర్శనలను తిలకించి మెచ్చుకున్నారు. అత్యుత్తమ ప్రదర్శనలు చేసిన వారికి పెన్నులు బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోల్ల రామన్న, మండల విద్యాధికారి ఎన్. విజయకుమార్, నాయకులు మోహన్ రెడ్డి, తల్లిదండ్రులు, టీచర్లు పాల్గొన్నారు.

# జిల్లా సరిహద్దుల గుండా వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి.

## పశువుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఏసిపి ఆర్ ప్రకాష్

**జన్నారం,మే14(వుదయం విలేఖరి)**



పశువుల అక్రమ రవాణా పై ప్రత్యేక నిఘా ఉంచామని, జిల్లా సరిహద్దుల గుండా వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు మంచిర్యాల జిల్లా ఏసిపి ఆర్ ప్రకాష్ సూచించారు. రాబోయే బక్రీద్ పండుగను పురస్కరించుకొని అక్రమ రవాణాను అరికట్టడంతో పాటు, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలోని కలమడుగు గ్రామం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్ పోస్ట్ ను ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గురువారం మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్ తనిఖీ చేశారు. చెక్పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.రికార్డులను పరిశీలించి,వాహనాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ నేపథ్యంలో పశువులను అక్రమంగా తరలించే వాహనాల తనిఖీ విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు.ముఖ్యంగా ఇతర రాష్ట్రాల సరిహద్దుల నుంచి జరిగే పశువుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా సరిహద్దుల గుండా వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు

## గ్రామాల్లో ఆనందం నింపుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకం

**నాగిరెడ్డిపేట్, మే 14, వుదయం**

పేద కుటుంబాలకు గౌరవప్రదమైన నివాసాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం గ్రామీణ ప్రాంతాల్లో ఆశాజ్యోతి నింపుతోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ తెలిపారు.గురువారం నాగిరెడ్డిపేట్ మండలంలోని బొల్లారం, మెల్లకుంట తండా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మాణం పూర్తయిన గృహాల గృహప్రవేశ కార్యక్రమాలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ హాజరై కొత్త ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారులకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల జీవితాల్లో స్థిరత్వం, భద్రత తీసుకురావడంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి దశలవారీగా ఇళ్లు అందజేస్తూ ప్రభుత్వం సంక్షేమ పాలనను కొనసాగిస్తోందని పేర్కొన్నారు.ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రత్యేక చొరవతో మండలంలో ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే పలువురు లబ్ధిదారులు కొత్త ఇళ్లలోకి ప్రవేశించడం గ్రామాల్లో సంతోష వాతావరణాన్ని తీసుకొచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు మన్నె వెంకట్, ప్రభు గౌడ్, బాల్య నాయక్, మాజీ సర్పంచ్ కేస్లీ వాసురం, ఉపసర్పంచ్ రామావత్ వాసురం, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు కొర్ర వర్జా నాయక్, కాంగ్రెస్ నాయకులు మురళి గౌడ్, దివిటీ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



# చేయూతనందించిన చిన్ననాటి స్నేహితులు 30 వేల ఆర్థిక సాయం అందజేత



**మంచిర్యాల/రామకృష్ణాపూర్**
**మే 14 (వుదయం ప్రతినిధి)**

స్నేహితులు అంటే సుఖాల్లో పాలుపంచుకునే వాళ్ళు కాదని, కష్టాల్లో సైతం తోడుండే వాళ్ళని 1992 93 వ సంవత్సరంలో రామకృష్ణాపూర్ పట్టణం లో గల జడ్పీఎస్ఎస్ బాలుర పాఠశాల లో 10 వ తరగతి విద్యనభ్యసించిన 36 మంది స్నేహితులు నిరూపించారు. తమతో పాటు విద్యనభ్యసించిన బాల్యమిత్రుడు వడ్డేపల్లి రాజనర్సయ్య తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడనే విషయాన్ని తెలుసుకొని మిత్రులంతా కలిసి 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి స్నేహం ఎంత గొప్పదో తెలియజేశారు. తమతో పాటు చదువుకున్న రాజ నరసయ్య ఒంటరివాడు కాదని మేమంతా తన వెంట ఉంటామని తను కోలుకునే వరకు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. త్వరగా మిత్రుడు కోలుకొని ఇంటికి తిరిగి రావాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు వారు తెలిపారు .

# టేకు చెట్లు నరికినవారికి రిమాండ్ విధించిన న్యాయస్థానం



**జన్నారం, మే 14(వుదయం విలేఖరి)**

విశ్వసనీయ సమాచారం మేరకు జన్నారం రేంజ్ లోని చింతగూడ బీట్ లో ఈ నెల 12 న డాగ్ స్క్వాడ్ మరియు చింతగూడ అటవీ అధికారులు అక్రమంగా చెట్లు నరికి వేత కేసులో సట్ల రాజన్న ,కొమిరె రాజం, ఆర్.పోశం, మైనేని సురేష్ లను పట్టుకున్నారు. విచారణలో నిందితులు ఇతరులతో కలిసి రాత్రివేళలో అడవిలోకి ప్రవేశించి టేకు చెట్లను అక్రమంగా నరికి కలపను విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నారు.నిందితులను న్యాయస్థానం ముందు హాజరపరచగా వారికి రిమాండ్ విధించినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు.అటవీ సంపదను నాశనం చేసే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని అటవి అధికారులు హెచ్చరించారు.ఈ దాడిలో డాగ్ స్క్వాడ్ బీట్ ఆఫీసర్ ఎల్.అనిల్ నాయక్, చింతగూడ సెక్షన్ అధికారి భోజనాయక్, బీట్ అధికారులు కృష్ణారావు, వెంకటేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గురుకుల జూనియర్ కళాశాలల్లో ఇంటర్ అడ్మిషన్ల కౌన్సిలింగ్

- 16న కామారెడ్డిలో బాలురకు
- 18న ఎల్లారెడ్డిలో బాలికలకు కౌన్సిలింగ్
- మెరిట్ ఆధారంగా పారదర్శకంగా సీట్ల కేటాయింపు కేటాయింపు



**నాగిరెడ్డిపేట, వుదయం:**

గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలల్లో ఇంటర్ ఫస్ట్ ఇయర్ అడ్మిషన్ల కోసం కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు రీజనల్ కోఆర్డినేటర్ గంగారామ్ నాయక్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారని నాగిరెడ్డిపేట్ గురుకుల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అమర్ సింగ్ తెలిపారు.ఈనెల 16న కామారెడ్డి పట్టణంలోని సరంపల్లి చౌరస్తా సమీపంలో ఉన్న నాగిరెడ్డిపేట గిరిజన సంక్షేమ జూనియర్ కళాశాలలో బాలురకు కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ఈనెల 18న ఎల్లారెడ్డి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో బాలికలకు కౌన్సిలింగ్ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.మెదక్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు చెందిన 202526 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు సంబంధిత కౌన్సిలింగ్ కేంద్రాలకు ఉదయం 10 గంటలలోపు చేరుకోవాలని సూచించారు.విద్యార్థులు టీసీ (TC), బోనాఫైడ్ సర్టిఫికెట్, కుల, ఆదాయ, నివాస ధృవపత్రాలు, ఫిజికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్, నాలుగు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు ఒరిజినల్స్ వెంట తీసుకురావాలని తెలిపారు. మెరిట్ ఆధారంగా పూర్తి పారదర్శకంగా సీట్ల కేటాయింపు చేపడతామని ప్రకటనలో పేర్కొన్నట్లు ప్రిన్సిపాల్ అమర్ సింగ్ వెల్లడించారు.

# వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**బెజ్జూర్, మే 14 , ( వుదయం ప్రతినిధి ):**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలో ఇందిరా క్రాంతి పథకం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని గురువారం తహసిల్దార్ రామ్మోహన్రావు, ఏవో నాగరాజు ,ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు అమ్మిన ధాన్యానికి రెండు రోజుల్లో డబ్బులు రైతుల ఖాతాలో పడతాయి అన్నారు. సన్న రకం వడ్లకు ప్రభుత్వం 500 బోనస్సు అందజేస్తుందని దీనిని సద్వినియోపరుచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుర్గం సరోజ తిరుపతి, ఏటీఎం తిరుపతి మండల సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

# రాయపట్నం వద్ద ఘోర ప్రమాదం పెళ్లికి వెళ్తుండగా ట్రాక్టర్‌ను ఢీకొట్టిన కారు ఒకరి మృతి

**ధర్మపురి,మే 14(వుదయం ప్రతినిధి):**



అతివేగం ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. పెళ్లి వేడుకకు వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమా దంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా,మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి.ఈ విషాద ఘటన ధర్మపురి మండలం రాయ లపట్నం శివారులో గురువారం చోటుచేసుకుంది.పోలీసుల కథ నం ప్రకారం ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన తరా ళ్ళ రాయమల్లు(55), కోడి ప్రవీణ్,గోపాల.మొగిలి,గోపాల. రాజయ్య లు కలిసి తరాళ్ళ ప్రవీణ్ కుమార్ కారులో హాజీపూర్‌కు ఒక వివాహ వేడు క నిమిత్తం బయలుదేరారు. రాయప ట్నం శివారులోని హను మాన్ విగ్రహం సమీపానికి చేరుకో గానే,కారు డ్రైవర్ ప్రవీణ్ అతివే గంగా,అజాగ్రత్తగా నడప దంతో కారు నియంత్రణ తప్పింది. రోడ్డు కు కుడివైపున ఉన్న కిషన్ చికెన్ సెంట ర్ ముందు ఆపి ఉంచిన ట్రాక్టర్‌ను కారు బలంగా ఢీకొట్టిం ది. ఆ వేగానికి పక్కనే ఉన్న ఒక యాక్టివా స్కూటీ, హోండా షైన్ బైక్ కూడా ధ్వంసమయ్యాయి.ఈ ప్రమాదంలో కారు ముందు సీటులో కూర్చున్న తరాళ్ళ రాయమల్లు తలకు, శరీరానికి తీవ్ర గాయాలు కావడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. కారులో ఉన్న మిగతా వారికి కూడా గాయాలయ్యాయి. సమాచారం అందు కున్న పోలీసు లు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని,108 అంబులెన్స్ ద్వారా గాయపడిన వారిని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుడు కోడి ప్రవీణ్ ఇచ్చిన ఫిర్యా దు మేరకు కేసు నమోదు చేసి దర్యా ప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేష్ తెలి పారు.

# కాకమన్‌పల్లిలో బడిబాట ర్యాలీ

## ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని అవగాహన

**జన్నారం, మే 14**
**(వుదయం విలేఖరి)**



విద్యా వారోత్సవాల్లో భాగంగా గురువారం ఎంపీపీఎస్ కమాన్‌పల్లి, జెడ్పీఎస్ఎస్ కమాన్‌పల్లి ఆధ్వర్యంలో బడిబాట ర్యాలీ నిర్వహించారు.పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, బడి ఈడు పిల్లలు ఒక్కరూ బయట ఉండొద్దని నినాదాలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. పాఠశాలకు 90% హాజరుతో ప్రశంసా పత్రం అందుకున్న ఉపాధ్యాయుడు శ్రీనివాస్ తెలంగాణ రైజింగ్‌లో భాగంగా విద్యాశాఖ అందిస్తున్న ప్రశంసా పత్రాన్ని ఎంపీపీఎస్ కామన్‌పల్లి ఉపాధ్యాయుడు ఎస్.శ్రీనివాస్ అందుకున్నారు. ఎంపీపీఎస్‌లో ప్రధానోపాధ్యాయులు గా పనిచేస్తున్న శ్రీనివాస్ 90శాతం పైగా హాజరుతో విధి నిర్వహణలో అత్యుత్తమ నిబద్ధత చూపినందుకు ఈ గుర్తింపు లభించింది.దాదాపు ప్రతి పని దినం పాఠశాలకు హాజరై విద్యార్థులకు,తోటి ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పేరం శ్రీనివాస్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. శ్రీనివాస్,శఫీక్,జాడి రాజన్న,ప్రకాష్, తల్లిదండ్రులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# కళాశాల అభివృద్ధికి కృషి చేస్తా : మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్

## ప్రభుత్వ విద్యాసంస్థలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**మంథని, మే 14**
**(వుదయం ప్రతినిధి):**



మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను మరింత అభివృద్ధి చేసేందుకు తన శాయశక్తులా కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అన్నారు. గురువారం కళాశాలలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జరిగిన పేరెంట్ టీచర్ మీటింగ్‌లో వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. అన్ని సౌకర్యాలు కలిగిన ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాల అభివృద్ధి కోసం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఇప్పటికే నిధులు కేటాయించారని తెలిపారు. మంత్రి సహాయ సహకారాలతో కళాశాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్న ఈ ప్రభుత్వ కళాశాల విద్యార్థినులు జిల్లాలో మొదటి స్థానం సాధించడం అభినందనీయమన్నారు. లక్షల రూపాయలు ఖర్చు చేసి కార్పొరేట్ కళాశాలల్లో చదివే బదులు, అదే స్థాయిలో నాణ్యమైన విద్య అందిస్తున్న ప్రభుత్వ విద్యాసంస్థలను తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. అనంతరం అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బాలోజీ, అధ్యాపకులు రావుల తిరుమల్, శశాంక్, శ్రీదేవి, నగేష్, ఎల్ఆర్‌కే రెడ్డి, సబిత, మౌనిక, సిబ్బంది బియ్యబాని, అనసూయ, విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చక్కని ఆరోగ్యం

# చర్మ సౌందర్యాన్ని తగ్గించకుండా..!



చక్కగా డ్రస్ చేసుకొని, మేకప్ వేసుకొని ఆఫీస్‌కి వస్తాం.. ఏసీలో కూర్చుంటాం కదా.. మేకప్ తరిగిపోదు.. అందం చెరిగిపోదు.. అనుకుంటాం. కానీ మధ్యాహ్నమయ్యే సరికి ముఖం కళ తప్పుతుంది.. ఇక సాయంత్రం ఇంటికెళ్లే ముందు ఓసారి అద్దంలో చూసుకున్నామంటే ముఖం నిర్జీవమైనట్లుగా, జుట్టు జిడ్డుగా మారినట్లుగా కనిపిస్తుంది. అసలెందుకిలా అనుకుంటున్నారా? ఇదంతా 'ఆఫీస్ ఎయిర్' ప్రభావమే అంటున్నారు నిపుణులు. మూసి ఉన్న ఆఫీస్ గదుల్లో ఉండే ప్రతికూల వాతావరణం అందాన్ని, జుట్టు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని చెబుతున్నారు. మరి, దీన్నుంచి ఎలా బయటపడాలో తెలుసుకుందాం రండి..

ఆఫీసుల్లో ఏర్పాటుచేసే ఏసీల వల్ల ఆయా గదులు పూర్తిగా మూసి ఉంటాయి.. దీంతో లోపలి గాలి బయటికి, బయటి గాలి లోపలికి ప్రసరించదు. ఇలా వెంటిలేషన్ లేకపోవడం వల్ల ఆ వాతావరణంలోని తేమ స్థాయిలు తగ్గిపోతాయి. దీనివల్ల చర్మంలోని తేమ కూడా ఆవిరైపోయి పొడిబారిపోతుంది. ఇలా శరీరం డీహైడ్రేషన్‌కి గురవడం వల్ల చర్మం, జుట్టుపై వివిధ రకాలుగా ప్రతికూల ప్రభావం పడుతుందంటున్నారు నిపుణులు. ఈ పొడి గాలి వల్ల చర్మం, కుదుళ్లలో ఎక్కువ మొత్తంలో నూనెలు విడుదలవుతాయి. తద్వారా చర్మం, కుదుళ్లు జిడ్డుగా మారి.. ముఖంపై మొటిమలు రావడం, జుట్టు నిర్జీవంగా తయారవడం.. వంటి లక్షణాలు కనిపిస్తాయని చెబుతున్నారు నిపుణులు. ఈ ప్రతికూల వాతావరణ పరిస్థితి కొంతమందిలో చర్మంపై వాపు, ఎగ్జిమా.. వంటి సమస్యలకూ దారితీయచ్చంటున్నారు. ఇలాంటి వాతావరణంలో ఎక్కువ రోజులు పనిచేయడం వల్ల చిన్న వయసులోనే వృద్ధాప్య ఛాయలు దరిచేరే ప్రమాదం ఉంటుందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో ముఖంపై ముడతలు, గీతలు రావడం వంటివి గమనించచ్చంటున్నారు. ఆఫీస్ వాతావరణంలో ఉండే పొడి గాలి జుట్టు కుదుళ్లు తేమను కోల్పోయేలా చేస్తుంది. తద్వారా దురద రావడం, అక్కడి చర్మం పొలుసులుగా ఊడిపోవడం, చుండ్రు సమస్య రావడం.. వంటివి జరుగుతాయని చెబుతున్నారు నిపుణులు. మేకప్ పైనా ఈ పొడి గాలి ప్రభావం చూపుతుందట! ఇది ఫౌండేషన్, పౌడర్‌ను సెపరేట్ చేసి.. మేకప్ మచ్చలు మచ్చలుగా కనిపించేలా చేస్తుందట. మూసి ఉన్న గదుల్లో తాజా గాలి ఉండదు. ఫలితంగా స్కిన్ టోన్ మరింత డల్‌గా మారే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

అలాగే ఈ గాలి కారణంగా కొంతమందిలో కళ్ల కింద వాపు వచ్చే అవకాశం కూడా ఉంటుందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో ఆఫీస్‌లోని గాలి చర్మ సౌందర్యాన్ని దెబ్బతీయకుండా కొన్ని జాగ్రత్తలు పాటించాలంటున్నారు నిపుణులు. తేమ శాతం ఎక్కువగా ఉన్న సౌందర్యోత్పత్తుల్ని బ్యూటీ రొటీన్‌లో చేర్చుకోవాలి. ఈ క్రమంలో హైడ్రేటింగ్ సీరమ్స్, ఫేస్ ఆయిల్స్, సన్‌స్క్రీన్ లోషన్లు.. మొదలైనవి సంబంధిత నిపుణుల సలహాతో ఎంచుకోవడం మంచిదని చెబుతున్నారు. మేకప్ వేసుకునే వారు హైడ్రేటింగ్ సెట్టింగ్ స్ప్రే వాడడం మంచిదంటున్నారు. ఇది మేకప్‌ను లాక్ చేసి పొడిబారిపోకుండా చేస్తుందట. ఫలితంగా రోజంతా తాజాగా కనిపించచ్చు. అలాగే ఫేషియల్ మిస్ట్‌ని వెంటే ఉంచుకోవాలి. దీంతో అప్పుడప్పుడూ ముఖంపై స్ప్రే చేసుకుంటే రోజంతా తేమగా, తాజాగా ఉండచ్చు. వీలైతే ఓ చిన్న పోర్టబుల్ హ్యూమిడిఫైయర్‌ని డెస్క్‌పై ఏర్పాటుచేసుకుంటే ఇది గాల్లోని తేమను పెంచి.. చర్మం, జుట్టు కుదుళ్లు పొడిబారకుండా సంరక్షిస్తుంది అని చెబుతున్నారు. అవసరమైతే ఇందులో పోసే నీటితో పాటు కొన్ని చుక్కల ఏదైనా అత్యవసర నూనె వేస్తే ఆ ప్రదేశం పరిమళభరితంగానూ మారుతుంది అంటున్నారు. అలాగే రోజంతా నీళ్లు ఎక్కువగా తాగడం, నీటి శాతం అధికంగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. ఆఫీస్‌లోని పొడి గాలి ప్రభావం చర్మంపై పడకుండా ఉండాలంటే.. సన్‌స్క్రీన్ రాసుకోవడం తప్పనిసరి అంటున్నారు నిపుణులు. వృద్ధాప్య ఛాయలు దరిచేరకుండానూ ఇది కాపాడుతుందని చెబుతున్నారు. గాల్లో తేమ శాతాన్ని పెంచుతూనే, గాలిని శుద్ధి చేసే స్నేక్‌ప్లాంట్ వంటి మొక్కల్ని పని ప్రదేశంలో ఏర్పాటుచేసుకోవడం కూడా మంచిది అంటున్నారు నిపుణులు. అయితే ఇన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. చర్మ, జుట్టు సమస్యలు వేధిస్తున్నట్లయితే వైద్యులను సంప్రదించి తగిన సలహాలు, సూచనలు పాటించడం ఉత్తమం అని చెబుతున్నారు.

# మందార టీతో ఎన్నో లాభాలు

వేసవిలో అధిక వేడి, చెమటలు, అలసట కారణంగా చాలా మంది ఒత్తిడి, చిరాకు, తలనొప్పి, జీర్ణ సమస్యలతో ఇబ్బంది పడుతుంటారు. అలాంటి సమయంలో సహజసిద్ధమైన చల్లదనాన్ని ఇచ్చే పానీయాలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఈ క్రమంలో మందార టీ ఆరోగ్యానికి మేలు చేసే మంచి ఎంపికగా మారింది. ఆయుర్వేదంలో కూడా మందారాన్ని ఔషధ గుణాలున్న మొక్కగా భావిస్తారు. ఎర్ర మందార పువ్వులతో చేసే ఈ టీ శరీరాన్ని తేలికగా ఉంచి, వేసవి వేడి వల్ల కలిగే అసౌకర్యాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. ఒత్తిడి, అలసట తగ్గింపు



వేసవిలో శరీరం త్వరగా అలసిపోవడం సాధారణం. మానసిక ఒత్తిడి కూడా పెరుగుతుంది. మందార టీ తాగితే మనసుకు ప్రశాంతత లభించి, శరీరానికి రిలాక్స్ కలుగుతుందని చెబుతున్నారు. దీని తేలికపాటి సువాసన, రుచి మూడ్‌ను ఫ్రెష్‌గా ఉంచడంలో సహాయపడతాయి. అధిక రక్తపోటుతో బాధపడేవారికి మందార టీ ఉపయోగకరమని నిపుణులు చెబుతున్నారు. ఇది రక్తనాళాలను సడలించి రక్తప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అలాగే ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో సహాయపడతాయి.

బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నవారికి కూడా మందార టీ మంచి ఎంపికగా భావిస్తున్నారు. ఇది శరీర జీవక్రియను మెరుగుపరచి, అదనపు నీరు, ఉప్పును బయటకు పంపడంలో సహాయపడుతుంది. కేలరీలు తక్కువగా ఉండటంతో డైట్ ఫాలో అయ్యేవారు కూడా దీన్ని తీసుకోవచ్చు. కొన్ని అధ్యయనాల ప్రకారం మందార టీ ఇన్సులిన్ స్పందనను మెరుగుపరచడంలో సహాయపడవచ్చని చెబుతున్నారు. అలాగే రోగనిరోధక శక్తిని పెంచి, కాలేయ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని నమ్మకం ఉంది. ఎండిన మందార పువ్వులను వేడి నీటిలో 5 నుంచి 7 నిమిషాల పాటు నానబెట్టాలి లేదా మరిగించాలి. తర్వాత వడకట్టి తాగాలి. రుచికోసం తేనె లేదా కొద్దిగా నిమ్మరసం కలుపుకోవచ్చు. అయితే ఏదైనా మూలికా పానీయాన్ని తరచుగా తీసుకునే ముందు ఆరోగ్య నిపుణుల సలహా తీసుకోవడం మంచిది. ముఖ్యంగా గర్భిణీలు, తక్కువ రక్తపోటు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి.

# బంగాళదుంపలు త్వరగా ఉడకాలంటే..



భారతీయ వంటల్లో బంగాళదుంపలకు ప్రత్యేక స్థానం ఉంది. కూరలు, చాట్, స్నాక్స్ ఇలా ఎన్నో వంటల్లో వీటిని ఉపయోగిస్తారు. అయితే, బంగాళదుంపలు ఉడకడానికి ఎక్కువ సమయం పడటం చాలామందికి ఇబ్బందిగా ఉంటుంది. కానీ కొన్ని సులభమైన కిచెన్ టిప్స్ పాటిస్తే బంగాళదుంపలను త్వరగా, సులభంగా ఉడకబెట్టొచ్చు. బంగాళదుంపలను పూర్తిగా ఉడకబెట్టడం కంటే సగం లేదా చిన్న ముక్కలుగా కట్ చేసి ఉడకబెడితే అవి త్వరగా ఉడుకుతాయి. ఇలా చేయడం వల్ల వేడి లోపలికి త్వరగా చేరి తక్కువ సమయంలోనే మెత్తగవుతాయి. చాలామంది చల్లటి నీటిలో బంగాళదుంపలు వేసి ఉడకబెడతారు. కానీ ముందుగా నీటిని వేడి చేసి అందులో బంగాళదుంపలు వేస్తే అవి త్వరగా ఉడుకుతాయి. ఇది గ్యాస్ కూడా ఆదా చేస్తుంది. కుక్కర్‌లో ఎక్కువ నీరు పోస్తే ఉడకడానికి ఎక్కువసమయం పడుతుంది. తక్కువనీటితో 2 నుంచి 3విజిల్స్ వచ్చే వరకు ఉడికిస్తే సరిపోతుంది. పెద్ద బంగాళదుంపలైతే మధ్యలో చిన్న గాటు పెట్టితే ఆవిరి లోపలికి చేరి త్వరగా ఉడుకుతుంది. ఉడకబెట్టే నీటిలో కొద్దిగా ఉప్పు వేస్తే బంగాళదుంపలు త్వరగా ఉడుకుతాయి. ఇది చాలా కాలంగా వంటల్లో ఉపయోగిస్తున్న సులభమైన చిట్కా. కుక్కర్ లేకుండా ఉడకబెడుతున్నప్పుడు గిన్నెకు మూత పెట్టాలి. దీంతో ఆవిరి బయటకు పోకుండా ఉండి బంగాళదుంపలు త్వరగా ఉడుకుతాయి. నీరు మరిగిన తర్వాత మంటను మధ్యస్థంగా ఉంచితే మంచి ఫలితం ఉంటుంది. ఈ చిన్న చిన్న కిచెన్ టిప్స్ పాటిస్తే బంగాళదుంపలు తక్కువ సమయంలోనే ఉడికి, మీ వంట కూడా త్వరగా పూర్తవుతుంది.

# ఆమ్లా పానీయం చేద్దామా!

ఇది ఉసిరికాయల సీజన్. ఈ కాలంలో వీటితో చిక్కటి పానీయం చేసి ఉంచితే.. నచ్చినప్పుడల్లా తాగొచ్చు. ఇది రుచి, ఆరోగ్యం కూడా.. కావలసినవి: ఉసిరికాయలు, పంచదార – కిలో చొప్పున, నీళ్లు – 2 కప్పులు, నిమ్మరసం – 2 టేబుల్ స్పూన్లు, డ్రై జింజర్ పౌడర్ – టేబుల్ స్పూన్, ఉప్పు – చిటికెడు, పొటాషియం మెటాబైసల్ఫైట్ – ఒక గ్రామ్, తయారీ: ఉసిరికాయలను కడిగి, గింజలు తీయాలి. కప్పు నీళ్లు చేర్చి మెత్తగా గ్రైండ్ చేయాలి. దాన్ని పల్చటి వస్త్రంలో వడకట్టాలి. ఈ ఆమ్లా రసాన్ని ప్యాన్‌లోకి తీసి.. పంచదార, కప్పున్నర నీళ్లు జతచేసి మధ్యస్థమైన సెగ మీదుంచాలి. పంచదార కరిగాక.. సిమ్ చేయాలి. ఏడెనిమిది నిమిషాల తర్వాత.. సెగ తీసేయాలి. పూర్తిగా చల్లారాక.. నిమ్మరసం, డ్రై జింజర్ పౌడర్, ఉప్పు, పొటాషియం మెటాబైసల్ఫైట్ (దీన్ని స్క్వాష్, సిరప్, కాన్సన్‌ట్రేట్ డ్రింక్స్ మొదలైన వాటిలో త్వరగా పాడవకుండా ఎక్కువ రోజులు నిల్వ ఉండేందుకు ఉపయోగిస్తారు. ఇది బ్యాక్టీరియా, ఫంగస్ పెరగకుండా అడ్డుకుంటుంది. రంగు మారకుండా, రుచి చెడకుండా కాపాడుతుంది) కలపాలి. ఈ చిక్కటి పానీయాన్ని తడి లేని పొడి సీసాలో నింపి.. రిఫ్రిజిరేటర్‌లో భద్రం చేసుకోవాలి. ఐదారు నెలలు నిలవుంటుంది. తడి లేని స్పూన్ వాడాలి. తాగదలచినప్పుడు గ్లాసు నీళ్లలో 2 టేబుల్ స్పూన్ల ఆమ్లా కాన్సన్‌ట్రేట్ కలిపితే సరిపోతుంది.




# మనకీ.. పాపాయి ఉత్పత్తులు!

చిన్నపిల్లలు ఇంట్లో ఉన్నారా? వాళ్ల సంరక్షణ కోసం ఎంచి ఎంచి ఉత్పత్తులు వాడతాం కదూ! కొన్నిసార్లు నప్పక పక్కన పెట్టేస్తుంటాం కూడా. వాటిని పడేయడమేనా? ఇలా వాడి చూడండి. స్నానం చేశాక బేబీ ఆయిల్‌ని చర్మానికి పట్టించండి. మంచి మాయిశ్చరైజర్‌లా పనిచేస్తుంది. కళ్లు అందంగా కనిపించాలంటూ కాటుక, మస్కారా వాడుతుంటాం. చెదరొద్దని వాటర్‌ప్రూఫ్‌వి ఎంచుకుంటాం. కానీ తొలగించేటప్పుడే సమస్య కదూ! దూదిమీద కొన్ని చుక్కలు బేబీ ఆయిల్ వేసి, కళ్లమీద అద్దండి. తరవాత మెత్తని వస్త్రంతో రుద్దుతూ తుడిస్తే సరి. ఈ కాలం చెమటకి జుట్టు త్వరగా జిడ్డుగా మారుతుంది. అన్నిసార్లూ తలస్నానం చేసే ఓపికేమో ఉండదు. అలాంటప్పుడు బేబీ పౌడర్‌ని తలమీద చల్లి, మృదువుగా మాడు మీద రుద్దండి. ఇది జిడ్డుని పీల్చేసి, జుట్టు మెరుస్తూ కనిపించేలా చేస్తుంది. మేకప్‌ని తొలగించడానికి రిమూవింగ్ వైప్స్‌ని వాడుతున్నారా? వాటిలోని రసాయనాలు చర్మానికి చేటు చేసేవే. బదులుగా బేబీ వైప్స్ వాడి చూడండి. మేకప్ తొలగుతుంది. ముఖానికీ హాని ఉండదు. మేకప్ బ్రష్‌ల శుభ్రతకీ రసాయనాలుండే ఉత్పత్తులకు బదులుగా బేబీ షాంపూ ప్రయత్నించడం మేలు. దీంతో రసాయనాలు బ్రష్‌ల ద్వారా ముఖమ్మీదకి చేరతాయన్న బెంగ ఉండదు. ఈ కాలం చెమటకి ఇన్‌ఫెక్షన్లు, చర్మం ఎరుపెక్కడం మామూలే కదూ! పిల్లల డైపర్ రాష్ క్రీమ్ రాసి చూడండి. చక్కగా పనిచేస్తుంది. షూ వేసుకునే అలవాటుందా? చెమటకు పాదాలు దుర్వాసన వస్తుంటాయి కదూ! ఈసారి ఈ డైపర్ రాష్ క్రీమ్ పట్టించి, ఆరాక షూ వేసుకోండి. దుర్వాసన బెడద ఉండదు.



# ఇలా దువ్వితే.. జుట్టు రాలదట..!

జుట్టును అదే పనిగా దువ్వుకుంటే ఎక్కువగా రాలిపోతుందనుకుంటాం.. అందుకే ఏదో అలా పైపైన దువ్వుకుని జడ వేసేసుకుంటాం. అయితే ఇలా చేయడం వల్ల కూడా చిక్కులు కట్టి జుట్టు రాలిపోతుంటుంది. అందుకే హడావిడిగా కాకుండా.. కుదుళ్ల నుంచి చివర్ల దాకా నెమ్మదిగా జుట్టును దువ్వుకోవాలంటున్నారు నిపుణులు. సాధారణంగా మనం రోజూ జుట్టు దువ్వుకునే క్రమంలో సుమారు 50 నుంచి 100 వెంట్రుకల దాకా రాలిపోతాయంటున్నారు నిపుణులు. అయితే కాస్త సమయం వెచ్చించి నెమ్మదిగా దువ్వుకోవడం వల్ల జుట్టు రాలే సమస్య క్రమంగా తగ్గుతుందని చెబుతున్నారు. కుదుళ్లలో సహజసిద్ధమైన నూనెల్ని విడుదల చేసే సెబేషియస్ గ్రంథులుంటాయి. దువ్వే క్రమంలో అవి ప్రేరేపితమై అవసరమైన మొత్తంలో నూనెల్ని విడుదల చేస్తాయట. ఫలితంగా కుదుళ్లు, జుట్టు తేమను కోల్పోకుండా ఉంటాయి. ఇది జుట్టు పెరుగుదలకు దోహదం చేస్తుందంటున్నారు నిపుణులు. జుట్టులో దుమ్ము–ధూళి చేరి.. సరిగ్గా దువ్వకపోతే చిక్కులు కట్టినట్లుగా తయారవుతుంది. జుట్టు రాలడానికి ఇదీ ఓ కారణమే! కాబట్టి ఇలాంటప్పుడు చిక్కులు తొలగిస్తూ జుట్టును దువ్వుకోవడం వల్ల జుట్టు రాలకుండా ఉండడంతో పాటు వెంట్రుకలు–కుదుళ్లలో చిక్కుకున్న దుమ్ము–ధూళి కూడా తొలగిపోతాయంటున్నారు నిపుణులు. జుట్టు దువ్వుకోవడం మంచిదన్నాం కదా అని ఎలా పడితే అలా.. ఎంతసేపు పడితే అంతసేపు దువ్వుకోవడం కూడా మంచిది కాదంటున్నారు నిపుణులు. దువ్వెన కుదుళ్లకు తాకేలా, వెంట్రుకల్లో చిక్కులు తొలగించుకుంటూ పైనుంచి కింది వరకు నెమ్మదిగా దువ్వుకోవాలి. ఈ క్రమంలో చెక్కతో చేసిన ప్యాడిల్ బ్రష్/దువ్వెన ఉపయోగిస్తే వెంట్రుకలు, కుదుళ్లు డ్యామేజ్ కాకుండా ఉంటాయంటున్నారు నిపుణులు. తడిగా ఉన్న జుట్టును ఆరాక దువ్వుకుందాంలే అని వదిలేస్తుంటారు చాలామంది. తద్వారా వెంట్రుకలు చిక్కులు కట్టే అవకాశం ఉంటుంది. అందుకే తడిగా ఉన్న జుట్టును ఇలా దువ్వుకోవాలి. తలస్నానం చేశాక కండిషనర్ రాసుకోవాలి. ఒకవేళ ఈ అలవాటు లేనివారు దీన్ని వదిలేయచ్చు. ఇప్పుడు బ్రిజిల్స్ మధ్య గ్యాప్ ఎక్కువగా ఉన్న, చివర్ల వద్ద మృదువైన బొడిపెల్లా ఉన్న దువ్వెన తీసుకొని కుదుళ్ల వద్ద నుంచి చివర్ల దాకా దువ్వుతూ రావాలి. ఈ క్రమంలో ఎక్కడైనా చిక్కులు కట్టినట్లు అనిపిస్తే వేళ్లతో వాటిని తొలగించాలి. చిక్కులన్నీ తొలగిపోయాక.. మరోసారి జుట్టును పైనుంచి కింది వరకు దువ్వుకుంటే సరిపోతుంది. తడి జుట్టు బలహీనంగా ఉంటుంది కాబట్టి చిక్కులు తొలగించుకునేలా దువ్వుకుంటే చాలు. జడ వేసుకున్నా, ముడేసుకున్నా, వదిలేసినా.. జుట్టు ఎక్కువగా చిక్కులు కట్టేది చివర్ల వద్దే.. కాబట్టి ముందుగా ఆ భాగంలో చిక్కులు తొలగించుకోవాలి. ఇందుకోసం జుట్టు మధ్య భాగం నుంచి కింది వరకు చిక్కులు తొలగించుకుంటూ నెమ్మదిగా దువ్వాలి. ఇప్పుడు ఇంకాస్త పై నుంచి కింది వరకు నెమ్మదిగా దువ్వుకుంటూ రావాలి. ఆ తర్వాత ఇంకాస్త పై నుంచి.. ఆఖరుగా కుదుళ్ల నుంచి కింది దాకా మరోసారి జుట్టు మొత్తాన్ని దువ్వాలి. ఇలా చేయడం వల్ల చిక్కులు తొలగిపోతాయి.. జుట్టు కూడా ఎక్కువగా రాలకుండా ఉంటుందంటున్నారు నిపుణులు.



# సంపూర్ణ ఆరోగ్యానికి.. పది సూత్రాలు!

ఆరోగ్యంగా ఉంటేనే ఏ పనైనా మనసు పెట్టి చేయగలుగుతాం. మరి, అలాంటి సంపూర్ణ ఆరోగ్యం మన సొంతం కావాలంటే చక్కటి పోషకాహారం తీసుకోవడమే కాదు.. తినే పద్ధతీ ముఖ్యమంటున్నారు పోషకాహార నిపుణులు. అలాగే ఆహారంతో పాటు వ్యాయామానికీ సమ ప్రాధాన్యం ఇవ్వాలంటున్నారు. ఈ క్రమంలో సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవాలంటే పాటించాల్సిన కొన్ని ప్రాథమిక సూత్రాల గురించి వాళ్లు ఏం చెబుతున్నారో తెలుసుకుందాం రండి..

1. తినడానికీ ఓ పద్ధతుంది.. కూర్చొనే తినాలి.. అది కూడా స్పూన్స్‌తో కాకుండా చేతులతో తినడం అలవాటు చేసుకోవాలి. అలాగే గబగబా భోజనం చేసేయడం కాకుండా.. బాగా నమిలి మనసు పెట్టి తినడం వల్ల ఒంటికి పడుతుంది అంటున్నారు నిపుణులు. 2. తినేటప్పుడు ఇతర విషయాల గురించి ఆలోచించడం మంచిది కాదు. పూర్తి దృష్టి ఆహారం పైనే ఉండాలి.



3. రోజువారీ ఆహారంలో భాగంగా నట్స్ తీసుకోవడం మంచిది. ఉదాహరణకు.. ఉదయం పూట బాదంపప్పులు/వాల్‌నట్స్, మధ్యాహ్నం వేరుశెనగ/జీడిపప్పులు వంటివి తీసుకోవచ్చు. 4. ఆయా సీజన్లలో లభించే ఆకుపచ్చ కాయగూరలు, ఆకుకూరలు ఆరోగ్యానికి మంచివి. 5. రాగులు, జొన్నలు.. వంటి చిరుధాన్యాలను కూడా రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంతో పాటు బరువును అదుపులో ఉంచుతాయి. 6. ప్రత్యేకించి ఇంట్లో తోడేసిన తాజా పెరుగు, మజ్జిగ తీసుకుంటే మంచిది. 7. అలాగే భోజనంలో కొద్దిగా నెయ్యి తీసుకోవడం కూడా మంచిదంటున్నారు నిపుణులు.


8. రోజూ అరగంట వ్యాయామం మనల్ని ఆ రోజంతా ఉత్సాహంగా ఉండేలా చేస్తుంది. కాబట్టి ఉదయం పూట చిన్న చిన్న వర్కవుట్స్ చేసేలా ప్రణాళిక వేసుకోవాలి. 9. ఎప్పుడు పడితే అప్పుడు పడుకోవడం, నిద్ర లేవడం కాకుండా.. దానికంటూ ఒక కచ్చితమైన సమయం పెట్టుకొని రోజూ అదే ఫాలో అవ్వాలి. 10. తినేటప్పుడు మొబైల్‌తో కాలక్షేపం, టీవీ చూడడం.. వంటివి తగ్గించుకుంటే మంచిది. ఎందుకంటే దీనివల్ల ఎంత తింటున్నామో, ఏం తింటున్నామో కూడా తెలియకుండా ఆహారం లాగించేస్తామట! ఫలితంగా ఆహారం రుచిని ఆస్వాదించకపోగా, బరువూ పెరిగే ప్రమాదం ఉంటుంది అంటున్నారు నిపుణులు.

## జియో ప్లాట్‌ఫామ్స్ ఎండీగా ఆకాశ్ అంబానీ

రిలయన్స్‌కు చెందిన డిజిటల్ సేవల సంస్థ జియో ప్లాట్‌ఫామ్స్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఆకాశ్ అంబానీ నియమితులయ్యారు. ఏప్రిల్ 9 నుంచి ఈ నియామకం అమల్లోకి వచ్చినట్లు కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. ఐదేళ్లకాలం పాటు ఆయన ఆపదవిలో కొనసాగుతారని మే 7న సమర్పించిన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీఓకు సన్నద్ధమవుతున్న వేళ ఈ నియామకం జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ ఏడాది మే నెలాఖరున లేదా జూన్‌లో ఐపీఓకు సంబంధించి ముసాయిదా పత్రాలను సెబీకి సమర్పించే అవకాశం ఉంది.




# అమెరికా దిగ్గజ సంస్థల్లో లేఆఫ్‌లు..!




ప్రముఖ నెట్‌వర్కింగ్ సంస్థ 'సిస్కో'.. మరోవిడత ఉద్యోగ కోతలను ప్రకటించింది. ఈ త్రైమాసికంలో దాదాపు 4,000 మందిని తొలగించాలని యోచిస్తున్నట్లు తెలిపింది (Cisco layoffs). ఇది మొత్తం సిబ్బందిలో 5 శాతం కంటే తక్కువని పేర్కొంది. దీర్ఘకాలిక వృద్ధికి సంబంధించిన రంగాల వైపు పెట్టుబడులను మళ్లించే ప్రయత్నంలో భాగంగానే ఈ మార్పులు ఉన్నాయని సీఈవో చక్ రాబిన్స్ వివరించారు. మరో వైపు.. మూడో త్రైమాసికంలో 12 శాతం వృద్ధితో 15.8 బిలియన్ డాలర్ల ఆదాయం సమకూరినట్లు కంపెనీ వెల్లడించింది. మైక్రోసాఫ్ట్ నేతృత్వంలోని లింక్డిన్ వందల సంఖ్యలో ఉద్యోగాలను తొలగించనుంది. మొత్తం ఉద్యోగుల్లో 5 శాతం అంటే దాదాపు 875 మందిని తొలగిస్తున్నట్లు తెలుస్తోంది. భవిష్యత్ అవసరాల దృష్ట్యా సంస్థాగతంగా నిలదొక్కుకునేందుకు పలు మార్పులు అమలుచేశామని ఈ అమెరికా సంస్థ ప్రతినిధి మీడియాకు వెల్లడించారు. మరోవైపు వాల్‌మార్ట్ 1000 మంది ఉద్యోగులను తొలగించనుంది లేక వేరే విభాగాలకు బదిలీ చేయనుంది. ఈ విషయాన్ని అమెరికాకు చెందిన ప్రముఖ సంస్థ వాల్‌మార్ట్ వెల్లడించింది. గ్లోబల్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రొడక్ట్ బృందాలను విలీనం చేయనుంది.


# వర్క్ ఫ్రమ్ హోమ్‌పై హర్షగోయెంకా పోస్ట్



పశ్చిమాసియా సంక్షోభం వేళ ప్రధాని మోదీ ప్రతిపాదించిన పలు పొదుపు చర్యలు పాటించేందుకు ఆర్‌పీజీ గ్రూప్ సిద్ధమైంది. దానిలో భాగంగా ఇప్పటికే ఉద్యోగులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఆ సంస్థ ఛైర్మన్ హర్ష గోయెంకా వెల్లడించారు. 'ప్రధానమంత్రి ఇచ్చిన పిలుపు తగ్గట్టుగా మా ఆర్‌పీజీ గ్రూప్ స్పందించింది. ఇతర కార్పొరేట్ సంస్థలు కూడా దానిని పాటిస్తాయని ఆశిస్తున్నాను'' అంటూ ఉద్యోగులకు జారీ చేసిన అంతర్గత అడ్వైజరీని గోయెంకా ఎక్స్ వేదికగా షేర్ చేశారు. విదేశీ ప్రయాణాలను కనిష్ఠస్థాయికి తగ్గించుకోవాలి.. దేశీయ విమాన ప్రయాణాలను గణనీయంగా తగ్గించుకోవాలి, నగరాల మధ్య రాకపోకలను సాధ్యమైనంత నివారించుకోవాలి. ఇంటినుంచి పనిచేయగల ఉద్యోగులను ఆ దిశగా ప్రోత్సహించాలి. నిత్యం జరిగే అంతర్గత సమీక్షలు, సమావేశాలను సాధ్యమైనంతగా వర్చువల్‌గా నిర్వహించాలి. ఉద్యోగులు కార్ పూలింగ్, ప్రజా రవాణా వైపు మొగ్గు చూపాలి. అలాగే ఎలక్ట్రిక్, హైబ్రిడ్ వాహనాలకు మారాలని గ్రూప్ కంపెనీలకు సూచించారు. అమెరికా–ఇరాన్ ఉద్రిక్తతలతో అంతర్జాతీయంగా ఇంధన సంక్షోభం నెలకొంది. చమురు ధరలు భగ్గుమంటున్నాయి. మన దిగుమతుల్లో చమురు, బంగారం కొనుగోలుకే అధిక భాగం విదేశీ మారక నిల్వలను వినియోగిస్తున్నాం.. వీటిని జాగ్రత్తగా ఖర్చుచేయాల్సిన అవసరముంది. ఇప్పటికే మోదీ సూచనలతో ప్రభుత్వపరంగా జరిగే వ్యయాన్ని కట్టడి చేసేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వాలు, సంస్థలు చర్యలు తీసుకునేందుకు ముందుకు వస్తున్నాయి. తమ సంస్థ ఉద్యోగులు తప్పకుండా వారంలో ఒకరోజు ఇంటినుంచి పనిచేయాలని షాదీ.కామ్ సీఈఓ అనుపమ్ మిత్తల్ ఇప్పటికే ప్రకటించారు.

# లాభాల్లో ముగిసిన దేశీయ మార్కెట్ సూచీలు

దేశీయమార్కెట్లు గురువారం భారీ లాభాల్లో ముగిశాయి. కనిష్ఠాల వద్ద కొనుగోళ్లు, అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలతో మన సూచీలు లాభాల్లో కదలాడాయి. బ్యాంక్, ఫార్మా, లోహ రంగ స్టాక్స్ రాణించడంతో నేటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 800 పాయింట్ల వరకు పెరిగింది. సెన్సెక్స్ ఉదయం 74,947 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ఒక దశలో 75,681 గరిష్ఠానికి చేరింది. చివరకు 789 పాయింట్ల లాభంతో 75,398 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 277 పాయింట్లు పెరిగి, 23,689 వద్ద ముగిసింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 95.73




వద్ద సెటిల్ అయింది. నిఫ్టీ సూచీలో అదానీ ఎంటర్‌ప్రైజెస్, సిప్లా, భారతీ ఎయిర్‌టెల్, ఎటర్నల్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ లాభాల్లో కదలాడాయి. ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, కోల్ ఇండియా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టీఎస్‌సీ స్టాక్స్ నష్టపోయాయి.
గురువారం ఆసియా మార్కెట్లు జపాన్ నిక్కీ, దక్షిణ కొరియా కొస్పి, హాంకాంగ్ హాంగ్‌సెంగ్ సూచీలు లాభాల్లో ట్రేడయ్యాయి. అలాగే అమెరికా–చైనా మధ్య చర్చలతో సానుకూల ఫలితాలు వస్తాయని మదుపర్లు ఆశిస్తున్నారు. చమురు ధరలు ఇప్పటికీ భగ్గుమనే అంటున్నా.. వారు ఈ చర్చలపైనే ఆశలు పెట్టుకున్నారు. టెలికాం ఆపరేటర్ భారతీ ఎయిర్‌టెల్ త్రైమాసిక ఫలితాలు సైతం నేటి లాభాలకు దోహదం చేశాయి.

# బంగారంపై భారీగా సుంకం




విదేశీ మారకపు ద్రవ్యాన్ని జాగ్రత్తగా వాడుకునేందుకు వీలుగా బంగారం కొనడాన్ని ఏడాదిపాటు ఆపేయాలని ప్రధాని మోదీ ప్రజలకు పిలుపు ఇచ్చిన 3 రోజుల్లోనే, విలువైన లోహాలపై దిగుమతి సుంకాలను భారీగా పెంచుతూ ప్రభుత్వం బుధవారం ఆదేశాలు ఇచ్చింది. ఇప్పటివరకు బంగారం, వెండిపై దిగుమతి సుంకం 6% కాగా, దీన్ని 15 శాతానికి పెంచుతూ ఆదేశాలిచ్చింది. ప్లాటినంపై సుంకం 6.4% నుంచి 15.4 శాతానికి పెరిగింది. ఫలితంగా ఒక్కరోజులోనే మేలిమి (24 క్యారెట్ల) బంగారం 10 గ్రాముల ధర రూ.9,000లకు పైగా పెరిగి రూ.1,66,250కు, కిలో వెండి ధర రూ.21,000లకు పైగా దూసుకెళ్లి రూ.2,99,000కు చేరింది. పసిడిపై ప్రాథమిక కస్టమ్స్ సుంకం 5% కాగా, ఇప్పుడు 10% అయ్యింది. దీనిపై వ్యవసాయ–మౌలిక వసతులు–అభివృద్ధి సెస్ 1% ఉండగా, 5% చేశారు. ఫలితంగా మొత్తం సుంకం 6% నుంచి 15 శాతానికి పెరిగింది. వస్తు సేవల పన్ను 3%లో మార్పు చేయలేదు. ఇది కూడా కలిపితే దేశీయంగా పసిడి–వెండిపై మొత్తం పన్ను 9.18% నుంచి 18.45 శాతానికి పెరిగింది. అంటే పన్నుభారం రెట్టింపును మించింది. పుత్తడి వినియోగంలో ప్రపంచంలోనే చైనా తరవాత రెండోస్థానంలో మనదేశం ఉంది. దేశీయంగా గనులు లేనందున, గిరాకీకి తగ్గట్లు మొత్తం బంగారాన్ని దిగుమతి చేసుకుంటున్నాం. ఇందుకోసం భారీగా అమెరికన్ డాలర్లు వెచ్చించాల్సి వస్తోంది. ముడిచమురు బిల్లు తరవాత, బంగారం దిగుమతి కోసమే అధికంగా డాలర్లలో చెల్లింపులు జరుగుతున్నాయి. విదేశీ మదుపర్లు మన స్టాక్ మార్కెట్ల నుంచి భారీగా పెట్టుబడులు ఉపసంహరించి, డాలర్ల రూపంలో పట్టుకెళ్తున్నందున, డాలర్‌కు గిరాకీ అధికమై.. రూపాయి మారకపు విలువ తగ్గిపోతోంది. బుధవారం డాలర్ విలువ రూ.95.66కి చేరడం గమనార్హం. పశ్చిమాసియా యుద్ధం వల్ల చమురు ధర పెరిగి, అందుకోసమూ భారీగా వ్యయం చేస్తున్నాం. అత్యవసరం కానందున.. బంగారం కొనుగోళ్లు తగ్గిస్తే, విదేశీ మారకపు ద్రవ్యాన్ని కొంతమేర కాపాడుకోవచ్చన్నది ప్రభుత్వ ఆలోచన. దిగుమతి సుంకం పెంచితే, ధర పెరిగి, పసిడి కొనుగోళ్లకు వెనకడుగు వేస్తారనే భావనతో ప్రస్తుతం సుంకాలు పెంచారు. గత ఆర్థిక సంవత్సరంలో దిగుమతి చేసుకున్న బంగారం–వెండి విలువ 102.5 బిలియన్ డాలర్లు (సుమారు రూ.9.74 లక్షల కోట్లు). 2024–25లో దిగుమతి చేసుకున్న మొత్తం కంటే ఇది 26.7% అధికం. మొత్తం దిగుమతుల్లో ఈ లోహాల బిల్లు వాటా 11.8% నుంచి 14 శాతానికి పెరిగింది. 2025–26లో 71.98 బి.డా. (సుమారు రూ.6.84 లక్షల కోట్లు) విలువైన 721.03 టన్నుల బంగారాన్ని మనదేశం అధికారికంగా దిగుమతి, చేసుకుంది. కిలో బంగారం సగటు విలువ 2024–25లో 76,617.48 డాలర్లు కాగా, 2025–26లో 99,825.38 డాలర్లకు చేరింది.

# టాటా మోటార్స్ డివిడెండ్ 200%




వాణిజ్య వాహన దిగ్గజం టాటా మోటార్స్, మార్చి త్రైమాసికంలో రూ.1,793 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది. 2024–25 ఇదే కాల లాభం రూ.1,340 కోట్లతో పోలిస్తే ఇది 33.8% అధికం. మొత్తం ఆదాయం సైతం రూ.21,863 కోట్ల నుంచి రూ.26,098 కోట్లకు పెరిగింది. మొత్తం వ్యయాలు మార్పు లేకుండా రూ.24,134 కోట్లుగా నిలిచాయి. సమీక్షిస్తున్న త్రైమాసికంలో వాహనాల టోకు అమ్మకాలు 1.32 లక్షలకు చేరుకున్నాయి. ఏడాది కిందటి జనవరి–మార్చితో పోలిస్తే ఇవి 25% అధికం.
కార్మిక చట్టాల ప్రభావం: పూర్తి ఆర్థిక సంవత్సరాని (2025–26)కి సంస్థ నికర లాభం రూ.3,030 కోట్లుగా నిలిచింది. 2024–25 లాభం రూ.3,195 కోట్లు. కొత్త కార్మిక చట్టాల అమలు, విభజన సంబంధిత వ్యయాల కారణంగా ఈసారి లాభం కాస్త తగ్గింది. టాటా మోటార్స్ కాస్తా టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్, టాటా మోటార్స్(ఇది వాణిజ్య వాహన విభాగం)గా విడిపోయిన సంగతి తెలిసిందే. మొత్తం ఆదాయం మాత్రం రూ.58,217 కోట్ల నుంచి రూ.83,855 కోట్లకు చేరుకుంది. 2025–26లో వాహన టోకు అమ్మకాలు 2024–25తో పోలిస్తే 14% వృద్ధితో 4.28 లక్షలకు చేరుకున్నాయి.
మందగమనం కనిపించొచ్చు: వాఘ్ 2025–26లో వాణిజ్య వాహన పరిశ్రమలో స్పష్టమైన మార్పు కనిపించిందని, కొవిడ్ పరిణామాలకు ముందు నాటి గరిష్ఠస్థాయిలను అధిగమించాయని టాటా మోటార్స్ ఎండీ, సీఈఓ గిరీశ్ వాఘ్ పేర్కొన్నారు. అంతర్జాతీయ అనిశ్చితులున్నా.. ప్రస్తుతం కూడా గిరాకీ సంబంధిత మూలాలు బలంగానే ఉన్నాయని, అయితే స్వల్పకాలంలో కాస్త మందగమనం కనిపించొచ్చన్నారు.
రూ.2 ముఖ విలువ గల ఒక్కో షేరుపై రూ.4 (200%) తుది డివిడెండును బోర్డు డైరెక్టర్లు సిఫారసు చేశారు.




## ముంబయి 'కెప్టెన్సీ'లో మళ్లీ మార్పు?



ఐపీఎల్ 2026 సీజన్ ప్లేఆఫ్స్ రేసు నుంచి వైదొలిగిన ముంబయి ఇండియన్స్ నామమాత్రమైన మ్యాచుల్లో ఆడనుంది. ఇవాళ పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది. మరోవైపు పంజాబ్‌కిది కీలక పోరు. ధర్మశాల వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. అయితే, ముంబయి జట్టుకు కొత్త సారథి వచ్చే అవకాశం ఉంది. రెగ్యులర్ సారథి హార్దిక్ పాండ్యతోపాటు తాత్కాలిక కెప్టెన్‌గా వ్యవహరించిన సూర్యకుమార్ యాదవ్ అందుబాటులో ఉండకపోవచ్చని వార్తలు వస్తున్నాయి. గాయం కారణంగా ఇప్పటికే గత రెండు మ్యాచులకు పాండ్య దూరమైన సంగతి తెలిసిందే. సూర్య కూడా పంజాబ్‌తో ఆడకపోవచ్చని సమాచారం. ఈ క్రమంలో పంజాబ్‌తో పోరుకు సీనియర్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా లేదా తెలుగు కుర్రాడు తిలక్ వర్మలో ఒకరికి జట్టు పగ్గాలు అప్పగించనున్నట్లు ముంబయి క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. ముంబయి ఇండియన్స్‌కు ఐదు టైటిళ్లను అందించిన రోహిత్ శర్మ నాయకత్వం చేపట్టే అవకాశాలు కష్టమే.


# టీమ్‌ఇండియా 'A' కెప్టెన్‌గా

## తెలుగు కుర్రాడు.. వైభవ్ సూర్యవంశీకి చోటు





భారత్–ఎ జట్టు ముక్కోణపు సిరీస్ కోసం జూన్‌లో శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. జూన్ 9 నుంచి ప్రారంభంకానున్న ఈ ట్రై సిరీస్‌లో భారత్ ఎ, శ్రీలంక ఎ, అఫ్గానిస్థాన్ ఎ జట్లు తలపడనున్నాయి. ఈ సిరీస్ కోసం భారత సెలక్షన్ కమిటీ జట్టును ఎంపిక చేసింది. తెలుగు కుర్రాడు తిలక్ వర్మకు కెప్టెన్సీ పగ్గాలు అప్పగించారు. వైస్ కెప్టెన్‌గా రియాన్ పరాగ్‌ను ఎంపిక చేశారు. టీనేజీ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి ఈ జట్టులో చోటు దక్కింది. ఈ ముక్కోణపు సిరీస్‌లో ప్రతి జట్టు మిగతా రెండు జట్లతో రెండేసి మ్యాచ్‌లు ఆడతాయి. టాప్–2లో నిలిచిన జట్లు ఫైనల్‌లో తలపడతాయి. మ్యాచ్‌లన్నింటికీ దంబుల్లా ఆతిథ్యమివ్వనుంది. ముక్కోణపు పోరు ముగిసిన తర్వాత భారత్–ఎ, శ్రీలంక–ఎ రెండు మల్టీ డే మ్యాచ్‌లు ఆడతాయి. గాలెలో జరిగే ఈ మ్యాచ్‌లకు త్వరలో జట్టును ప్రకటిస్తామని బీసీసీఐ పేర్కొంది. ముక్కోణపు సిరీస్‌కి భారత్–ఎ జట్టు: తిలక్ వర్మ (కెప్టెన్), ప్రియాంశ్ ఆర్య, వైభవ్ సూర్యవంశీ, రియాన్ పరాగ్ (వైస్ కెప్టెన్), ఆయుష్ బదోని, నిశాంత్ సింధు, హర్ష్ దూబే, సూర్యాంశ్ షెడ్గే, ప్రభ్‌సిమ్రన్ సింగ్ (వికెట్‌కీపర్), కుమార్ కుషాగ్రా (వికెట్‌కీపర్), విప్రాజ్ నిగమ్, యశ్ ఠాకూర్, యుధ్వీర్ సింగ్, అంశుల్ కాంబోజ్, అర్షద్ ఖాన్. ఐపీఎల్ 2026 సీజన్ ఫైనల్ మే 31న జరగనుంది. తర్వాత కొన్ని రోజులకే టీమ్‌ఇండియా వరుస మ్యాచ్‌లతో బిజీబిజీ కానుంది. జూన్ 6 నుంచి టీమ్‌ఇండియా, అఫ్గానిస్థాన్ మధ్య ఏకైక టెస్టు మ్యాచ్ మొదలుకానుంది. అదే నెల 14 నుంచి అఫ్గాన్‌తోనే మూడు వన్డేలు ఆడనుంది. స్వదేశంలో జరగనున్న ఈ రెండు సిరీస్‌లకు మే 19న భారత టెస్టు, వన్డే జట్లను ఎంపిక చేసే అవకాశముందని వార్తలొస్తున్నాయి.

# లఖ్‌నవూతో మ్యాచ్.. ధోని నిర్ణయం అదేనా?




మే 15న లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో ఏకనా స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్ తలపడనుంది. ఈ మ్యాచ్‌లో క్రికెట్ దిగ్గజం ఎంఎస్ ధోని ఆడతాడని తొలుత వార్తలు వచ్చాయి. జట్టుతోపాటు ధోని కూడా లఖ్‌నవూ వెళ్లాడని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. మోకాలి గాయం నుంచి కోలుకుని ఫిట్‌గా ఉన్నాడని లఖ్‌నవూకు టికెట్ కూడా బుక్ అయిపోయిందని సీఎస్‌కే సీఈవో కాశీ విశ్వనాథ్ ఖరారు చేశారు. తాజాగా మాత్రం ధోని లఖ్‌నవూతో మ్యాచ్‌లో ఆడే అవకాశాలు లేవని తెలుస్తోంది. వరుసగా మూడు మ్యాచుల్లో గెలిచి ప్లేఆఫ్స్ రేసులో నిలిచిన చెన్నై.. జట్టు కూర్పును కదిలించకూడదన్న ఉద్దేశంతో ఉన్నట్లు సమాచారం. అందుకోసం ధోనినే లఖ్‌నవూతో జరిగే మ్యాచ్‌లో ఆడేందుకు నిరాకరించాడని సీఎస్‌కే వర్గాలు తెలిపాయి. చెపాక్ వేదికగా సన్‌రైజర్స్‌తో జరిగే మ్యాచ్‌లో సొంత అభిమానుల మధ్య 'తన చివరి' మ్యాచ్ ఆడేలా ప్లాన్ చేశాడని మరికొందరి వాదన. ఆ మ్యాచ్ తర్వాత రిటైర్‌మెంట్ ప్రకటిస్తాడనే చర్చా కొనసాగుతోంది. కీలక సమయంలో చెన్నై సూపర్ కింగ్స్‌కు షాక్ తగిలింది. గాయం కారణంగా మిగతా మ్యాచులకు జేమీ ఓవర్టన్ దూరమైనట్లు సీఎస్‌కే ప్రకటించింది. అతడు స్వదేశానికి తిరిగి వెళ్తాడని వెల్లడించింది. ప్రస్తుతం 11 మ్యాచుల్లో 6 విజయాలను నమోదు చేసిన చెన్నై మిగతా మూడింట్లో గెలిస్తే నాకౌట్ బెర్తును ఖరారు చేసుకొనేందుకు అవకాశం ఉంది. ఇలాంటి సమయంలో ఓవర్టన్ గైర్హాజరు సీఎస్‌కేపై ప్రభావం పడనుంది. అతడు ఈ సీజన్‌లో 14 వికెట్లు తీశాడు. మిడిల్ ఓవర్లలో చెన్నైకి ప్రధాన పేసర్‌గా మారాడు. అతడి స్థానంలో దక్షిణాఫ్రికాకు చెందిన డియాన్ ఫోరెస్టర్‌ను తీసుకుంది. కుడిచేతి వాటం పేసర్ అయిన ఫోరెస్టర్ ఎడమ చేతివాటం బ్యాటర్.

# ఆ బ్యాటరూ తక్కువేం కాదు: రహానే



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు చేతిలో ఓటమితో ప్లేఆఫ్స్ అవకాశాలను కోల్‌కతా నైట్‌రైడర్స్ మరింత సంక్లిష్టం చేసుకుంది. మిగతా మూడు మ్యాచుల్లో గెలిచినా.. నాకౌట్‌కు చేరుకోవడం కష్టమే. మిగతా జట్ల సమీకరణాలపై ఆధారపడాల్సి ఉంది. ఆర్సీబీపై ఓటమికి ప్రధాన కారణం విరాట్ కోహ్లితోపాటు దేవదత్ పడిక్కల్ అని.. అలాగే తమ ఫీల్డింగ్ ఇంకాస్త మెరుగ్గా ఉండాల్సిన అవసరం ఉందని కేకేఆర్ కెప్టెన్ అజింక్య రహానే వెల్లడించాడు. తీవ్ర ఒత్తిడి ఉండే మ్యాచుల్లో క్యాచులను వదిలేయడం సహజమే అయినప్పటికీ అవి విజయావకాశాలపై తీవ్ర ప్రభావం చూపిస్తాయని పేర్కొన్నాడు. కేకేఆర్ ఫీల్డర్లు విరాట్ కోహ్లీ, దేవదత్ పడిక్కల్ ఇచ్చిన క్యాచ్‌లను జారవిడిచారు. ''స్కోరు బోర్డుపై 190+ పరుగులు ఉండటంతో విజయం సాధించడం పెద్ద కష్టమేం కాదని భావించాం. ఈ పిచ్ అలాంటిది. మిడిల్ ఓవర్లప్పుడూ మా బ్యాటర్లు ఇదే చెప్పారు. సాధారణంగా మరో 10 లేదా 15 పరుగులు చేసి ఉంటే బాగుండేదన్న అభిప్రాయం చెబుతుంటారు. కానీ, మా బ్యాటర్లు చాలా కష్టపడి మంచి స్కోరు అందించారు. గత నాలుగు మ్యాచుల్లోనూ మా ఫీల్డర్లు చాలా అద్భుతంగా చేశారు. ఈ స్కోరును డిఫెండ్ చేయాలంటే మాత్రం క్యాచులను వదలకూడదు. మరీ ముఖ్యంగా ఛేజింగ్ అత్యంత ప్రమాదకారి విరాట్ కోహ్లీ ఇచ్చిన క్యాచ్‌ను మేం మిస్ చేశాం. అలాగే మరో బ్యాటర్ దేవదత్ పడిక్కల్ క్యాచ్‌నూ చేజార్చాం. వీరిద్దరూ మా నుంచి మ్యాచ్‌ను లాగేశారు. ఒకవేళ వారిని త్వరగా ఔట్ చేసి ఉంటే.. పరిస్థితి మాకు అనుకూలంగా మారేదేమో. కొత్తగా వచ్చిన బ్యాటర్ ఈ పిచ్‌పై ఆడటం తేలికేం కాదు. తీవ్ర ఒత్తిడి ఉండే ఐపీఎల్‌లో క్యాచ్‌లు వదిలేయడం జరుగుతూనే ఉంటుంది. కానీ, ఆ తప్పిదాలను పునరావృతం కాకుండా చూసుకోవాలి. కార్తిక్ త్యాగి అద్భుతమైన అవకాశాలను సృష్టించాడు. చాలా కష్టపడే ప్లేయర్.

# సెంచరీ కంటే.. మ్యాచ్‌ను ముగించడమే ముఖ్యం: విరాట్

ఐపీఎల్ 2026 సీజన్‌లోనూ డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అదరగొట్టేస్తోంది. పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. తాజాగా కోల్‌కతాపై సూపర్ విక్టరీ సాధించింది. విరాట్ కోహ్లీ అజేయ శతకంతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గానూ నిలిచాడు. ఐపీఎల్‌లో 9వ సెంచరీని నమోదు చేశాడు. అయితే, తనకు శతకం కంటే మ్యాచ్‌ను ముగించడమే అత్యంత ముఖ్యమైన విషయమని కోహ్లీ తెలిపాడు. ఒత్తిడి వల్ల మనలోని మెరుగైన ఆట బయటకు వస్తుందని అభిప్రాయపడ్డాడు. ''సెంచరీ తర్వాత పెద్దగా సంబరాలు చేసుకోలేదు. ఈ రెండు పాయింట్లు ఎంత ముఖ్యమో మాకు తెలుసు. జట్టు విజయంలో భాగం కావడం ఎప్పుడూ ఆనందమే. చివరివరకూ క్రీజ్‌లో ఉంటే గెలిచే అవకాశాలు ఎక్కువ. గత రెండు




మ్యాచుల్లో పరుగులు చేయలేదు. ఆ వెలితి నన్ను లోలోపల తినేయడం మొదలుపెట్టింది. నేను బాగా ఆడతాను. బంతిని సరిగ్గా కొడతానని నాకు తెలుసు. ఇప్పుడు కూడా నేనేమీ కొత్తగా ప్రయత్నించలేదు. ఒత్తిడి ఉండటం సహజమే. కానీ, అది కూడా మనలోని మెరుగైన ఆటతీరును బయటకు తీసుకొచ్చేందుకు సాయపడుతుంది. నెట్స్‌లోనూ నేను విపరీతంగా సాధన చేస్తా. గత వైఫల్యాలు కూడా మనల్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుతాయి. ఏం చేయాలనే దానిపై ఓ స్పష్టత వచ్చేలా చేస్తాయి'' అని కోహ్లీ తెలిపాడు. ''ఈ మ్యాచ్‌లో నేనేమీ కొత్తగా ప్రయత్నించలేదు. నా ఆటపై నమ్మకం పెట్టుకున్నా. ఎక్కువగా బౌండరీలు కొట్టేందుకు చూశా. ఖాళీల్లో బంతిని పంపా. అలాగే ఎప్పుడు సిక్స్‌లు కొట్టాలనే దానిపైనా స్పష్టతతో ఉన్నా. మ్యాచ్‌లో ఎప్పుడూ వెనకబడిపోకుండా ఉండేందుకు సింగిల్స్, డబుల్స్ పైనా దృష్టిపెట్టా. ఈ విషయాలు నన్ను సంతోషపెట్టాయి. రికార్డులను బ్రేక్ చేయడం సంగతి అటుంచితే.. నాకు ఆడటం ఇష్టం. నా మనసులోని భావం అదే. ఈ స్థాయిలో ఆడడమే ఎంతో గౌరవం. ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమ ఆటతీరు ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తూనే ఉంటా. క్రికెట్‌పై నాకున్న ప్రేమ అది. మైదానంలోకి దిగితే మనసంతా అక్కడే ఉండిపోతుంది. ఒత్తిడిని ఎదుర్కొనేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటా. దేవుడి దయ వల్ల మంచి ఇన్నింగ్స్ ఆడగలిగా. అందుకు ఎప్పుడూ కృతజ్ఞుడిగా ఉంటా'' అని కోహ్లీ వెల్లడించాడు.





# సినిమా

## ప్రధాని మోదీ గారు 'వర్క్ ఫ్రమ్ హోమ్' చేయమని చెప్పడం మా సినిమాకి మరింత బలాన్ని ఇచ్చింది



**వుదయం సినిమా :**
ఇది పర్ఫెక్ట్ సమ్మర్ ఎంటర్‌టైనర్. ఖచ్చితంగా ఫ్యామిలీ అంతా కలిసి ఎంజాయ్ చేస్తారు: ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో 'మిస్టర్ వర్క్ ఫ్రమ్ హోమ్' టీమ్ఈషా ఫేం త్రిగుణ్, పాపం ప్రతాప్ ఫేం పాయల్ రాధాకృష్ణ ప్రధాన పాత్రల్లో చేస్తున్న హోల్సమ్ ఎంటర్టైనర్ 'మిస్టర్ వర్క్ ఫ్రమ్ హోమ్'. మధుదీప్ చెలికాని రచన, దర్శకత్వం వహించారు. అనీష్‌కురువిల్లా మాట్లాడుతూ.. మంచి ఫన్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు సొసైటీకి కావాల్సిన విలువైన మెసేజ్ కూడా ఉంది. ఇలాంటి సినిమాలు చాలా అరుదుగా వస్తాయి.

## మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ 'పెద్ది' మేనియా ప్రారంభం



**వుదయం సినిమా :**
దేశవ్యాప్తంగా ఎప్పుడూ చూడని వినూత్న ప్రచార కార్యక్రమం పెద్ది పవర్‌ప్లే టూర్
మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మచ్ అవైటెడ్ రూరల్ యాక్షన్‌స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది'పై రోజురోజుకీ అంచనాలు మరింత పెరుగుతున్నాయి. 'పెద్ది' జూన్ 4న గ్రాండ్ పాన్ ఇండియా రిలీజ్‌కు సిద్ధమవుతుండగా, జూన్ 3న స్పెషల్ ప్రీమియర్స్ ప్రదర్శించనున్నారు. ఇదిలా ఉండగా, ఇప్పటివరకు ఎప్పుడూ చూడని రీతిలో పాన్ ఇండియా ప్రమోషనల్ క్యాంపెయిన్‌ను టీమ్ ప్రారంభించింది.
'పెద్ది పవర్‌ప్లే టూర్' మే 18న ముంబైలో గ్రాండ్ ట్రైలర్ లాంచ్‌తో ప్రారంభం కానుంది. అన్ని ప్రధాన భాషల్లో థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు. అక్కడి నుంచి ఈ ప్రమోషనల్ క్యాంపెయిన్ మరింత జోరందుకోనుంది. మే 22న ఉప్పల్ స్టేడియంలో జరగనున్న SRH vs RCB మ్యాచ్ సందర్భంగా చిత్రబృందం ప్రత్యేకంగా హాజరుకానుండటం ప్రధాన ఆకర్షణగా మారనుంది. అనంతరం మే 23న భోపాల్, మే 24న బెంగళూరు, మేకర్స్ తెలిపారు ."ఇది కేవలం ఆరంభం మాత్రమే. ఇంకా ఎన్నో సర్‌ప్రైజ్‌లు సిద్ధంగా ఉన్నాయి. మీకు అల్టిమేట్ సమ్మర్ ట్రీట్ అందించడానికి మేము ఎంతో కష్టపడ్డాం. మీ హాలిడేస్‌ను ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో నింపేందుకు జూన్ 4న ముందుగానే వస్తున్నాం. మా టీమ్ ప్రతి ఫ్రేమ్‌లో మనసు పెట్టి పని చేసింది. బిగ్ స్క్రీన్ పై మీరు ఈ అనుభూతిని ఆస్వాదించేందుకు మేము ఎంతగానో ఎదురుచూస్తున్నాం" అని మేకర్స్ తెలిపారు.



## అండర్ వాటర్ భారీ సీక్వెన్స్ వారణాసికి షిఫ్ట్ అవుతున్నారా?

**వుదయం సినిమా :**
మహేశ్ బాబు వారణాసి కాంబోలో వస్తోన్న అడ్వెంచరస్ మూవీ వారణాసి. ఈ మూవీని వచ్చే ఏడాదిలో ప్రేక్షకుల ముందకు తీసుకు రానున్నారు. ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా కనిపించనుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ మూవీకి సంబంధించిన భారీ యాక్షన్ సీన్స్ తెరకెక్కిస్తున్నారు. అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ మూవీని రూపొందిస్తున్నారు. అయితే భారీ యాక్షన్ సీన్‌స్‌ను కోసం హైదరాబాద్‌లోనే తెరకెక్కించాలని ప్లాన్ చేశారు. అండర్ వాటర్ యాక్షన్ సీక్వెన్స్ కోసం గగన్‌పహాడ్ పరిసరాల్లో భారీ కొలను నిర్మించారు. అందుకోసం ఏకంగా 150 ట్యాంకర్ల అవసరం కావడంతో జలమండలికి లేఖ రాశారు. వేసవికాలం కావడంతో అంత నీరు ఇవ్వలేమని జల మండలి మేనేజింగ్ డైరెక్టర్ కె. అశోక్ రెడ్డి వారణాసి టీమ్‌కు షాకిచ్చారు. దీంతో మేకర్స్ పునరాలోచనలో పడ్డారు. ఈ సీన్స్ కోసం ప్రత్యామ్నాయం కోసం వేట ప్రారంభించారు.ఈ నేపథ్యంలోనే మేకర్స్ వారణాసికి ప్లాన్ మార్చినట్లు టాక్ వినిపిస్తోంది. అండర్ వాటర్ యాక్షన్స్ సీక్వెన్స్ వారణాసిలోనే చిత్రీకరించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో వాటర్ సమస్య రావడంతో మేకర్స్ ఈ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. దీనిపై త్వరలోనే మరింత క్లారిటీ రానుంది.

## ఎన్టీఆర్ 'డ్రాగన్'లో బాలీవుడ్ బడా యాక్టర్



**వుదయం సినిమా :**
యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ నటిస్తున్న ప్రతిష్టాత్మక పాన్ ఇండియా సినిమాపై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. బ్లాక్‌బస్టర్ దర్శకుడు ప్రశాంత్ నీల్(Prashanth Neel) దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా ప్రస్తుతం 'డ్రాగన్' అనే వర్కింగ్ టైటిల్‌తో షూటింగ్ దశలో ఉంది. భారీ బడ్జెట్‌తో, పలు భాషల్లో విడుదలయ్యేలా ఈ చిత్రాన్ని ప్లాన్ చేస్తున్నారు. ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించిన పెద్ద అప్‌డేట్ అధికారికంగా బయటకు వచ్చింది. బాలీవుడ్ స్టార్ అనిల్ కపూర్ ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తున్నారని ఖరారైంది. గత కొంతకాలంగా ఆయన కాస్టింగ్‌పై వార్తలు వినిపించినా, తాజాగా అనిల్ కపూర్ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ ద్వారా ఈ విషయాన్ని స్వయంగా నిర్ధారించారు. దీంతో సినిమాపై హైప్ మరింత పెరిగింది.'డ్రాగన్' సినిమా అనిల్ కపూర్, జూనియర్ ఎన్టీఆర్ కలిసి నటిస్తున్న రెండో చిత్రం కావడం విశేషం. వీరిద్దరూ ఇప్పటికే 'వార్ 2'లో కలిసి నటించారు. అలాగే అనిల్ కపూర్‌కు ఇది రెండో సౌత్ దర్శకుడితో సినిమా. ఇటీవలే ఆయన సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో వచ్చిన 'యానిమల్'లో నటించారు. అయితే 'డ్రాగన్'లో అనిల్ కపూర్ ఏ పాత్రలో కనిపించనున్నారన్న విషయాన్ని చిత్రబృందం సీక్రెట్ గా ఉంచుతోంది. దీంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది.

## 'వదలా' సోల్ ఫుల్ టైటిల్ సాంగ్ రిలీజ్

**వుదయం సినిమా :**
జగపతి బాబు, ఆకెళ్ల వి కృష్ణ, కిషోర్ నాయుడు చిరుమామిళ్ల, తమ్మారెడ్డి భరద్వాజ్, చరిత చిత్ర ప్రొడక్షన్ వెర్సటైల్, కమాండింగ్ స్క్రీన్ ప్రజెన్స్‌తో అదరగొట్టే జగపతి బాబు సస్పెన్స్ థ్రిల్లర్ 'వదలా'తో రాబోతున్నారు. అకెళ్ల వి కృష్ణ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని చరిత చిత్ర ప్రొడక్షన్ బ్యానర్ పై కిషోర్ నాయుడు చిరుమమిల్ల, తమ్మారెడ్డి భరద్వాజ్ నిర్మించారు.ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, థ్రిల్లింగ్ టీజర్ తో ఆసక్తిని రేకెత్తించిన టీం, ఇప్పుడు వదలా టైటిల్ ట్రాక్ ని రిలీజ్ చేశారు.ప్రేమ, బాధ, భావోద్వేగాలను ఆత్మీయంగా మిళితం చేసిన ఈ పాట ఒక సోల్‌ఫుల్ మెలోడీగా ఆకట్టుకుంటోంది. ఎర్రోజు శివకృష్ణాచారి అందించిన సాహిత్యం పాటకు మరింత డెప్త్ తీసుకురాగా, ప్రియా నారాయణ తన వోకల్స్‌తో ప్రతి లైన్‌కి ప్రాణం పోశారు. తారాగణం: జగపతి బాబు, లయ, హృతికా శ్రీనివాస్, అవసరాల శ్రీనివాస్, రవి వర్మ, జెన్నీ, రీను, కశ్యప్ రాజ్సాంకేతిక సిబ్బంది:



దర్శకత్వం: ఆకెళ్ల వి కృష్ణ
రచయిత: లక్ష్మీ భూపాల
నిర్మాతలు: కిషోర్ నాయుడు చిరుమామి
సంగీతం: కార్తీక్ కొడకండ్ల
ఆర్ట్ డైరెక్టర్: బజ్జా బ్రమయ్య
స్టంట్స్: డ్రాగన్ ప్రకాష్
సాహిత్యం: కృష్ణవేణి మల్లవజ్జల, శివకృష్ణాచారి ఎర్రోజు, వీరు గడ్డం

## అమ్మ భగవాన్ బోధనల నేపథ్యంలో "ఏదైనా సాధ్యమే" మూవీ



**వుదయంసినిమా:**
ఫిలిం చాంబర్‌లో టైటిల్ ఆవిష్కరణహైదరాబాద్: ఆధ్యాత్మి కతను, మానవ సంబంధాలను మేళవిస్తూ శ్రీ ఆది లక్ష్మి పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న సరికొత్త చిత్రం "ఏదైనా సాధ్యమే". ఈ సినిమాకు "దైవం తోడుంటే.." అనేది ఉపశీర్షిక. ఈ చిత్ర టైటిల్ ఆవిష్కరణ కార్యక్రమం హైదరాబాద్‌లోని ఫిల్మ్ ఛాంబర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్ర దర్శకుడు మద్దూరి రాజా, నిర్మాత అనిల్ మునగనూరి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఎన్. సుబ్రహ్మణ్యం, చిత్ర బృందం పాల్గొన్నారు.

## 'కెడి: 'ది డెవిల్' ట్రైలర్‌తో మాస్ హంగామా షురూ



**వుదయంసినిమా:**
'కెడి: ది డెవిల్' ట్రైలర్ ఎట్టకేలకు రిలీజ్ అయింది. సినిమా మొత్తం థియేటర్‌ను షేక్ చేసేలా ఈ ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంటోంది. విజిల్స్ వేయించే సీన్లు, అదిరిపోయే యాక్షన్, పవర్‌ఫుల్ డైలాగులు, కళ్లుచెదిరే విజువల్స్‌తో ట్రైలర్ ఇప్పటికే సోషల్ మీడియాలో దుమ్మురేపుతోంది.
ఇప్పటికే కర్ణాటక అంతా గర్జించేలా హైప్ క్రియేట్ చేసిన 'కెడి: ది డెవిల్'.. ఈ ఏడాది విడుదలైన యాక్షన్ సినిమాల్లో అందరి దృష్టిని ఆకర్షించిన సినిమాల్లో ఒకటిగా నిలిచింది. సినిమా భారీ స్థాయి, ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్‌లు, పక్కా మాస్ అప్పీల్ చూసి అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. దీంతో థియేటర్లలో పూర్తి స్థాయి మాస్ ఫీస్ట్ ఇవ్వబోతుందనే అంచనాలు పెరిగిపోయాయి. దుమ్మురేపే యాక్షన్ బ్లాక్స్, గ్రిప్పింగ్ వరల్డ్, గ్రాండ్ విజువల్స్‌తో ట్రైలర్ సిల్వర్ స్క్రీన్‌పై రాబోయే హంగామాకు పవర్‌ఫుల్ గ్లింప్స్ ఇచ్చింది.



## 15వ తేదీ నుంచి ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కు వస్తున్న "తిమ్మరాజుపల్లి టీవీ"

**వుదయంసినిమా:**
"తిమ్మరాజుపల్లి టీవీ" సినిమా నిర్మాతగా నాకెంతో సంతృప్తిని మిగిల్చింది కిరణ్ అబ్బవరం
సందడిగా "తిమ్మరాజుపల్లి టీవీ" సంబరాలు ఈవెంట్ ఈ నెల సినిమాన్యూ టాలెంట్ ను ఎంకరేజ్ చేస్తూ హీరో కిరణ్ అబ్బవరం సుమైర స్టూడియోస్ తో కలిసి తన కేఏ ప్రొడక్షన్స్ పై నిర్మించిన సినిమా "తిమ్మరాజుపల్లి టీవీ". తేజ వేల్పుచర్ల సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈ చిత్రంతో సాయి తేజ్, వేద జలంధర్ హీరో హీరోయిన్స్ గా నటించారు. "తిమ్మరాజుపల్లి టీవీ" చిత్రంతో వి.మునిరాజు దర్శకుడిగా పరిచయమయ్యారు. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో సాగే పీరియాడిక్ డ్రామాగా రూపొందిన ఈ సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చి ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. తాజాగా ఈ సినిమా డిజిటల్ ప్రీమియర్ కు సిద్ధమయ్యింది. "తిమ్మరాజుపల్లి టీవీ" సినిమా ఈ నెల 15వ తేదీ నుంచి ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కు రాబోతోంది. ఈ సందర్భంగా "తిమ్మరాజుపల్లి టీవీ" సంబరాలు ఈవెంట్ ను హైదరాబాద్ లో సందడిగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఆహా నుంచి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్ఆర్ కల్యాణ మండపం సినిమా కోసం ఫస్ట్ టైమ్ కిరణ్ గారితో మాట్లాడాను. అప్పటి నుంచి వారితో మా ఆహా జర్నీ కంటిన్యూ అవుతోంది. సమ్మతమే, రూల్స్ రంజన్, కె ర్యాంప్..ఇలా ఆయన సినిమాలన్నీ మా ఆహాలో స్ట్రీమింగ్ లో ఉన్నాయి. ఇప్పుడు "తిమ్మరాజుపల్లి టీవీ"సినిమాను ఆహా సబ్ స్క్రైబర్స్ ముందుకు తీసుకురావడం సంతోషంగా ఉంది. నేను పర్సనల్ గా ఈ సినిమా చూస్తూ బాగా కనెక్ట్ అయ్యాను. ఆహా ద్వారా మరింతమంది ప్రేక్షకులకు "తిమ్మరాజుపల్లి టీవీ" సినిమా రీచ్ అవుతుందని ఆశిస్తున్నాం. అన్నారు.నటీనటులు సాయి తేజ్, వేద జలంధర్, ప్రదీప్ కొట్టె, స్వాతి కరిమిరెడ్డి, అమ్మ రమేష్, సత్య నారాయణ, లతీష్, తదితరులు
హీరో సాయి తేజ్ మాట్లాడుతూ మా టీమ్ అంతా మరోసారి ఈవెంట్ లో కలుసుకున్నాం. ఇలా మీట్ అవడం మా అందరికీ సంతోషాన్నిస్తోంది. కొత్త టాలెంట్ కు అవకాశం కల్పించిన సుమైర స్టూడియోస్, కేఏ ప్రొడక్షన్స్ కు థ్యాంక్స్ చెబుతున్నాం. థియేటర్స్ లో మీరు మంచి సక్సెస్ అందించారు. ఇప్పుడు ఆహా ద్వారా మరింత మంది ఆడియెన్స్ కు మా "తిమ్మరాజుపల్లి టీవీ"సినిమా రీచ్ అవుతుంది. మా టీవీ ఇప్పుడు మీ ఇంట్లో టీవీలోకి ఆహా ద్వారా వస్తోంది. అన్నారు.

**టెక్నికల్ టీమ్**
కాస్ట్యూమ్స్ డిజైనర్ విశాల్య
ఆర్ట్ డైరెక్టర్ సుధీర్ మాచర్ల
బిజినెస్ హెడ్ అండ్ మార్కెటింగ్ చౌహాన్
క్రియేటివ్ ప్రొడ్యూసర్ రితికేష్ గోరక్
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ కేఎల్ మదన్

## "మేము'కాప్'లం" ట్రైలర్ జీ5 నుంచి సిరీస్ స్ట్రీమింగ్

**వుదయంసినిమా:**
జీ5 ఎప్పటికప్పుడు వైవిధ్యమైన కంటెంట్‌తో ప్రేక్షకులను మెప్పిస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు మరో డిఫరెంట్ వెబ్ సిరీస్‌తో ఆడియెన్స్‌ను అలరించటానికి సిద్ధమైంది. అదే "మేము'కాప్'లం". కొన్నాళ్ల నుంచి ఈ సిరీస్ టైటిల్ దగ్గర నుంచి ప్రతీ విషయంలోనూ క్యూరియాసిటీని పెంచుతోంది. మే 22 నుంచి ఈ సిరీస్ జీ5లో స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలో ఈ సిరీస్‌పై మరింత ఆసక్తిని పెంచేలా "మేము'కాప్'లం" ట్రైలర్‌ను విడుదల చేశారు.. ట్రైలర్‌ను గమనిస్తే.. మహదేవపట్నం అనే ప్రాంతంలో కథ మొదలవుతుంది. అయ్యగారు వారసుడొచ్చాడండోయ్.. అని పాలేరు అని అరిచి మరి చెబుతాడు.



## విజయవంతంగా ప్రదర్శింపబడుతున్న సోషియో ఫాంటసీ చిత్రం "గాలి'



**వుదయంసినిమా:**
సంధ్య ఫిలిం బ్యానర్ పై రాంప్రసాద్ గురజాడ, అంజలి రామవతు, శ్రీకాంత్ పెరుమండ్ల యస్. చంద్ర కళ,చందా రోజా రాణి, బివి సుబ్బారెడ్డి నటీనటులుగా నాటక రంగంలో వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ గ్రహీత మరియు నంది గరుడ వంటి అవార్డులు పొందిన టి రాము దర్శకత్వంలో నిర్మాత చందా లక్ష్మీనారాయణ నిర్మించిన సోషియో ఫాంటసీ చిత్రం "గాలి". ఈ చిత్రం నేటికి విడుదలై 25 రోజులైనా విజయవంతంగా ప్రదర్శించబడుతున్నసందర్భంగా చిత్ర యూనిట్ పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రముఖ దర్శకుడు రేలంగి నరసింహారావు, నిర్మాత సాయి వెంకట తదితరులు పాల్గొన్నారు. బళ్లెం వేణుమాధవ్,రచయిత్రి జంద్యాల సుబ్బలక్ష్మి, డా. అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by Sirikonda Maria, Printed at Ashish Publications H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : Sirikonda AUGUSTIN . RNI No.: APTEL/2013/52694. E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.